RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 || సంచిక : 301 || ఆదిలాబాద్ || ఆదివారం, ఏప్రిల్ 27, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12


## యువతకు ఉపాధి అవకాశాల వృద్ధికి

# ప్రభుత్వ కృషి

- యువజనులకు కని విని ఎరగని అవకాశాలకు ఇదే తరుణం
- 15వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ
- రిక్రూట్లకు 51 వేల పైచిలుకు నియామక పత్రాలు పంపిణీ



**న్యూఢిల్లీ ఏప్రిల్ 26 :** ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల వృద్ధి కొనసాగేలా తన ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నదని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల్లో రిక్రూట్లకు 51 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేసిన అనంతరం 15వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, యువజనులకు కనివిని ఎరగని అవకాశాల కల్పనకుఇదే తరుణమని అన్నారు. భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) చెప్పిందని, ప్రతి రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని మోడీ తెలియజేశారు. ఆటోమొబైల్, పాదరక్షల పరిశ్రమల్లో ఉత్పత్తి, ఎగుమతి కొత్త రికార్డులు సృష్టించాయని, భారీ సంఖ్యలో ఉపాధి కల్పించాయని మోడీ వెల్లడించారు. తన ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పుల గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, దేశీయ జల మార్గాల ద్వారా సరకుల రవాణా 2014లోని 18 మిలియన్ టన్నుల నుంచి 145 మిలియన్ టన్నులకు పెరిగిందని, జాతీయ జలమార్గాలు ఐదు నుంచి పదికి, వాటి నిడివి 2700 కిమీ నుంచి 5000 కిమీకి చేరుకున్నాయని తెలియజేశారు. వృద్ధి సమ్మిళితం కావడమే భారీ హైలైట్ అని, మహిళల భాగస్వామ్యం ప్రతి రంగంలో పెరిగిందని ప్రధాని చెప్పారు. ఈ ఏడాది యుపిఎస్‌సి పరీక్షలో ఐదుగురు అగ్రశ్రేణి అభ్యర్థుల్లో ముగ్గురు మహిళలని, 90 లక్షల స్వయంసహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జిలు)లో పది కోట్ల మందికి పైగా మహిళలు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. భారత మహిళా శక్తి అధికార యంత్రాంగం నుంచి రోదసి, వైజ్ఞానిక రంగాలలో కొత్త పుంతలు తొక్కుతున్నదని, గ్రామీణ మహిళల సాధికారతపై కూడా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరిస్తోందని ఆయన చెప్పారు. ఈ దశాబ్దంలో టెక్నాలజీ, డేటా, ఆవిష్కరణల రంగాల్లో భారత వృద్ధికి యువత దోహదంచేసిందని, రియల్ టైమ్ డిజిటల్ లావాదేవీల్లో దేశం అగ్రగామిగా ఉందని మోడీ తెలియజేశారు. దేశ నిర్మాణానికి యువత చురుకుగా తోడ్పడుతుండగా దేశం శీఘ్రగతిన అభివృద్ధి చెందుతున్నదని, ప్రపంచ వేదికపై గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. దేశంలోని యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు వృద్ధి చెందేందుకు తన ప్రభుత్వం ప్రతి ఒక్క చర్యా తీసుకుంటున్నదని మోడీ చెప్పారు. స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి పథకాల గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, అవి యువతకు కొత్త అవకాశాలు సృష్టిస్తున్నాయని, వారి ప్రతిభ ప్రదర్శనకు బహిరంగ వేదిక అవుతున్నాయని తెలిపారు.



## జూన్ నుంచి తిరిగి కైలాస్ మానససరోవర్ యాత్ర

### భారత్, చైనా సంబంధాల మెరుగుదల కృషిలో భాగం

### యాత్రకు ఐదు సంవత్సరాలు విరామం

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 : ఐదు సంవత్సరాల విరామం అనంతరం కైలాస్ మానససరోవర్ యాత్ర జూన్‌లో తిరిగి ప్రారంభం అవుతుందని భారత్ శనివారం ప్రకటించింది. భారత్, చైనా నిరుడు అక్టోబర్‌లో కుదుర్చుకున్న ఒక ఒప్పందం ప్రకారం డెమ్‌చోక్, డెప్సాంగ్ ఘర్షణ ప్రాంతాల వద్ద సైనికుల ఉపసంహరణను పూర్తి చేసిన తరువాత సంబంధాల మెరుగుదలకు రెండు దేశాలు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా కైలాస్ మానససరోవర్ యాత్రను పునఃప్రారంభిస్తున్నట్లుగా భావిస్తున్నారు. 'విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఇఎ) నిర్వహించే కైలాస్ మానససరోవర్ యాత్ర జూన్ నుంచి ఆగస్టు వరకు సాగనున్నది' అని భారత్ ఒక ప్రకటనలో తెలియజేసింది. కైలాస మానససరోవర్ యాత్ర 2020 తరువాత సాగలేదు. 'ఈ ఏడాది బృందానికి 50 మంది యాత్రికులతో ఐదు బృందాలు, బృందానికి 50 మంది యాత్రికులు వంతున పది బృందాలు వరుసగా లిపులేఖ్ కనుమ గుండా ఉత్తరాఖండ్ మీదుగా, నాథు లా కనుమ గుండా సిక్కిం రాష్ట్రం మీదుగా సాగనున్నాయి' అని ఎంఇఎ ఆ ప్రకటనలో వివరించింది. యాత్ర కోసం దరఖాస్తులను కెఎంవై.గవ్.ఇన్ వెబ్‌సైట్‌లో సమర్పించవచ్చునని ఎంఇఎ సూచించింది. 'నిష్పాక్షిక, కంప్యూటర్ ఆధారిత, లింగ సమతౌల్య ఎంపిక ప్రక్రియ ద్వారా దరఖాస్తుదారుల నుంచి యాత్రికుల ఎంపిక జరుగుతుంది' అని ఎంఇఎ తెలియజేసింది.

## మాజీ ఇరిగేషన్ అధికారి హరిరాం ఇంట్లో ఏసిబి దాడులు



హైదరాబాద్ : తెలంగాణలో మరోసారి ఏసీబీ సోదాలు చేపట్టడం తీవ్ర కలకలం సృష్టించింది. ఇరిగేషన్ మాజీ ఈఎన్సీ హరిరాం ఇంటిపై ఏసీబీ అధికారులు శనివారం తెల్లవారుజాము నుంచి సోదాలు నిర్వహించారు. ఏక కాలంలో 14 చోట్ల ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. అయితే, హరిరాం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కీలకంగా వ్యవహరించారు. ఇక, ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టు ఆధారంగా ఏసీబీ అధికారులు తనిఖీలు చేసినట్లు సమాచారం. ఇక, టోలీచౌకిలోని హరిరాం ఇంట్లో కొనసాగుతున్న ఏసీబీ తనిఖీల్లో భాగంగా భారీగా ఆస్తిపత్రాలను అధికారులు గుర్తించినట్టు తెలుస్తోంది. గజ్వేల్‌లో 30 ఎకరాల భూమి గుర్తించినట్లు సమాచారం. అలాగే మూడు బ్యాంక్ లాకర్స్‌ను ఏసీబీ అధికారులు గుర్తించినట్టు సమాచారం. ఈ సోదాల్లో భాగంగా అనధికారిక లావాదేవీలను కూడా గుర్తించే పనిలో ఏసీబీ అధికారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆదాయానికి మించి అక్రమాస్తుల కేసును ఏసీబీ బుక్ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో అనేక లోపాలు ఉన్నాయని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఇచ్చిన తుది నివేదిక తీవ్ర దుమారం రేపుతోంది. వీటిని రీ డిజైన్ చేసి మళ్లీ నిర్మించాలని సిఫారసు చేసింది. నిర్మాణం, డిజైన్‌లో అన్నీ లోపాలేనని స్పష్టం చేసింది.



## పహల్‌గామ్ ఉగ్రవాద దాడిపై విచారణకు సిద్ధం

### పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

### ఉగ్రవాదంపై పోరులో తమదేశం ముందుంటుందని ఆయన స్పష్టం

ఢాకా ఏప్రిల్ 26 : పహల్‌గామ్ ఉగ్రవాద దాడిపై విచారణకు సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ అన్నారు. తటస్థ, పారదర్శక, విశ్వసనీయ విచారణకు సిద్ధమని ఆయన తెలిపారు. బాధ్యతాయుత దేశంగా విచారణలో పాల్గొంటామని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరులో తమదేశం ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఫహల్‌గామ్‌లో ఈ నెల 22వ తేదీన ఉగ్రవాదులు మారణకాండ సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ దారుణానికి ఒడిగట్టింది.. పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులే అని అందరికీ తెలుసు. ఈ దారుణాన్ని తీవ్రంగా ఖండించిన దేశ ప్రజలు పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు కేంద్రం కూడా పాకిస్థాన్‌పై ప్రతిదాడిని ప్రారంభించింది. సింధు జలలా ఒప్పందం నిలిపివేత.. భారత్‌లో నివసిస్తున్న పాక్ పౌరుల వీసా రద్దు వంటి చర్యలను చేపట్టింది.కానీ, పాక్ ప్రధాని మాత్రం తమ దేశానికి ఎలాంటి సంబంధం లేదని కల్లబొల్లి మాటలు చెబుతున్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు



హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై పోలీసులు నమోదు చేసిన కేసులో ఫిర్యాదుదారైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను జూన్ 13వ తేదీకి వాయిందా వేసింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనకు వ్యతిరేకంగా నకిలీ వీడియోలను విడుదల చేశారని ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీశ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గతేడాది మే 25న వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ కేసును కొట్టేయాలని కోరుతూ కేటీఆర్, జగదీశ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ మౌసమీ భట్టాచార్య పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి కేటీఆర్, జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు చేయలేదని టివి రమణరావు తెలిపారు.రాజకీయ కక్షసాధింపులో భాగంగా నమోదైన కేసును కొట్టివేయాలని కోరిన న్యాయవాది రమణారావు కోరారు. వాదనలను విన్న న్యాయమూర్తి పోలీసులు, తీన్మార్ మల్లన్నకు నోటీసులు జారీ చేశారు, పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని వారిని ఆదేశిస్తూ విచారణ జూన్ 13కు వాయిదా వేసింది.

## చండీగఢ్‌లో ప్రభుత్వ టీచర్లకు డ్రెస్ కోడ్



చండీగఢ్ విద్యా శాఖ నగరంలోని ప్రభుత్వ పాఠశాల టీచర్లకు.. ఫార్మల్స్, సల్వార్‌కమీజ్ డ్రెస్‌కోడ్‌ను పురుషులు, మహిళా టీచర్లకు విధించింది.'మహిళా ఉద్యోగినులు చీరలు, సల్వార్ కమీజ్ ధరించాలని, పురుష ఉద్యోగులు ఫార్మల్ షర్టులు, ప్యాంట్లు ధరించాలని యూనిఫాం స్పెసిఫికేషన్లు తెలుపుతున్నాయి' అని శనివారం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో ఆ విభాగం తెలిపింది. ఉపాధ్యాయులకు డ్రెస్‌కోడ్ విధించిన తొలి కేంద్ర పాలిత ప్రాంతంగా చండీగఢ్ ప్రాధాన్యతను సంతరించుకుంది. 'ఏకీకృత దుస్తుల నియమావళి సిబ్బందిలో సమానత్వాన్ని ప్రోత్సాహించడమే కాకుండా గర్వకారణం, వృతినైపుణ్యాన్ని కూడా పెంచుతుంది' అని పంజాబ్ గవర్నర్, చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్ గులాబ్ చంద్ కటారియా అన్నారు. వేసవి సెలవుల తర్వాత, స్కూళు తెరుచుకున్నాక డ్రెస్‌కోడ్‌ను ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు అమలుచేస్తామని విద్యాశాఖ స్పష్టం చేసింది.

## మిషన్ రెడీ.. పాక్‌కు భారత ఆర్మీ స్ట్రాంగ్ మెసేజ్



న్యూ డిల్లి ఏప్రిల్ 26 : పెహల్‌గామ్ ఉగ్రదాడి తో భారత్ పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌కు భారత ఆర్మీ బలమైన సందేశాన్ని పంపింది. 'సిద్ధంగా.. అప్రమత్తంగా ఉన్నాం' అంటూ వీడియోను ఎక్స్‌లో పంచుకుంది. 'మిషన్ రెడీ.. ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎలాగైనా. దేనికీ భయపడం. ఏదీ మమ్మల్ని ఆపదు. ఎల్లప్పుడూ సిద్ధంగానే..' అంటూ జవాన్ల విన్యాసాలకు సంబంధించిన వీడియోను పంచుకుంది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఈ వీడియో చూస్తుంటే పాక్‌పై భారత్ ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.కాగా, మంగళవారం మధ్యాహ్నం జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్‌లో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్‌లో ఆర్మీ దుస్తుల్లో అడవిలో నుంచి వచ్చిన ఉగ్రమూక పర్యాటకులపై విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడింది. ఈ నరమేధంలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై భారత్ ఆగ్రహంతో ఉంది. పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకునేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే ఈ ఘటనకు పాల్పడిన వారికి కలలో కూడా ఊహించని రీతిలో శిక్ష ఉంటుందంటూ ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే.

## రాజకీయాల్లోకి కొత్త తరం రావాలి

హైదరాబాద్: కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశానని కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీ అన్నారు. పాదయాత్ర మొదలుపెట్టక ముందు ఆలోచించానని.. మొదలు పెట్టాక వెనకడుగు వేయలేదని ఆయన పేర్కొన్నారు. హెచ్ఐసిసిలో జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. పాదయాత్ర మొదలుపెట్టాక చాలా మంది తనతో కలిసి నడవటం మొదలుపెట్టారని తెలియజేశారు. పాదయాత్రలో జనం సమస్యలు వినటం నేర్చుకున్నానని అన్నారు. తాను భారత్ సమ్మిట్‌లో శుక్రవారమే పాల్గొనాల్సింది కానీ.. కశ్మీర్‌కి వెళ్లడం వల్ల రాలేకపోయానని తెలిపారు. గత పది సంవత్సరాలలో ప్రపంచ రాజకీయాలు చాలా మారిపోయాయని అన్నారు. ఆధునిక సమాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందని.. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## మహారాష్ట్రలో 5 వేల మంది పాకిస్థానీయులు



పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ పౌరులు వారి దేశానికి వెళ్లిపోవాలని భారత ప్రభుత్వం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అన్ని రాష్ట్రాలు ఆ దిశగా చర్యలు చేపడుతున్నాయి. అయితే మహారాష్ట్రలో 5 వేల మంది పాకిస్థానీయులు ఉన్నారని, అందులో వెయ్యి మంది స్వల్పకాలిక వీసాలు కలిగి ఉన్నారని ఆ రాష్ట్ర మంత్రి యోగేశ్ కదమ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశం విడిచి వెళ్లాలని వారికి సూచించామన్నారు. " రాష్ట్రంలో దీర్ఘకాలిక వీసాలపై వచ్చిన వారు 4 వేల మంది ఉంటారు. సార్క్ వీసా కింద మరో వెయ్యిమంది ఉన్నారు.వీరిలో సినిమాలు, వైద్యం, జర్నలిజం, వ్యక్తిగత పనులపై రాష్ట్రానికి వచ్చారని మంత్రి తెలిపారు. పాక్ జాతీయుల్లో కొందరు ఎనిమిది నుంచి పదేళ్లుగా భారత్ లోనే ఉంటున్నారని , కొందరు వివాహం చేసుకోగా, మరికొందరు పాకిస్థాన్ పాస్‌పోర్టును సరెండర్ చేసి భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. స్వల్పకాలిక వీసాలపై వచ్చిన వారు ఏప్రిల్ 27 లోగా వెళ్లిపోవాలని సూచించామని, వైద్యం కోసం వచ్చిన వారికి మాత్రం అదనంగా మరో రెండు రోజులు గడువు ఉంటుందన్నారు.

## సంపాదకీయం

### నీతికథలతో పిల్లల్లో మనోవికాసం !

కథలు చెప్పడం అనాదిగా వస్తున్న సదాచారం. చిన్నతనంలో పిల్లలు అన్నం తినడానికి మారాం చేస్తే "అనగనగా ఒక రాజు" అంటూ నీతి కథలు చెప్పేవాళ్లు. అమ్మ, నాన్న, తాత, నాన్నమ్మ లేదా అమ్మమ్మలు కథలు చెబితే జోలపాట వలె వింటూ నిద్రలోకి జారుకునే వారు చంటి పిల్లలు. అమ్మమ్మ కథలు పిల్లల జీవితాలను మార్చుతాయని సామెత కూడా ఉన్నది. నేటి డిజిటల్ యుగంలో కథలు చెప్పే ఓపిక పెద్దలకు, కథలు వినే శ్రద్ధ పిల్లల్లో క్రమంగా తగ్గుతోంది. అన్ని వయస్సుల వారికి కథలు వినడం చాలా ఇష్టంగా ఉండేది. ముఖ్యంగా పిల్లలు నీతి కథలు, నాటి చందమామ కథలు, అలనాటి బాలమిత్ర కథలు వినడానికి ఆసక్తి చూపే వారు. నాటి ఉమ్మడి కుటుంబాల్లో తాతలు, అమ్మమ్మలు, నాన్నమ్మలు ఆయా కుటుంబాల్లోని పిల్లలు, యువతకు రామాయణ మహాభారత కథలను ఆసక్తికరంగా వివరించే వారు. ఆ కథలను జీర్ణించుకున్న పిల్లలు తమ మనో విస్తృతిని పెంచుకుంటూ సన్మార్గంలో నీతి నియమాల చట్రంలో గౌరవంగా జీవించే ప్రయత్నాలు చేసేవారని మనకు తెలుసు. తరతరాలుగా కథలు ఒకరి నుంచి మరొకరికి చెప్పబడుతూనే ఉన్నాయి, విలువల బోధనలు జరుగుతూనే ఉన్నాయి. ఇలా రాబోయే తరానికి జీవన విలువలను పరిచయం చేయడానికి కథలు చెప్పడం ఎంత ముఖ్యమో తెలపడానికి ప్రతి ఏట ఏప్రిల్ 27న "జాతీయ కథలు చెప్పే దినోత్సవం" లేదా "నేషనల్ టెల్ ఏ స్టోరీ"ని పాటించడం ఆనవాయితీగా మారింది. కథలు అనేక రకాలుగా ఉంటాయి. మనం ఒక పుస్తకం చదివి లేదా మన అనుభవం నుంచి తెలుసుకొని మరో తరానికి చెప్పడం పెద్దల బాధ్యత అని మరువరాదు. చిన్నతనంలో విన్న పిల్లలు కథలు చెరగని ముద్రలు వేస్తూ జీవితాంతం వారికి మార్గనిర్దేశనం చేస్తాయి. మన బంధువుల్లో లేదా మిత్రుల కుటుంబాలకు చెందిన పిల్లలు, యువతతో నీతి కథలు పంచుకోవడం ఒక సదాచారమే కాదు అది వారి జీవితంలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. కథలు చెప్పడం వల్ల చెప్పిన వారికి, విన్న వారికి మధ్య సత్సంబంధాలు నెలకొంటాయి. అమెరికాలో ప్రారంభమైన "జాతీయ కథలు చెప్పే దినం" సందర్భంగా ప్రజలు కథలు ఇతరులకు పంచుకోవడం వల్ల భావోద్వేగాల నియంత్రణ కమ్యూనికేషన్, క్రియేటివిటీ, అవగాహన, ఆత్మవిశ్వాసం, మనో విస్తృతి, ఒకరినొకరు కనెక్ట్ కావడం, సామాజిక వాతావరణం సృష్టించడం, ఆలోచనాశక్తి పెరగడం, విమర్శనాత్మక ఆలోచనలు ప్రోత్సహించబడడం, భాషపై పట్టు, ప్రేరణ, కొత్త పరిచయాలు, సృజనాత్మక, వినడమనే సుగుణం, సంస్కృతీ వారసత్వాల వితరణ, వాక్కు, కొత్త ఆలోచనలు పురుడు పోసుకోవడం, దయ/సహానుభూతి, ఆశావహ దృక్పథం, ప్రపంచాన్ని చూసే దృక్కోణం, ఇతర నైపుణ్యాలు లాంటివి పెరుగుతాయి. కథలు చెప్పడంలో మౌఖిక, డిజిటల్, దృశ్య, వ్రాతపూర్వక రూపాలు ఉన్నాయి. సినిమాలు, పుస్తకాలు, కవితలు, పాటలు, పెయింటింగ్‌లు కూడా కథలు చెప్పే రూపాల్లోకి వస్తాయి. మౌఖిక కథలు చెప్పడం అంటే పురాణ పద్యాలు, శ్లోకాలు, ప్రాసలు, పాటలు లాంటి రూపాలు ఉండవచ్చు. కథలు చెప్పడం పట్ల మక్కువ ఉంటే అనేక కెరీర్ అవకాశాలు (స్క్రీన్ రైటర్, సృజనాత్మక రచయిత,

సినీ దర్శకులు, వీడియో గేమ్ రచయితలు, కంటెంట్ స్ట్రాటజిస్టులు, పాడ్‌కాస్ట్ నిర్మాతలు, స్టోరీబోర్డ్ కళాకారులు, యానిమేటర్స్ లాంటి) కూడా ఉంటాయి. ఒకప్పుడు మనుషులు మాత్రమే చెప్పే కథలను నేడు ఏఐ విప్లవంతో ఆసక్తికరంగా, ఆకర్షణీయంగా చెప్పడం చూస్తున్నాం. సాంకేతికత, సృజనాత్మకత కలయికతో ఏఐ తన పరిధిని విస్తరిస్తోంది.

ఇది మరింత గొప్ప, వైవిధ్యమైన కథనాలకు దారి తీస్తున్నది. తల్లితండ్రులు, పెద్దలు తమ డిజిటల్ ప్రపంచపు నీలి తెరల్లోంచి కొంత సమయం తీసుకొని తమ పిల్లలకు కథలు చెప్పడానికి వెచ్చించాలి. పిల్లల్లో వినే కళను కూడా పెంచండి. నేటి పెద్దలు కొంత వరకు తమ పిల్లలకు కథలు చెప్పడం నేర్చుకోవాలి. కథలను వింటూ ఎదిగిన పిల్లల వ్యక్తిత్వం ఇతర పిల్లల కన్న విలక్షణంగా ఉంటుందని గమనించాలి.

# వివాదాస్పదమవుతున్న గవర్నర్ వ్యవస్థ

దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాధినేతలూ వర్సెస్ రాజ్యాంగాధినేతల మధ్య ఘర్షణ వాతావరణం రోజురోజుకు చర్చనీయాంశం అవుతోంది. రాష్ట్రాల్లో గవర్నర్ వర్సెస్ గవర్నమెంట్ మధ్య దూరం మరింత పెరుగుతోంది. కేంద్ర, రాష్ట్రాల్లో విభిన్న ప్రభుత్వాలున్నప్పుడు ఈ ఘర్షణ అనివార్యమవుతోంది. అధికారాల విషయంలో ఎప్పుడూ ఏదో ఒక అలజడి జరుగుతూనే ఉంది. తరుచూ ఏవో ఒక ప్రకంపనలు చెలరేగుతూనే ఉన్నాయి. కేరళ, తమిళనాడు ఇలా ఒక్కోరాష్ట్రంలో గవర్నర్ వ్యవస్థ వివాదం అవడంతో దేశవ్యాప్తంగా చర్చనడుస్తోంది. రాష్ట్రాలలో గవర్నర్లు, నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీతో సహా కేంద్ర భూభాగాల్లో లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా అడ్మినిస్ట్రేటర్ ఉన్నారు. గవర్నర్ నామమాత్రపు అధిపతిగా వ్యవహరిస్తారు, అయితే నిజమైన అధికారం రాష్ట్రాలలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వారి మంత్రి మండలిపై, కేంద్ర పాలిత ప్రాంతాల్లో లెఫ్టినెంట్ గవర్నర్ లేదా అడ్మినిస్ట్రేటర్ వద్ద ఉంటుంది. ఢిల్లీ, పుదుచ్చేరి మినహా గవర్నర్ ఒక ముఖ్యమంత్రి నేతత్వంలోని మంత్రుల మండలితో అధికారాన్ని పంచుకుంటారు. ఆర్టికల్ 153 ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఓ గవర్నర్ అవసరం. గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లను ఐదేళ్ల కాలానికి భారత రాష్ట్రపతి నియమిస్తారు. ఆర్టికల్ 154 ప్రకారం రాష్ట్ర గవర్నర్‌కి కార్యనిర్వాహక అధికారం ఉంటుంది. పరోక్షంగా అధికారుల ద్వారా పరిపాలన చేయవచ్చునేది దీనర్థం. అయితే గవర్నర్ వ్యవస్థ అనేది స్వాతంత్ర్యానికి పూర్వం అంటే బ్రిటీష్ పాలన నుండే ఉన్నది. అప్పట్లో వైస్రాయ్ కీలకమైన పదవి. గవర్నర్ కేవలం కార్యనిర్వాహక అధిపతి. బ్రిటీష్ చట్టాలకు అనుగుణంగా నాడు ఏర్పడిన ఈ వ్యవస్థ ఇప్పటికీ కొనసాగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గవర్నర్ వ్యవస్థ వారధిలా ఉండాలనే ఉద్దేశంతో దీనిని కొనసాగిస్తున్నారు. కానీ ఇదే గవర్నర్ వ్యవస్థను ఆసరా చేసుకుని కేంద్ర ప్రభుత్వాలు, రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించిన సందర్భాలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఓ బిల్లును ఆమోదించినప్పుడు స్పష్టత కోరే అధికారం గవర్నర్‌కు ఉంది. అయినా ఆ బిల్లును అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే. దేశంలో గవర్నర్లకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య వివాదాలు కొత్తేమీ కాదు. చాలా రాష్ట్రాల్లో గతంలో ఇలాంటి వివాదాలు తారాస్థాయికి వెళ్లాయి. మొన్నటిదాకా ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ వర్సెస్ అక్కడి గవర్నర్ మధ్య వివాదం గతంలో నిత్యకత్యంలా మారింది. అసలు గవర్నర్ పదవి అనేది ఫెడరల్ వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించాల్సిన బాధ్యతాయుతమైన స్థానం. అయితే ఇక్కడ బాధాకరమైన విషయమేమంటే రాష్ట్రాల్లో ప్రత్యర్థి పార్టీ ప్రభుత్వం ఉన్నపుడు, కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న గవర్నర్లు ప్రభుత్వ విధానాలను అడ్డుకోవడం వంటి ఆరోపణలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయంగా మిగిలింది. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి వ్యవహారంపై ఇచ్చిన తీర్పులో, రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్ తిరస్కరించినా, మళ్లీ అవే బిల్లులు తిరిగి రెండోసారి ఆమోదించి పంపినప్పుడు వాటిని రాష్ట్రపతికి పంపకుండా తన వద్దే ఉంచుకోవడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభావం చూపే అంశంగా ఉందని, గవర్నర్ తన పదవి ద్వారా స్వాతంత్ర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించొద్దని హెచ్చరించింది. అలాగే బిల్లులను ఆమోదించడంలో ఆలస్యం చేయకూడదని, మూడు నెలల వ్యవధిలోనే నిర్ణయం తీసుకోవాలని కోర్టు సూచించింది. అలాగే వైస్ ఛాన్సలర్లు, ఇతర విద్యా వ్యవస్థ సంబంధిత నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై జాప్యం చేయకూడదన్న సూచన కూడా ఈ తీర్పులో ఉంది. అయితే ఇది కేవలం తమిళనాడు గవర్నర్ విషయంలోనే కాకుండా, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఈ తీర్పు మార్గదర్శకంగా నిలుస్తుందనేది న్యాయనిపుణుల అభిప్రాయం. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో కేంద్ర, రాష్ట్ర సంబంధాల్లో స్పష్టత తీసుకురావడంతో పాటు, ఫెడరల్ వ్యవస్థను మరింత బలపరిచే దిశగా ఉన్నది. కాబట్టి ఇప్పటికైనా గవర్నర్ వ్యవహారశైలి మారకపోతే, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దిగజారే ప్రమాదం ఉంది. గవర్నర్ ఒక స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా, రాజ్యాంగ ప్రమాణాలను గౌరవించే వ్యక్తిగా ఉండాలన్నది ఈ తీర్పు ద్వారా వెల్లడైన సందేశం. ఈ గవర్నర్ల వివాదమనేది మన తెలుగు నేలను కూడా గతంలో ఆవహించిన సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి ఎపి, రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఇప్పటి వరకు పనిచేసిన గవర్నర్లలో అత్యంత వివాదాస్పదుడు రామ్‌లాల్. 1984లో ఎన్‌టి రామారావు ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా రద్దు చేసి నాదెండ్ల భాస్కరరావును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అనుమతించిన గవర్నర్‌గా ఆయన చరిత్రలో నిలిచారు. ఆనాటి కాంగ్రెస్ సారథ్యంలో ఇందిరా గాంధీ అయినా, నేడు బిజెపి సారథ్యంలో నరేంద్ర మోడీ అయినా కేంద్రంలో ప్రభుత్వం మారిన ప్రతీసారి రాష్ట్రాల్లో తమ ఇష్టానుసారంగా గవర్నర్లను మార్చే చర్యల వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్ వ్యవస్థే ఇబ్బందికరంగా మారింది. దాని పర్యవసానంగానే నేడు గవర్నర్లు కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్లుగా వ్యవహరిస్తూ బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆయా ప్రభుత్వాల నేతత్వంలో అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను క్లియర్ చేయటం లేదు. దీనివల్ల గవర్నర్ వ్యవస్థ రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి భంగం కలిగిస్తుంది. ఇది రాష్ట్రాల మధ్య విభేదాలకు దారితీస్తుంది. మోడీ ప్రభుత్వం గవర్నర్లను అడ్డుపెట్టుకుని రాష్ట్రాల హక్కుల మీద, రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాల మీద తీవ్రమైన దాడి చేయడం 2014 నుండి జరుగుతూనే ఉంది. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, కర్నాటక, కేరళలో ఈ దాడులను చూశాం. గవర్నర్లకు రాజ్యాంగం ఇచ్చిన కొన్ని విచక్షణాధికారాలను ఉపయోగించుకుని వారు సమాంతర అధికార కేంద్రాలుగా మారడానికి ప్రయత్నిస్తున్నారు. మన రాజ్యాంగంలోని అన్ని మౌలిక అంశాల మీద అంటే లౌకికత్వం, ప్రజాసామ్యం ముఖ్యంగా పార్లమెంటరీ ప్రజాసామ్యం, ఫెడరలిజం మొదలైన రాజ్యాంగ మౌలిక అంశాలన్నింటి మీద జరుగుతున్న దాడిలో ఇదో భాగం. అందుకే ప్రజాస్వామ్యంలో ఏమాత్రం ప్రాధాన్యత లేకుండా ఆరో వేలుగా ఉండి, అసలు ప్రజాస్వామ్యాన్నే పెను ప్రమాదంలోకి నెడుతున్న ఈ గవర్నర్ వ్యవస్థ అవసరం ఇంకా ఉన్నదా? అని ఆలోచించాల్సిన సమయం వచ్చింది.

# ప్రసూతి చికిత్స పితామహుడు

డాంఎం వి.ఎన్.శిరోద్కర్ ప్రపంచవ్యాప్తంగా 'శిరోద్కర్ కుట్టు' కనుగొన్న వ్యక్తిగా ఖ్యాతిగాంచారు. ఆయన మహిళల వ్యాధుల చికిత్సకు ఎంతో దోహదం చేశారు. విఠల్ నగేశ్ శిరోద్కర్ 1899లో గోవాలోని శిరోదా గ్రామంలో జన్మించారు. గ్రామం పేరు మీదనే వారికి ఆ ఇంటి పేరు సంక్రమించింది. హుబ్లీలో విద్యను అభ్యసించి ముంబయిలోని గ్రాంట్ వైద్య కళాశాలలో చేరారు. 1923లో ఎం.బి.బి.ఎస్. పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. గర్భధారణ, ప్రసూతి శాస్త్రంలో స్పెషలైజేషన్‌తో ముంబయి విశ్వవిద్యాలయం నుంచి 1927లో యం.డి. పట్టా పొందారు. ఉన్నత విద్య కోసం ఇంగ్లాండు వెళ్ళారు. అక్కడ పని చెయ్యటం ఆయనకు ఎంతగానో తోడ్పడింది. ఆధునిక శస్త్ర చికిత్స విధానాలను అక్కడ నేర్చుకున్నారు. ఎందరో ప్రముఖ వైద్యులను, శాస్త్రజ్ఞులను కలుసుకున్నారు. 1931లో ఎఫ్.ఆర్.సి.ఎస్ (ఇంగ్లాండు) పొందారు. ముంబయిలో జె.జె.ఆసుపత్రులకు గర్భధారణ, స్త్రీల వ్యాధులలో గౌరవ ఆచార్యులుగా నియుక్తులయ్యారు. జె.జె.ఆసుపత్రి చాలా విశిష్టమైనది. 4,000 పడకలతో ప్రపంచంలోని పెద్ద ఆసుపత్రులలో అది ఒకటి. 1,500 పట్టా స్థాయి, 650 పిజి స్థాయి విద్యార్థులు ఉంటారు. అది ఆసియాలో ఆధునిక విద్యకు 175 సంవత్సరాల చరిత్ర కలిగిన ఒక ప్రాచీన విద్యా సంస్థ. ఇదే సంస్థలో చారిత్రక ఖ్యాతి గాంచిన రాబర్ట్ కాచ్ పనిచేశారు. క్షయ వ్యాధి మీద చేసిన పరిశోధనలకు అతనికి నోబెల్ పురస్కారం లభించింది. మామూలు గర్భసంచిలో గర్భాశయ ముఖ కండరం మూసుకుని ఉంటుంది. బలహీన గర్భాశయంలో గర్భాశయ ముఖద్వారం తెరుచుకుని ఉంటుంది. 1955లో డాంఎం శిరోద్కర్ గర్భాశయ ముఖానికి శస్త్ర చికిత్స గురించి వివరించారు. కాల పరీక్షకు నిలబడి ఈనాటికీ దీనిని పాటిస్తున్నారు. గర్భాశయ లోపాలను సరిచేయడానికి ప్రత్యేకమైన పరికరాలను రూపొందించారు. దీనికి చాలా మార్పులు చేశారు కానీ అసలు శస్త్ర చికిత్స ఇప్పటికీ అద్వితీయంగా నిలిచి ఉంది. 1951లో పారిస్ లోనూ, 1956లో నేపుల్స్ లోనూ జరిగిన అంతర్జాతీయ సమావేశాలలో తన శస్త్ర చికిత్స గురించి వివరించారు. ఒక హాలీవుడ్ తారకి ఈ పద్ధతితో శస్త్ర చికిత్స సఫలం కావడంతో అతడి ఇటాలియన్ బంధం మరింత బలపడింది. అన్ని రకాల గర్భస్రావాలకు తన శస్త్ర చికిత్స పని చేయదని తెలుసుకోగల సునిశిత బుద్ధి ఆయనది. ఎటువంటి పరిస్థితుల్లో తన శస్త్ర చికిత్స ఉపయోగపడే అవకాశముందో, ఎటువంటి వాటిలో ఉపయోగపడదో స్పష్టంగా విశదీకరించారు.

సామాన్యంగా అనిపించే ప్రతిదానిని ప్రశ్నించే తత్వం కలిగిన డాంఎం శిరోద్కర్‌కు శస్త్ర చికిత్స, దాని వెనక ఉన్న ఆలోచన తట్టి ఉండొచ్చు. ఈ శస్త్ర చికిత్సపై రాసిన పత్రానికి పీఠికలో ఇలా పేర్కొన్నారు "పరిపూర్ణం కాని శస్త్ర చికిత్స పద్ధతుల పట్ల నేను సంతృప్తి చెందేవాడిని కాదు. ఎప్పటి నుంచో వాడుకలో ఉన్న పద్ధతులను మెరుగు పరచడానికి నాకు ఉపాయాలు తడుతూ ఉండేవి."1951 జూన్‌లో ఫ్రెంచి గైనకాలజీ సంఘ రజతోత్సవ ఉత్సవాల్లో, గర్భాశయ ముఖం చుట్టూ మూడు వరుసల కాటన్ పెట్టడానికి శస్త్ర చికిత్స చేసే విధానాన్ని చిత్రాల ద్వారా చూపించారు. ఆ తరువాత కరిగే గుణం ఉన్న కాటన్ ఇందుకు సరైనది కాదని గమనించారు. ఈ పద్ధతిని మార్చి 4-6 నెలల్లో అకారణంగా జరిగే గర్భస్రావాలకు తొడ నుంచి తీసిన నారపట్టి (ఫాసియా లాటా) లినెన్లు ఉపయోగించే శస్త్ర చికిత్సను రూపొందించారు. దీనినే ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా "శిరోద్కర్ శస్త్ర చికిత్స"గా పిలుస్తున్నారు. ఇందుకు రాబోయే తరాలు ఎప్పటికీ ఆయనను గుర్తుంచుకుంటాయి. 1971 మార్చి 7న ప్రొఫెసర్ శిరోద్కర్ ముంబయిలో మరణించారు. ఆయన తల్లి గర్భాశయ ముఖ క్యాన్సర్‌తో మరణించారు. డాంఎం శిరోద్కర్ కుమారుడు మనోహర్ శిరోద్కర్ ఈ వ్యాధికి ఉన్న వైరల్ కారణాలపై పరిశోధనలు జరిపారు. మొదట్లో ఆయన జాన్ హాప్కిన్స్ ప్రజారోగ్య కళాశాలలో పని చేశారు. క్యాన్సర్ కారకమైన 'రౌస్ సర్కోమా' వైరస్ (మొట్టమొదటగా కనుగొన్న క్యాన్సర్ వైరస్) గురించి పరీక్షలు జరిపారు. తరవాత ఆయన పూనాలోని రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ వైరస్ పరిశోధనా కేంద్రంలో పని చేశారు. యువకునిగా ఉన్నప్పుడు మనోహర్ శిరోద్కర్, ప్రఖ్యాతిగాంచిన తన తండ్రి పట్ల ఆరాధన ఉన్నప్పటికీ, వైద్య విద్య పట్ల ఆసక్తి చూపలేదు. 1976లో, మనోహర్, ఆయన భార్య సుధ డాంఎవి.ఎన్.శిరోద్కర్ జ్ఞాపక పరిశోధన ఫౌండేషన్ ని స్థాపించారు. ఈ సంస్థ మనోహర్ శిరోద్కర్, ఆయన తండ్రి కన్న కలలకు రూపాన్ని ఇచ్చింది. ఈ సంస్థ అట్టడుగు వర్గాలకు చెందిన యువతుల్లో గర్భాశయ ముఖ క్యాన్సర్ పరీక్షలు జరుపుతుంది. వైరల్ వ్యాధులను నయం చేయడానికి కొత్త జైవిక ఏజెంట్లపై పరిశోధనలు చేస్తుంది. విధి నిర్వహణలో తీరిక లేకుండా ఉండటమే కాకుండా, ప్రొ. వి.ఎన్. శిరోద్కర్ విస్తృతంగా రాసేవారు. సాంఘిక వైద్యంలో ఆసక్తి కనపరిచేవారు. గర్భస్రావాలకు సంబంధించిన శాంతీలాల్ షా కమిటీలో ఆయన సభ్యులు. భారత దేశంలో కుటుంబ నియంత్రణ సంస్థను స్థాపించారు. 1971లో భారత ప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్ బిరుదుతో సత్కరించింది.

# విశాఖ పోరాట యోధుడు అమృత రావు

తమనంపల్లి అమృతరావు. ఈ పేరు చాలా మందికి తెలియదు. 59 ఏళ్ళక్రితం విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు పెద్ద ఎత్తున ఉద్యమం జరిగింది. ఒక పోరాట యోధుని మొండి పట్టు, మొక్కవోని దీక్షతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి విశాఖలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు సఫలం కాగా, నేడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు, పోరాడి తెచ్చుకున్న ఫ్యాక్టరీ ప్రైవేటు పరం కాబోతోంది. ఈ నేపథ్యంలో నాడు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం దీక్షా దక్షులై విజయం సాధించి గొప్ప పోరాట యోధుని గుర్తుకు చేసుకోవాల్సిన తరుణం, సందర్భం. విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు 57ఏళ్లు దాటినా తెలుగు ప్రజల హృదయాలలో ప్రతిధ్వనిస్తున్న నినాదమది. మరచి పోలేని జ్ఞాపకాలను ఇప్పటికీ గుర్తించే అలాంటి నినాదాన్ని అమృత తుల్యం చేసి, శాశ్వతం చేసిన మహనీయుడు తమనంపల్లి అమృతరావు. అలా ఉక్కు పరిశ్రమను ఏర్పాటు, తద్వారా ఆధునిక విశాఖ నిర్మాణంలో ఆయన పాత్ర అపూర్వం, అనిర్వచనీయం. అమోఘం. 1920 అక్టోబరు 21 తేదీన గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం విశదల గ్రామంలో ఆరుళప్ప అన్నమ్మ దంపతులకు జన్మించారు. చిన్న తనం నుండి రాజకీయాల మీద ఆసక్తి ఎక్కువ ఉండేది. కర్నూలు జిల్లా డోన్లో విద్యాభ్యాసం చేసిన అమృతరావు చిన్న వయస్సు లోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాలొని జైలు జీవితం గడిపారు. నేతాజీ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీలో కొంతకాలం పనిచేశారు. నైజాం ప్రాంతంలో జరిగిన రజాకార్ల ఉద్యమంలో పాలొన్న అమృత రావు నిజాం రైల్వే శానిటరీ ఉద్యోగ సంస్థ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. భాషా ప్రాతి పదికన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రకాశం పంతులు నివాస గృహం ఎదుట నిరాహార దీక్ష చేశారు. పొట్టి శ్రీరాములు చేస్తున్న దీక్ష నేపథ్యంలో పలువురు రాష్ట్ర నాయకుల సూచన మేరకు నిరాహార దీక్షను విరమించారు. విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని కేంద్రం అప్పట్లో ప్రకటన చేసినా కూడా అది ఆచరణకు నోచుకోలేదు. దాంతో, రాష్ట్ర, కేంద్ర పాల కుల ఉదాశీనత ఓ వైపు, మరో వైపు ఉక్కు పరి శ్రమ వేరే రాష్ట్రాలకు తరలి పోతుందన్న ఆందోళన నేపథ్యంలో చెప్పిన మాటకు కట్టుబడి విశాఖలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాల్సిందేనని ఎలుగెత్తి అరచి ఒకే ఒక గొంతు అమృతరావుదే. అంతవరకూ విశాఖకు ఉక్కు పరిశ్రమ కావాలని కోరిన వారే తప్ప దాని, ఆచరణాత్మక కార్యక్రమాలు చేపట్టింది లేదు. పతాకస్థాయికి చేర్చి భారీ ఉద్యమాన్ని నిర్మించిన ఘనత మాత్రం అమృతరావుదే నని చెప్పాలి. ఆ 1966 సంవత్సరం అక్టోబర్ నెల 14వ తేదీ ఆరో ఓ మహోద్యమానికి శ్రీకారం చుట్టిన రోజు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 56 రోజులు అకుంఠిత దీక్ష చేపట్టి, అమరణ దీక్షలోనే అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు బాటను నడచి, చరిత్ర గర్వించిన మరో గొప్ప ఉద్యమానికి ఆవిష్కరణ జరిగిన రోజు. అదే "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" నినాదంతో అమృతరావు చేపట్టిన పోరు. అమృతరావు విశాఖ కలెక్టరేట్ వద్ద ఆమరణ దీక్ష చేపట్టగా.. "విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు"నినాదంతో ఆంధ్ర దేశాన్ని కుదిపేసింది. ఆ ఉద్యమంలో 32 మంది ప్రాణాలను కోల్పోయారు. విద్యార్థులు బందులు నిర్వహించారు. ఈ దీక్ష రాష్ట్రంలోని నిరుద్యోగ యువత, విద్యార్థులను కదిలించింది. వామపక్షాలను ఉద్యమం వైపు అడుగులు వేయించింది. అన్ని రాజకీయ పక్షాలతో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో తెన్నేటి విశ్వనాథం, యం.వి.భద్రం, రావిశాస్త్రి, చౌదరి సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. అమృతరావు దీక్షకు మద్దతుగా జనసంఘ్ పార్టీ నాయకులు, ప్రజాపార్టీ నాయకులు దీక్ష చేశారు. రోజులు గుడు స్తున్నా. ఆరోగ్యం క్షీణిస్తున్నా కూడా అమృతరావు వెనక్కు తగ్గలేదు. మొక్కవోని దీక్షతో ఉక్కు కల్పమే చూపించారు. అమృతరావు దీక్ష విరమింప జేయాలని నాటి పీసీసీ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య, అప్పుడు దొర, భాట్టం శ్రీరామ్మూర్తి కొందరు కాంగ్రెస్ నాయకులు కేంద్రాన్ని కోరారు. అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి పాటు, ఎంపీలు, మంత్రులు అంతా కూడా ఆయనను దీక్ష నుంచి విరమించు కోమని కోరారు. అదేం కుదరదు కచ్చితమైన ప్రకటన రావాల్సిందే, లేదా నా చావును అంతా చూడాల్సిందేనని భీష్మించుకు కూర్చున్నారు. కాసు బ్రహ్మానందరెడ్డి ఆఘమేఘాల మీద ఢిల్లీకి వెళ్లి అక్కడి పెద్దలను కలసి విశాఖ ఉక్కు ఉద్యమాన్ని గురించి వివరించారు. అప్పటికే కొత్తగా ప్రధానమంత్రి అయిన శ్రీమతి ఇందిరాగాంధీ దృష్టిలో విశాఖ ఉక్కు ఉద్యమం పడింది. అమృతరావు మొండితనాన్ని గురించి ఆమె తెలుసుకున్నారు. విశాఖలోనే ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని లిఖిత పూర్వకంగా ఇచ్చారు. కాసు బ్రహ్మానందరెడ్డి విశాఖకు నేరుగా వచ్చి, కలెక్టరేట్ వద్ద దీక్షలో ఉన్న అమృతరావుకు కేంద్రం ప్రకటనను వినిపించి, నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఆ విధంగా విశాఖలో 1971లో ఉక్కు కర్మాగారం ఏర్పడింది. ఆయన సతీమణి చిరంజీవి కూడా గుంటూరులో విశాఖ ఉక్కు కోసం పది రోజులు ఆమరణ దీక్ష చేయడం గమనార్హం. అమృతరావు తమ జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేయదలచి గాంధీజీ మిషన్ అనే సంస్థను స్థాపించారు. 1956లో ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి మద్య నిషేధ కార్యకర్తల మండలికి సభ్యులయ్యారు. గుంటూరు పట్టణం లో పొట్టి శ్రీరాములు నగర్ ఏర్పాటుకు కృషి చేసి వందలాది నిరు పేదలకు వసతి సౌకర్యం కలిగించారు 1971లో జై.ఆంధ్ర ఉద్యమంలో ఆది ఆంధ్ర సేవను స్థాపించారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులతోవారి అభ్యున్నతికి కృషి చేశారు. అమృతరావు హైదరాబాద్ జంట నగరాలలో సెట్విన్ బస్సుల ఏర్పాటుకు కృషి చేశారు. జాతీయ ప్రొహిబిషన్ కౌన్సిల్ సభ్యుడిగా వ్యవహరించారు. మన పుణ్యభూమి వారపత్రికకు సంపాదకులుగా వ్యవహరించిన అమృతరావు 1989 ఏప్రిల్ 27న కన్నుమూశారు. ప్రజల కోసం అమృతరావు పోరాటం తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలన్న డిమాండుతో మొదలైంది. ప్రత్యేక రాష్ట్రం కోరుతూ అప్పటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులుకు రక్తంతో లేఖ రాశారు. మద్రాసులో సీఎం కార్యాలయం ఎదుట దీక్షకు కూర్చున్నారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తి మేరకు ఆ దీక్ష విరమించారు. అనంతరం విశాఖ ఉక్కు కోసం పోరాటంలో భాగంగా దీక్ష చేశారు. 1978లో కొత్తగా ఏర్పడిన తాడికొండ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అప్పట్లో వైఎస్ రాజశేఖర్రెడ్డి, చంద్రబాబుతో కలిసి అసెంబ్లీలో అడుగుపెట్టారు. రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ తొలి ఛైర్మెన్గా పనిచేశారు. 1989లో కన్ను మూశారు. ఆ సమయంలో అంత్యక్రియల ఖర్చుల కోసం కూడా కుటుంబసభ్యులు వేరే వారిపై ఆధారపడాల్సి వచ్చిందని ఆయన మనవడు మోహనగాంధీ వివరించారు.

# రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం.

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.**
**అశోకనగర్, అయోధ్యనగర్ గ్రామాలలో.**
**జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు.**



ఖానాపురం ఏప్రిల్ 26 వుదయం ప్రతినిధి.రైతులు రబి సీజన్ లో పండించిన వరి ధాన్యమును ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వ మద్దతు ధరతో పాటు బోనస్తో కలిపి రైతులు పండించిన వరి ధాన్యమును కొనుగోలు చేసి రైతులకు ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా అధికార ప్రతినిధి తకలపల్లి రవీందర్ రావు మండల రైతులకు తెలిపారు. మండలంలోని అశోకనగర్, అయోధ్యనగర్ గ్రామలలోని కాకతీయ రైతు సంఘం, అయోధ్యనగర్ రైతు సంఘ%శీ% ఆధ్వర్యంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అధికార ప్రతినిధి ఆయా రైతు సంఘాల చైర్మన్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు రెండు గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలుపుతూ, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర బోనస్ తో కలిపి ధాన్యమును ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేస్తారని రైతులకు తెలుపుతూ, రైతులు పండించిన వరి ధాన్యమును కల్లాల వద్దనే ఆరబోసుకొని కొనుగోలు కేంద్రల వద్దకు తీసుకురావాలని రైతులకు జిల్లా అధికార ప్రతినిధి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్తి శ్రీనివాస్ గౌడ్, గుండ్ల యాకన్న, ఎఎంసి డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపని, సొసైటీ మాజీ డైరెక్టర్ జాడి అచ్యుత%శీ%, నాయకులు రైతు సంఘాల చైర్మన్లు సంఘ సభ్యులు పొనుగోటి ప్రవీణ్ రావు, కదురు సారయ్య, కదులు సమ్మయ్య, బొంపల్లి అనిల్ రావు, కొంత%శీ% రాజు, ఇరుకు ప్రభాకర్ రావు, ఇరుకు సాగర్ రావు, జాడి వెంకటేష్, కుస మునీందర్, దొడ్ల మురళి, బండి సంజీవ, బుర్ర మురళి, బానోత్ మల్లేష్, బానోతు విజయ్, అలవాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇమినైజేషన్ సెషన్ ను పర్యవేక్షించిన డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్



హనుమకొండ, ఏప్రిల్ 26(వుదయం జిల్లా ప్రతినిధి) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలతో డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ ఆరోగ్య ఉప కేంద్రం ఏనుమాముల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పైడిపల్లి సెంటర్లో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాచ్ అప్ ప్రోగ్రాంలో పర్యటించి ఇమినైజేషన్ సెషన్ పర్యవేక్షించినారు.
అనంతరము ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన క్షయ, పోలియో, కామెర్లు,కంటసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతము,కామెర్లు, మెదడువాపు, న్యుమోనియా ,మీజిల్స్, రూబెల్లా , జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి, అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని వివరించడం జరిగినది. ఎండాకాలంలో వచ్చు సాధారణ ఆరోగ్య సమస్యలు హీట్ స్ట్రోక్, నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, చర్మవ్యాధులు మొదలగు వాటిపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగినది .అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వచ్చువరకు వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేయాలని కోరినారు.

ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కొరకు వైద్య ఆరోగ్యశాఖ అందించి వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ ఇప్పించాలని కోరినారు .ప్రతి ఆరోగ్య మందిరంలో ఓ ఆర్ ఎస్ కార్నర్ నిర్మించాలని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన తగిన చికిత్సలు చేయాలని, ఎండాకాలంలో వచ్చు సమస్యలపై అవగాహన కల్పించాలని తెలిపినారు. ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆశా కార్యకర్త నుండి అందరూ సమన్వయంతో పనిచేసి తగిన ఫలితాలు రాబట్టిలని కోరినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆరోగ్య కర్తలు ప్రమీల, సుభాషిణి, ఆశా కార్యకర్తలు రిపిక, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు

# అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది...

**కాటమయ్య కిట్ల పంపిణీ...**
**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామంలో డి ఎం ఎఫ్ టి నిధులు 4 లక్షలతో గౌడ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించి ఈత మొక్కలు నాటిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో చలిగల్ గ్రామానికి చెందిన 45 మంది కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు గౌడన్న లకు రక్షణగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాటమయ్య కిట్ల పంపిణీ చేపట్టారు గౌడన్న గాయపడితే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని పలు పరమార్శలలో సమస్యలు దృష్టికి వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందన్నారు రక్షణగా ప్రతి గీత కార్మికుడు కిట్లను తప్పనిసరిగా వాడుకోవాలి కోరారు చలిగల్ వాలంతరీ క్షేత్రంలో 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం ఇప్పటికే 30 కోట్లు మంజూరు అయ్యాయని కేంద్రీయ విద్యాలయం సైతం చలిగల్ లో మంజూరు చేయటం జరిగిందన్నారు పల్లె దవాఖానా పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని చలిగల్ వ్యవసాయ మార్కెట్ లో 2 కోట్లతో సిసి రోడ్లు ధాన్యం ఆరబోతకు ఫ్లోర్ పనులు పూర్తయ్యాయని 18 కోట్లతో జగిత్యాల తిప్పన్న పెట్ బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు అయినది జగిత్యాల జిల్లాలో జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని విద్య వైద్యానికి వ్యాపారానికి కేంద్రంగా చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీత సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వేశ్వర రావు సబ్ ఇన్స్పెక్టర్ రాజేందర్ ఏఈ రాజా మల్లయ్య మాజీ ఏఎంసీ చైర్మన్ లు కొలుమూరి దామోదర్ రావు నక్కల రాధ రవీందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి ఎల్లారెడ్డి సంఘం అధ్యక్షులు అబ్బూరి మల్లేశం సీనియర్ నాయకులు బాల ముకుందం గడ్డం నారాయణరెడ్డి పెండెం రాములు గడ్డం గంగారెడ్డి పులిశెట్టి శ్రీనివాస్ పుదరి శ్రీనివాస్ పోచమల్లు గౌడ్ తిరుపతి మహేష్ వెంకటేష్ భీమ్ యల మహేష్ వేణు రంజిత్ వినోద్ కిషోర్ రాజేష్ రాజు శరత్ రావు ములసపు మహేష్ గిరి రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం తక్షణమే జనగణన తో పాటు కుల గణన చేయాలి

**– బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు**
**తాటిపాముల వెంకట రాములు**




వరంగల్, ఏప్రిల్ 26(వుదయం జిల్లా ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం తక్షణమే జన గణన తో పాటు కుల గణన కూడా చేయాలని కుల జనాభా ఆధారంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి బీసీ అభివృద్ధికి తోడ్పడాలని తాటిపాముల వెంకట్ రాములు పిలుపునిచ్చారు శనివారం రోజున హన్మకొండ బాలసముద్రంలోని సిపిఐ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం బీసీ హక్కుల సాధన సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు బత్తిని సదానందం అధ్యక్షతన జరిగినది సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట రాములు మాట్లాడుతూ చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలని డిమాండ్ చేసినారు అనంతరం సాయిని నరేందర్ ఓబీసీ ఆల్ ఇండియా జాక్ చైర్మన్ మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉద్యోగాలలో స్థానిక సంస్థలలో కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్నట్టు తక్షణమే 42% రిజర్వేషన్లు కల్పించాలని పాలకుల డిమాండ్ చేసినారు ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్య పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు బానిస దోపిడీ స్వభావ భావజాలాన్ని నిరోధించుటకు భౌతిక భావజాలాన్ని విస్తృత ప్రాచుర్యంలోకి తేవాలన్నారు రాజ్యాధికారమే సకల సమస్యలకు పరిష్కారం అని అందుకు ఇండియా కూటమిలాంటివి మరింత బలపడాలని పేర్కొన్నారు బట్టి శ్యామ్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జనాభాలో 90 శాతం గా ఉన్న బీసీ సమాజం పది శాతం గా ఉన్న ఎక్కువ కులం చే పాలించబడడం విచారకరమన్నారు దేశంలో వేయబడిన అన్ని బీసీ కమిషన్లు బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సూచించినప్పటికీ పాలకులు పాటించడం లేదని ధ్వజమెత్తినారు దొమ్మాటి ప్రవీణ్ కుమార్ భారత్ బచావో నాయకులు మాట్లాడుతూ బీసీలు అంటే బెస్ట్ క్లాస్ నైపుణ్యత కలిగిన బీసీలను పాలకులు కావాలని ఆర్థికంగా సాంఘికంగా వెనకకు నెట్టివేసి వెనుకబడిన తరగతులను ఎద్దేవ చేస్తున్నారని మండిపడినారు. సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ చార్వాక మాట్లాడుతూ కులము లేని మతము లేని సమాజం కొరకు విజ్ఞానవంతమైన సమాజాన్ని నిర్మించుకోవడం ద్వారా బీసీ సమాజం చైతన్యవంతమైతే విప్లవం అనివార్యమని పేర్కొన్నారు నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులగనన చేసి బీసీ బిల్లు పెట్టాలి పార్లమెంటులో పెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి కోర్టు అడ్డంకులను నిరోధించాలని తెలిపారు జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయింపులు పార్లమెంటు అసెంబ్లీ రాజ్యసభ విధాన సభలలో జనాభా ఆధారంగా కేటాయింపులు ఉండాలని డిమాండ్ చేశారు తమిళనాడు మాదిరిగా బీసీ రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరినారు దేశవ్యాప్తంగా నేటికీ బీసీ కులాలు వెనుకబడి ఉండడానికి పాలకవర్గాలు అవలంబించే బీసీ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమన్నారు మహిళా లకు 33% రిజర్వేషన్లు ఆమోదించి అటుకెక్కించారని ఆవేదన వెలిబుచ్చారు ఈ సమావేశంలో బైరి తిరుపతి మడ్డి రాజారాం బి రమేష్ టి ప్రశాంత్ పి రామ్ గోపాల్ చారి జి రాజేందర్ పాలబిందల సాత్విక్ వెంకటేష్ పులి తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు అండగా సమతా ఫౌండేషన్

**ఆత్రమ్ ఆంజనేయులకు 11 వేల రూపాయల ఆర్థిక సహాయం**



పెద్దపల్లి జిల్లా ఏప్రిల్26వుదయం ప్రతినిధి): రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ న్యూ పోరట్పల్లికి చెందిన ఆత్రమ్ ఆంజనేయులు (28) ఊపిరితిత్తుల సమస్యతో రెండు నెలలుగా బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయనకు వైద్యం చేయించుకోవడానికి సదుపాయాలు లేక ఇంట్లోనే ఉంటున్నాడు. భార్య నిండు గర్భిణి కావడంతో కుటుంబం తీవ్రమైన సంక్షోభంలోకి వెళ్లింది. సమాచారం తెలుసుకున్న సమతా ఫౌండేషన్ నిర్వాహకులు మార్షల్, దుర్గం ప్రమీల, నగేష్లు ఎన్టిపిసి కమిటీ సభ్యులతో కలిసి ఆంజనేయులును పరామర్శించి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం దాతల సహకారంతో సేకరించిన 11 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. మానవత్వంతో స్పందించిన ప్రతి దాతకు కృతజ్ఞతలు తెలిపారు. మరింత మంది మానవతావాదులు ముందుకు వచ్చి ఆంజనేయుల ఆరోగ్య ఖర్చులకు తోడ్పడాలని ఫౌండేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం నరసయ్య, ముడిమడుగుల సురేష్, చందనగిరి శివప్రసాద్, జిమ్మిడి శాంతి కుమార్, బాధితుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 26 మందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి.

**జిల్లా గిరిజన మోర్చ మాజీ కార్యదర్శి భూక్య లక్పతినాయక్.**



ఖానాపురం ఏప్రిల్ 26 వుదయం ప్రతినిధి. జమ్మూ కాశ్మీర్ అనంతనాద్ జిల్లా పహల్గంలోని పర్యటనను వెళ్లిన 26 మంది భారత పౌరులను అకారణంగా కాల్చి చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని జిల్లా గిరిజన మోర్చా మాజీ కార్యదర్శి భూక్య లక్పతినాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26 మంది భారత పౌరులను ఉగ్రవాదులు చంపడం యావత్ భారతదేశం మొత్తం ముక్తకంఠంతో ఖండిస్తుందని తెలుపుతూ మరల ఇలాంటి సంఘటనలు ఏ ఉగ్రవాద సంస్థలు భారత పౌరులపై పాల్పడకుండా తగిన గుణపాఠం చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# చేసిన సేవలకు గుర్తింపు ఫలితం డాక్టరేట్

- ♦ అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి హరిబాబు సేవలకు అరుదైన గౌరవం
- ♦ ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి చెన్నై ఆధ్వర్యంలో డాక్టరేట్ పురస్కారం అందజేత
- ♦ తెలుగు రాష్ట్రాల్లో హరిబాబు కి పలువురి ప్రశంసల వర్షం






భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 26 ( వుదయం ప్రతినిధి) ఓ సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు పూర్తి చేసుకుని ఇంతింతై వటుడింతై అన్న చందంగా తాను సంపాదించిన దానిలో సమాజ సేవకు ఉపయోగిస్తూ, తనకున్న జ్ఞానాన్ని విద్యార్థులకు ఉచితంగా అందిస్తూ అరుదైన గౌరవం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. పాల్వంచ పట్టణంలో అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి తిరుణ హరిబాబు తెలుగు రాష్ట్రాల్లో విద్య, సామాజిక రంగాల్లో అందించిన సేవలకు తమిళనాడు రాష్ట్రంకు చెందిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి (ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రిసెర్చ్ యూనివర్సిటీ) ఆధ్వర్యంలో శనివారం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రతినిధులు డాక్టర్ అరుణ్ చిన్న దురయ్, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ కృష్ణ మూర్తి, డాక్టర్ నరసింహ మూర్తి, డాక్టర్ రవి కుమార్ ల చేతుల మీదుగా డాక్టరేట్ గౌరవం అందుకున్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ బాల్యం నుంచి ఎదుర్కొన్న ఒడిదుడుకులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్నతనం నుంచి పడ్డ కష్టాలు తనను ఉన్నత గౌరవ పురస్కారాన్ని అర్హుడిగా మార్చాయన్నారు. అనుకున్నది సాధించడం చదువుకునే వయసు నుంచి అలవాటని, అందుకే విద్యా సంస్థలు స్థాపించి పేద విద్యార్థులకు ఉచితంగా అందుబాటుకి విద్యను తీసుకొచ్చానన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చదువుకునే విద్యార్థులకు ఆర్థికంగా సహకరిస్తున్నామన్నారు. ఎంబీబీఎస్, బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు కడుతున్నట్టు గుర్తు చేశారు. గణితంలో స్వయంగా ఇంటర్మీడియెట్ పుస్తకం రచించినట్టు హరిబాబు తెలిపారు. వీటితో పాటు వృద్ధులకు తన వంతుగా దుస్తులు, అన్నదానం ఇతరత్రా సహాయం అందిస్తున్నామన్నారు. గత నాలుగేళ్లుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా, సామాజిక రంగాల్లో సేవలు అందిస్తున్నమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు. హరిబాబు డాక్టరేట్ అందుకోవడం పట్ల తెలుగు రాష్ట్రాల్లో పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# ఆచారి కుంట పార్కును అభివృద్ధి పరుస్తా...

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆచారి కుంట చెరువును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భూగర్భ జలాల నీటిమట్టం సమృద్ధిగా పెరిగినట్లయితే భవిష్యత్తు తరాలకు నీటి ఎద్దడి ఉండదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ ద్వారా అనేక చెరువులను పునరుద్ధరించామని, రానున్న రోజుల్లో కూడా ఆచారి కుంట చెరువు అభివృద్ధికై మీరు గెలిపించిన ఎమ్మెల్యేగా, మీ సేవకునిగా ఎన్ని నిధులైన కేటాయించి అభివృద్ధి పరుస్తామన్నారు. చెరువు అభివృద్ధిలో భాగంగా వాకింగ్ ట్రాక్, హైమాస్ లైట్లు, పిల్లల ఆటవిడుపుకై పార్క్ అభివృద్ధి పనులకు అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సాయి బృందావన్ ఎస్టేట్స్, వెంకట సాయి హోమ్స్, స్వాన్ లేక్ అపార్ట్మెంట్స్ వాసులు ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు, రాఘవేంద్రరావు, గాజుల సుజాత, రవి కిరణ్, సాయి బృందావన్ ఎస్టేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొబ్బ శ్రీనివాసరావు, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన 10, ఇంటర్ ఓపెన్ పరీక్షలు

మంచిర్యాల, ఏప్రిల్26వుదయం ప్రతినిధి): మంచిర్యాల జిల్లా లో 10, ఇంటర్ ఓపెన్ పరీక్షలు పూర్తయ్యాయి. పరీక్షల నిర్వహణకు మంచిర్యాల, బెల్లపల్లి డివిజన్లో 8 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షల్లో పదవ తరగతిలో ఇద్దరు విద్యార్థులకు ఒకరు హాజరు కాగా మరొకరు గైర్హాజరయ్యారు. ఇంటర్లో 709 మంది విద్యార్థులకు 619 మంది పరీక్ష రాశారు. ఈనెల 26 నుంచి ఇంటర్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు.

# శాంతిఖని గని పై టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నిరసన

చెన్నూరు, ఏప్రిల్26వుదయం ప్రతినిధి): పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడంపై టీబీజీకేఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు శనివారం బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గని ఆవరణలో సెంట్రల్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్ బడికల రమేష్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ ఆధ్వర్యంలో క్రొవ్వత్తులలో ర్యాలీ నిర్వహించి సంతాపం ప్రకటించారు.
అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సంతాపం తెలిపారు.

# ఫారెస్ట్ బీట్ అధికారిని మృతి

ఆసిఫాబాద్, ఏప్రిల్26వుదయం ప్రతినిధి): కోటపల్లి మండలం అన్నారం ఫారెస్ట్ బీట్ అధికారిణి తగరం ప్రసన్న( 30) అనారోగ్యంతో మృతి చెందింది.
విధులపై చురుకుగా ఉండే ప్రసన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ క్రమంలో ఆమె మృతి చెందింది. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు గ్రామస్తులు ఆమెకు సంతాపం ప్రకటించారు. ప్రసన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

# యాదవ సమాజాన్ని ఏకం చేస్తాం

రామగుండం, ఏప్రిల్26వుదయం ప్రతినిధి): జగిత్యాల జిల్లాలో యాదవ సమాజాన్ని ఏకం చేస్తామని తద్వార యాదవులకు న్యాయంగా చెందాల్సిన హక్కులు సాధించుకుంటామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. శనివారం మెట్పల్లి మండలం వెంపేట్ లో జరిగిన యాదవ సంఘ సమావేశంలో మండల ఇంచార్జిలు తిప్పన వేని రవి యాదవ్, అంకం శంకర్ యాదవ్, గుండెల నాగేష్ యాదవ్, ముక్కెర లింబాద్రి యాదవ్ లతో కలిసి పాల్గొని సభ్యత్వ నమోదు చేశారు.

## భూ సమస్యలను మండల, డివిజన్ స్థాయిలలో చాలా సులభతరంగా పరిష్కరించాలని ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి వెల్లడించారు.





రంగారెడ్డి జిల్లా ఏప్రిల్26(వుదయం ప్రతినిధి): భూ సమస్యలను మండల, డివిజన్ స్థాయిలలో చాలా సులభతరంగా పరిష్కరించాలని ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి వెల్లడించారు.

శనివారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ తో కలిసి షాద్ నగర్ నియోజక వర్గం కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో, నందిగామ లోని ప్రిన్స్ ప్యాలెస్ నందు నిర్వహించిన భూభారతి (ఆర్.ఓ.ఆర్ - 2025) నూతన చట్టం అవగాహన సదస్సులలో పాల్గొన్నారు. ముందుగా కాశ్మీర్ లోని పహల్గామ్ మృతులకు నివాళులు అర్పించిన సదస్సు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి భూభారతి చట్టంతో రైతులకు కలిగే ప్రయోజనాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహానీయుడైన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి నాడు భూభారతి (ఆర్.ఓ.ఆర్ - 2025) నూతన చట్టం ప్రారంభించడం జరిగినదని అన్నారు. ధరణిలోని సమస్యలను తీర్చడానికి అదే విధంగా రైతులకు భరోసా కల్పించాలనేది ఈ కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ముఖ్య ఉద్దేశమని అన్నారు. మొదటి ఆర్.ఓ.ఆర్ చట్టం 1971 లో వచ్చిందని, 2020 లో వచ్చిన రెండవ ఆర్.ఓ.ఆర్ చట్టం ధరణి చట్టం అని, ధరణిలో కఠినమైన నిర్ణయాలు ఉన్నందున సమస్యలు తలెత్తడం జరిగినదని అన్నారు. మండల, డివిజన్ స్థాయిలలో భూ సమస్యలు సులభతరంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. కొత్త చట్టం ద్వారా భూ వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం ఆధార్ తరహాలోనే భూ కమతాలకు భూదార్ నెంబర్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. నిర్దిష్ట గడువు లోపు భూ సమస్యలు పరిష్కారం అయ్యేందుకు ఈ చట్టం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఇది వరకు అమలులో ఉన్న ధరణితో పోలిస్తే, రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని అన్నారు. భూధార్ నెంబర్ కేటాయిపు వల్ల భూ ఆక్రమణలకు, అనవసర వివాదాలకు అవకాశం ఉండదని, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు, భరోసా లభిస్తుందని అన్నారు. భూముల రికార్డులలోని పొరపాట్లను పరిష్కరించేందుకు ధరణిలో అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా అలాంటి సమస్యలు పరిష్కరించుకునే వెసులుబాటు కల్పిస్తూ నూతన చట్టంలో అవకాశం కల్పించారని తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వాటిని తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలలో పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మే, జూన్ మాసాలలో గ్రామాల వారీగా అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రైతుకు అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చని, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ స్థాయిలలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, విఆర్ఓ/ వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వాటిని తొలగించడం ద్వారా గ్రామాలలో సమస్యలపై సమాచారం లేదని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన వారిని గ్రామ పాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించడం జరుగుతుందని, విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఈ నూతన చట్టంలో ఉందని, గతంలో ధరణి చట్టంలో ఈ అవకాశం లేదని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాలను అవగాహన చేసుకోవాలని తెలిపారు. ప్రతీ సంవత్సరం డిసెంబర్ 31న రికార్డుల ఆధునీకరణ చేస్తారని అన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ నూతన చట్టంపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. 12-10-2020 నుండి 10-11-2020 వరకు పెండింగులో ఉన్న సాదాబైనామా దరఖాస్తులకు భూభారతి చట్టం ద్వారా క్రమబద్ధీకరించుకునే అవకాశం ఏర్పడిందని, హై కోర్టు విధించిన స్టే ఉత్తర్వులు తొలగిన మీదట వీటిని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయనున్నదని కలెక్టర్ వివరించారు.

స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఈ రోజు చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ధరణిని బంగాళాఖాతంలో వేసి, ప్రతి రైతుకు ధరణిలో ఎదుర్కొన్న సమస్యలను, ఇబ్బందులను తీర్చడానికి నూతన ఆర్ ఓ ఆర్ భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. రైతు ఆత్మ గౌరవం దెబ్బతినకుండా, రైతుకు ఇబ్బందులు ఏర్పడకుండా ఉండేలా 15 నెలలు కూలకషంగా చర్చించి రూపొందించడం జరిగిందని అన్నారు. అందుకే రైతులందరు భూభారతి చట్టంలోని అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఈ అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సదస్సులలో షాద్ నగర్ మున్సిపల్ ఛైర్మన్ లావణ్య దేవేందర్, వైస్ ఛైర్మన్ రవీందర్, కౌన్సిలర్లు దేవేందర్, కరుణ సుదర్శన్, చంద్రకళ రాజేందర్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎంపీడీఓ అరుంధతి, ఆర్డీఓ సరిత, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్, తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ ఏ. డి. రాజారత్నం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ ఆధార్



కొండపాక ఏప్రిల్26(వుదయం ప్రతినిధి): ఏప్రిల్ 26గతంలో ఉన్న ధరణి పోర్టల్ లో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా, అసలైన లబ్ధిదారులకే పూర్తి హక్కులు కలిగేలా, అధికారులు, మేధావులు, రిటైర్డ్ ఉద్యోగులు పలు రైతు సంఘాల మధ్య క్షుణ్ణంగా రూపకల్పన చేసిన భూభారతి 2025 చట్టం అన్నారు జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ . శనివారం రోజు కొండపాక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సులో ముందుగా భూభారతి చట్టం కోసం పవర్ ప్రజెంటేషన్ చేసాక జిల్లా కలెక్టర్ మనూ చౌదరి తో కలిసి మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి పోర్టల్ లో జరిగిన ఒడిదుడుకులు, భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం తీసుకొచ్చింది రాష్ట్ర ప్రభుత్వం అన్నారు, సుమారు 15 రాష్ట్రాలలో అనుసరిస్తున్న ప్రధాన విధానాలను దృష్టిలో పెట్టుకొని, పకడ్బందీగా రూపకల్పన చేసిన ఈ విధానంలో నిర్ణీత సమయంలో ప్రతి సమస్యని జిల్లా లెవల్ లోనే పరిష్కరించే వెసులుబాటు ఉందన్నారు. అన్యాక్రాంతానికి గురైన ప్రభుత్వ భూములను కూడా భూభారతి చట్టం ద్వారా తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని అవకాశం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రోగ్రామ్ గా తీసుకొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. దానిని పరిశీలించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజలను సమస్యలపై ఆర్జీలను స్వీకరించి ఇంకా ఏమైనా మార్పులు చేర్పులు చేయవలసి ఉంటే తగు నిర్ణయాలు తీసుకునేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుంది అన్నారు. అందరికీ తగు న్యాయం జరగాలని ఉద్దేశంతోనే ఇలాంటి ప్రణాళికలు రూపొందించింది అన్నారు. కొంతమందిసాదా బైనామాలో తెల్ల కాగితం మీద భూ విక్రయాలు సందర్భాలు కూడా ఉన్నాయి కాబట్టి ఈ భూభారతి కొత్త చట్టంలో పరిష్కరించుకునే వెసులుబాటు ఉందన్నారు.రెవెన్యూ రికార్డు లో ఒకరి పేరుకు బదులు మరొకరి పేరు నమోదు కావడం గాని, వారసత్వ పరమైన సమస్యల పరిష్కారం కూడా ఈ చట్టంతో సరిదిద్దుకునే వెసులుబాటుతో పాటు డాక్యుమెంట్ వెరిఫై , ఫీల్డ్ ఎంక్వైరీ చేసి, ఇరు వర్గాలను పిలిపించి ఇద్దరీ వద్ద డాక్యుమెంట్ పరిశీలించి తక్కువ సమయంలోనే తగు న్యాయం జరపడానికి వీలు కలుగుతుందన్నారు. భూభారతి చట్టంతో కోర్టు కు వెళ్లే పలు భూ సమస్యలు 99 శాతం జిల్లాలోనే పరిష్కారం అవుతాయన్నారు. భూమికి సంబంధించిన ఎలాంటి విషయాలైనా జిల్లా లో ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో జరుగుతాయన్నారు. అసైన్మెంట్ భూముల లబ్దిదారుల హక్కుల మార్పిడికి సంబంధించి పూర్తి వివరాలను, సాదా బైనమా ద్వారా కొనుగోలు చేసిన భూముల రిజిస్ట్రేషన్ ఇందులో పొందుపరచడం జరిగిందన్నారు. ఈ భూభారతి అవగాహన సదస్సుల ద్వారా వచ్చిన సలహాలను, సూచనలను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు.మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్టే, భూమికి భూ దార్ కార్డ్ అని భూమి యొక్క హద్దులు జీపిఆర్ఎస్ ను ఉపయోగించి ఖచ్చితమైన హద్దులతో, నిర్దిష్టమైన మ్యాప్ ద్వారా ఎవరికి సంబంధించిన భూమి వారికి క్షేమంగా ఉండేందుకు ఆస్కారం ఉంటుంది అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందన్నారు.గ్రామ స్థాయిలో మెయింటైన్ చేసే రికార్డ్స్, పట్టేదార్, రైతు, ఇతరులు రికార్డు కావాలని అప్లై చేసుకుంటే నిర్ణీత కాల వ్యవధిలో తీసుకునే అవకాశం కల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, మార్కెట్ కమిటి ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో ,వ్యవసాయ అధికారి, ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు వద్దన్న కాంగ్రెస్ నాయకుడు .



బెల్లంపల్లి, ఎప్రిల్26 (వుదయం ప్రతినిధి)బెల్లంపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గాప్రసాద్ పేరు మీద ఇల్లు మంజూరైంది. ఇది తెలుసుకున్న ప్రసాద్ తనకు ఇల్లు వద్దని తనకంటే పేదవారికి ఇల్లు ఇవ్వాలని నిర్ణయించుకొని బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య తో ఇల్లు రద్దు చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. నియోజకవర్గ పరిధిలోనికాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్ ను ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛంద ఇందిరమ్మ ఇల్లు వదులుకోవలని వివిధ పార్టీల నాయకులు ప్రజలు కోరుతున్నారు.

# ఉగ్రదాడులకు నిరసనగా రాజారాంపల్లిలో బందు ప్రశాంతం

కరీంనగర్, ఏప్రిల్26(వుదయం ప్రతినిధి): కాశ్మీర్ లోని పహల్గాంలో హిందువులపై ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ శనివారం బీజేపీ, హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఎండపల్లి మండలం రాజారాంపల్లి ముఖ్య కూడలి స్వామి వివేకానంద విగ్రహం పరిసర ప్రాంతంలో గల దుకాణ సముదాయాలను వ్యాపారస్థులు స్వచ్ఛందంగా, సంపూర్ణంగా మూసి వేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటు చేయగా ఇంటెలిజెన్స్ శాఖ గోప్యత సమాచారం పై దృష్టి సారించింది

## మణుగూరు ఓ.సిలో ప్రైవేట్ లోడర్, టిప్పర్లను రద్దు చేయాలి

పినపాక, ఏప్రిల్26(వుదయం ప్రతినిధి): మణుగూరు ఓ.సిలో ప్రైవేట్ లోడర్, టిప్పర్ల ద్వారా క్రషర్ల వద్ద పనులనుప్రైవేటు వారికి టెండర్లు ద్వారా అప్పగించడాన్ని వెంటనే విరమించుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ AITUC మణుగూరు బ్రాంచి కార్యదర్శి వై. రాంగోపాల్ సింగరేణి యజన్యాన్ని డిమాడ్ చేశారు. సింగరేణి యాజమాన్యమే అట్టి పనులను నిర్వార్తించాలని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ దుర్గం రాంచందర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.

# పిల్లలలో క్షయ వ్యాధిని గుర్తించాలి

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కే. వి . స్వరాజ్య లక్ష్మి



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి)శనివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో పిల్లలలో క్షయ వ్యాధి గుర్తించడం మరియు చికిత్స పై ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె. వి. స్వరాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని వైద్య %ఒ% ఆరోగ్య శాఖ మరియు టీబి అలర్ట్ ఇండియా ఎన్జీవో లు సంయుక్తంగా జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు చిన్నపిల్లల వైద్య నిపుణులకు, అంగన్వాడి సూపర్వైజర్లకు, సిడిపిఓ లకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, స్టాఫ్ నర్స్ లకు, ఆర్.బి.ఎస్.కె వైద్యులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. డి ఎం హెచ్ ఓ గారు మాట్లాడుతూ 15 సంవత్సరాలలోపు పిల్లలలో క్షయ వ్యాధి అనుకున్నంతగా గుర్తించడం లేదు. మొత్తం క్షయ వ్యాధికేసులలో 11 నుండి 13% వరకు పిల్లల క్షయ వ్యాధిగ్రస్తులు ఉండాలి, కానీ 4% నాలుగు శాతం చిన్నారుల క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తున్నారు. పిల్లలు ప్రాథమిక స్థాయిలో క్షయ వ్యాధిని గుర్తించకపోవడం వలన వారిలో క్షయవ్యాధి తీవ్రతరం అవుతుంది. పిల్లలలో జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, మెడ ప్రాంతంలో సోష రస గ్రంథులు(లింఫ్ గ్లాండ్స్ ) పెద్దగా అవ్వడం తదితర లక్షణాలు కనిపిస్తే దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి పంపించాలి . క్షేత్రస్థాయిలో కల వైద్య సిబ్బంది మరియు అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. గుర్తించిన క్షయ వ్యాధిగ్రస్తులు పూర్తి కాలం చికిత్స తీసుకునే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మొండి క్షయ వ్యాధిగా మారే ప్రమాదం ఉందని సిబ్బందికి సూచించారు. తదనంతరం టీబి అలర్ట్ ఇండియా స్టేట్ లెవెల్ మేనేజర్ హబ్సిబ గారు పి పి టి ద్వారా పిల్లలు క్షయ వ్యాధిని గుర్తించే పరీక్షలు, చేయవలసిన కళ్ళే పరీక్షలు, చికిత్స విధానం గురించి తెలియజేశారు. డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ బ్లెస్సి గారు మొండి క్షయ వ్యాధికి ఇటీవల వచ్చిన అధునాతన ( బి పాల%శీ%) చికిత్సల గురించి, మందుల దుష్ప్రభావాలు, ఈ విధంగా గుర్తించాలి , చేయవలసిన పరీక్షల గురించి , క్షయ వ్యాధిని గుర్తించడానికి ఇటీవల నూతనంగా వచ్చిన పరీక్షల గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ దమయంతి, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రాజశేఖర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ తారా సింగ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, డాక్టర్ కృష్ణమోహన్ , టీబి అలర్ట్ ఇండియా ప్రతినిధులు రాఘవేందర్ ,నాయుడు, డిపిఓ రేనయ్య, సిహెచ్ఓ మిన్హాజ్, ఎస్ టి ఎస్ లు ఆరిఫ్ ఖాన్ ,శ్రీను, ముక్తార్, ఎస్ టి ఎల్ ఎస్ రాజ్ కుమార్ ప్రభుత్వ మరియు ప్రైవేటు చిన్నపిల్లల వైద్య నిపుణులు, అంగన్ వాడి సూపర్వైజర్లు, వైద్యాధికారులు, నర్సింగ్ అధికారులు పాల్గొన్నారు

# పట్టుదలతో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ గా సాధించిన చేబ్రోలు నాగరాణి



మధిర ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) మధిర మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో నివాసం ఉంటున్న చేబ్రోలు శ్రీనివాస్ రావు వెంకటరమణ దంపతుల చిన్న కుమార్తె చేబ్రోలు నాగరాణి చిన్నతనం నుంచే పీహెచ్డీ చేసి డాక్టరేట్ పొందాలని తన లక్ష్యం. నాగరాణి కి ఒక సోదరుడు ఒక సోదరి ఉన్నది వీరందరినీ ,వారి తల్లిదండ్రులు కూరగాయల వ్యాపారం చేస్తూ కడుపేదరికంలో గడుపుతూ చక్కని చదువులను చదివించారు, తను పట్టుదలతో జూనియర్ లెక్చరర్ గా సాధించి ప్రస్తుతం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోటనీ లెక్చులేరుగా నియమితులైనారు. ఈ సందర్భంగా 21 వ వార్డు కి చెందిన పెద్దలు చేబ్రోలు నాగరాణినికి అభినందనలు తెలియజేసి ఆమెకు శాలువాతో పూల బొకేతో సత్కరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ నరసింహారావు, 21వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మీ రమేష్, 21వ డివిజన్ అధ్యక్షుడు కోట నాగరాజు కొండూరి యల్లమందరావు మోచర్ల సురేష్ రెంటపల్లి ఫ్రాన్సిస్ ఎర్రగడ్డ రమేష్, నల్లబోతుల నరసింహారావు, దేవిశెట్టి కృష్ణ, వంగూరి గోపి, బల్లి విజయకుమార్ మునగంటి సంగయ్య, మరీది పరమయ్యా, దోకుపర్తి సత్యంబాబు, మేకల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంతో భూసమస్యల పరిష్కారం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



బెల్లంపల్లి, ఎప్రిల్26 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం రైతుల సంక్షేమంలో భాగంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా భూసమస్యలను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలోని రైతువేదికలో భూభారతి నూతన ఆర్. ఓ.ఆర్. చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, తహశిల్దార్ మహేందర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టాన్ని ప్రారంభించిందని, ఈ చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందని తెలిపారు, ఈ నెల 30వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎంపిక చేసిన మండలంలో జూన్ 2వ తేదీ వరకు సమస్యల పరిష్కరించి, మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి ఆగస్టు 15వ తేదీ లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, సర్వే ప్రక్రియలో సంబంధిత సర్వేయర్లు, ఇతర అధికారుల నియామకంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రైతులకు పట్టాభూమి, లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొనసాగుతున్న కేసులను మినహాయించి మిగిలిన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టంలలోని అంశాలు, హక్కులపై రైతులకు అవగాహన కార్యక్రమాల ద్వారా వివరించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దేవేందర్రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్, ఏప్రిల్26(వుదయం ప్రతినిధి): నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ మండలం సంగారెడ్డి పేట్ కి చెందిన రవీందర్ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 16, 500 రూపాయల చెక్కును శనివారం లబ్ధిదారులకు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అందజేశారు. వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతుబంధు సురేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్, దర్శనం దుర్గయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు, ఓటములు సహజం

జుక్కల్, ఏప్రిల్26(వుదయం ప్రతినిధి): రాజకీయాల్లో గెలుపోటములు సహజమేనని మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ ఆఫీస్ లో మీడియా సమావేశంలో అయన మాట్లాడారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడినా ఇప్పటికీ సీఎం కేసీఆర్ అనే భావనతోనే తెలంగాణ ప్రజలున్నారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# చలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మర్రి

మల్కాజ్‌గిరి, ఏప్రిల్26(వుదయం ప్రతినిధి): బి. ఆర్. ఎస్ రజతోత్సవ సభ నేపథ్యంలో మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజ్ గిరి, కంటోన్మెంట్, బోయిన్ పల్లి లోని పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి గోడపత్రికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రేపు జరగబోయే బహిరంగ సభలో కేసీఆర్ ప్రసంగం పట్ల సర్వత్ర ఉత్కంఠ నెలకొందని అన్నారు. మల్కాజ్ గిరి, కంటోన్మెంట్ నియోజకవర్గం నుండి సుమారుగా 6వేల మంది నాయకులతో సభకు బయలుదేరుతున్నట్లు తెలిపారు.

## అక్రమంగా ఏర్పాటు చేసిన టీస్టాల్ తొలగింపు

వైరా, ఏప్రిల్26(వుదయం ప్రతినిధి): ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని శ్రీశ్రీ సర్కిల్ వద్ద ట్రాఫిక్ కు అంతరాయం కలిగేలా అక్రమంగా రోడ్డులో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఅర్ఎఫ్) సిబ్బందితో తొలగించారు. ప్రజా రవాణాకు అడ్డంకులు ఏర్పరిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా...

**వాస్తవాలను తెలుసుకోకుండా పోస్టులను ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం...**
**జగిత్యాల డీఎస్పీ రఘు చందర్**



జగిత్యాల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ రఘు చందర్ తెలిపారు సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సోషల్ మీడియా విభాగం ప్రతి పోస్ట్ ను నిశితంగా పరిశీలించడం జరుగుతుందన్నారు కొందరు ఇతర దేశాలలో ఉంటూ సోషల్ మీడియాలో ఏం చేసినా తమకేం కాదన్న ధీమాతో సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు పెడుతున్నారని అలాంటి వారిపైనా కేసులు నమోదు చేసి లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి పాస్ పోర్టులు వీసాలను కూడా రద్దు చేయించొచ్చని చెప్పారు ఇప్పటికే ఇలాంటి పోస్టులను వాట్సాప్ ఫేస్బుక్ ల ద్వారా చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు కావున సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టుల పై ఎలాంటి అనుమానులు సందేహాలు ఉన్న జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని ప్రజా భద్రత లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు శాంతి యుత జీవనం గడిపేల చూడడం జగిత్యాల జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు

## పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి మధిర విద్యుత్ శాఖ నివాళి



మధిర ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) కాశ్మీర్లోని పెహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదుల నిరంకుశత్వ దాడిలో తూటాలకు బలైన 25 మంది భారత పర్యాటకులకు విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఏడిఇ అనురాధ ఆధ్వర్యంలో ఘనమైన నివాళి అర్పించారు. అమరులైన వారికి జోహార్లు తెలియజేస్తూ, ఉగ్రవాద చర్యలను రూపుమాపాలని కోరుతూ, భారతదేశం సమైక్యతకు నిదర్శనమని ఏ దేశం భారతీయుల మధ్య విద్వేషాలను పెంచలేదని నినదించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ ఎస్. మైథిలి మామునూరు ఏఈ వి. గణేష్ మరియు విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ సిబ్బందితో పాటు మధిర టౌన్, మధిర రూరల్, ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్ల విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొని అమరులకు ఘనమైన నివాళి అర్పించారు.

# గ్రామస్థాయిలోనే భూభారతి చట్టం అమలు అయ్యే విధంగా చూడాలి...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**
**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2025 భూభారతి అవగాహన సదస్సులో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ లు పాల్గొన్నారు అనంతరం జగిత్యాల పట్టణ అర్బన్ రూరల్ మండలాలకు చెందిన 93 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 26 లక్షల 50 వేల రూపాయల విలువ గల చెక్కులను 87 మందికి కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 87 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ భూభారతి తో రైతులకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు కలెక్టర్ స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కరించే అవకాశం ఉందన్నారు గ్రామ స్థాయిలోనే భూభారతి చట్టం అమలు అయ్యే విధంగా చూడాలి అమాయక ప్రజల రైతుల భూములు ఇష్టారీతిన రిజిస్ట్రేషన్ చేసిన అధికారులను శిక్షించాల్సిన అవసరం ఉంది నర్సింగాపూర్ గుట్రాజ్ పల్లి తదితర గ్రామాల్లో ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్ ఎమ్మార్వో లు శ్రీనివాస్ రామ్మోహన్ అధికారులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అర్హులను మాత్రమే ఎంపిక చేయాలి

**జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్**



నారాయణపేట టౌన్ ఏప్రిల్26 (వుదయం ప్రతినిధి) ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ జిల్లాలోని కొత్త పల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. గ్రామానికి చెందిన కొండన్న అనే దరఖాస్తుదారుని ఇంటికి వెళ్లి ఇంటి పరిస్థితిని చూశారు. ఇంటి పై కప్పు బండ రాళ్ళతో ఉందని హౌసింగ్ శాఖ ఏఈ నిర్ధారించగా, మిగతా వివరాలను పూర్తిగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అయితే ఇండ్ల పథకానికి మహిళా పేరుతోనే దరఖాస్తు చేయాల్సి ఉండేదని హౌసింగ్ అధికారి తెలిపారు. కొండన్న కు బదులుగా ఆయన భార్య పేరిట ఇల్లు వచ్చేలా చూడాలని గ్రామ మాజీ ప్రజా ప్రతినిధి ఒకరు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, తహసిల్దార్ జయ రాములు, రెవెన్యూ అధికారులు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు

# ప్రపంచ సుందరి పోటీలను రద్దు చేయాలి.!

**- భారత జాతీయ మహిళా సమఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి**



హనుమకొండ, ఏప్రిల్ 26(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రపంచంలో మార్కెట్ విస్తరణ కోసమే అందాల పోటీల వేడుకలు బూర్జువా పెట్టుబడిదారే పాలకవర్గాలు నిర్వహిస్తున్నాయని ప్రపంచ సుందరి పోటీలను వెంటనే రద్దు చేయాలని నేదునూరి జ్యోతి పాలకవర్గాలని డిమాండ్ చేయడం జరిగింది శనివారం రోజున హైదరాబాదులో మహిళా యువజన, విద్యార్థి తదితర 27 సంఘాల ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఇందిరా పార్క్ వరకు వందలాది మందితో ర్యాలీ నిర్వహించిన అనంతరం మహిళా సంఘాల నాయకులు %చీటఅ%% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి %ూశీ%% నాయకురాలు సంధ్య, అరుణదయ నాయకురాలు విమలక్క, ఐద్వ నాయకురాలు మల్లు లక్ష్మి %జూశీ%% ఝాన్సీ, అనసూయ, మాట్లాడుతూ అందాల పోటీలను రద్దు చేయాలని మిస్ ఇండియా కాదు మిస్ వరల్డ్ కాదు మిస్సింగ్ మహిళా కేసులను సత్వరమే కనుగొని వారి కుటుంబాలకు అందజేయాలని పేర్కొన్నారు 120 దేశాల యువతులు అందాలు ఆరబోసి ఆలరించితే ప్రపంచ ప్రజలతోపాటు తెలంగాణ ప్రజలు ముద్దుల తరించాలంటున్నారు మహిళల భద్రత గురించి నిరుద్యోగ యువత గురించి ఉపాధి కల్పన చేయలేని పాలకులు అందాల పోటీలకు 200 కోట్లు కేటాయించడం వారి భూస్వామ్య మనస్తత్వానికి నిదర్శనం అన్నారు అంతర్ సౌందర్యాన్ని గుర్తించలేని బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారి మనస్తత్వం కలిగిన వారే భవ్యా సౌందర్యాన్ని వీక్షించడం కిరీటాలకు ఎంపిక చేయడం వ్యాపార వర్గాల వస్తువుల్ని వ్యాపారాలని పెంచుకోవడం కొరకే తప్ప మరొకటి కాదన్నారు బహుళ జాతి కంపెనీల నియంత్రణ ఆదేశాల మేరకే కిరీటాల ఎంపిక జరగడం విచారకరమన్నారు తినడానికి తిండి లేక రోగం వస్తే వైద్యం చేయించుకోలేక ప్రసవ సౌకర్యాలు లేక అణగారిన వర్గాలకు చెందిన మహిళలు జబ్బుల పాలవుతుంటే తింటే అరగని వాళ్లు కొందరు సౌందర్యాత్మక హింసకు బలవుతున్నారు స్త్రీల అందాలకు మేధస్సు కొలమానాలు కొలతలు సృష్టించి సౌందర్యాత్మక ప్రపంచంలో ఆమెను బందీని చేస్తున్నారు ప్రపంచ మార్కెట్ను సామ్రాజ్యవాదం కారు చౌకగా దోచుకోవడానికి ప్రకటనలతో కూడిన ప్రచారాన్ని సౌకర్యాన్ని కల్పిస్తున్నారని ధ్వజమెత్తరు. స్త్రీని అమ్మకపు వస్తువుగా చూచే సామ్రాజ్యవాద విష సంస్కృతి నశించాలని అందుకు మహిళా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామన్నారు అందాల పోటీలను అడ్డుకొంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో %అటఅ%% రాష్ట్ర సహాయ కార్యదర్శి %ఎం% ఫైమీద రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రొయ్యల గిరిజ, ఉజ్జిని హైమావతి, దేవమ్మ, లావణ్య, బాలమణి, లక్ష్మి, లావణ్య డప్పు కళాకారులూ పాల్గొన్నారు.

# యుద్ధమే వస్తే మైనార్టీలం ముందు ఉంటాం

**అందోల్ మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండి ఖలీల్**



అందోల్ ,అమాయకులైన పర్యాటకులపై క్రూరంగా చంపిన ఉగ్రవాదులను.. కఠినంగా శిక్షించాలని మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ఆందోల్ మండల మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి ఖలీల్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారతదేశ సైనికులను ఎదుర్కొనలేక పిరికిపందల్లా. జమ్ము కాశ్మీర్ లోని పహాల్గం ప్రాంతంలో పర్యాటకులను హతమార్చడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఈ దాడిని మైనార్టీల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కులమతాలు వేరైనా అందరం భారతీయులమని దేశం కోసం పాకిస్తాన్ తో యుద్ధమే వస్తే మైనార్టీలు ముందుండి ప్రాణాలు సైతం ఇచ్చేందుకు సిద్ధమన్నారు. దేశానికి నష్టం చేసే పని ఎవరు చేసినా ఊరుకునేది లేదని దేశభద్రతే భారత పౌరుడిగా బాధ్యత ఉండాలన్నారు. భారత దేశంలో ఉంటూ పాకిస్తాన్ కు సపోర్ట్ చేసే వారు ఎవరైనా సరే ఎంతటి వారైనా ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాదులు అమాయక ప్రజలను చంపడం అమానుషమని కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్న మైనార్టీల లు కట్టుబడి ఉంటారని, ఉగ్రవాదాన్ని తుద ముట్టించాలని పేర్కొన్నారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పి భారత దేశ సత్తా చాటాలని తెలిపారు. ఫోటో ఫైల్ 1.అందోల్ మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండి ఖలీల్

# రైతులకు అత్యంత ప్రతిష్టాత్మకమైనది భూభారతి చట్టం - జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**-లిభూభారతి చట్టంతో అధికారాల వికేంద్రీకరణలి**
**-లిపారదర్శకత, జవాబుదరితనమే భూ భారతి చట్ట%శీ% ముఖ్య ఉద్దేశంలి**
**-సంగారెడ్డి జిల్లా,రామచంద్రాపురం**



భూ భారతి ( భూమి హక్కుల చట్టం– 2025) ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. పటాన్ చేరు మండలం కేంద్రంలోని అంబేద్కర్ ఫంక్షన్ హాల్, రామచంద్రాపురం లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్, అమీన్పూర్ మండలం సంబంధించి బాలాజీ కన్వెన్షన్ హాల్లో భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలెక్టర్ పాల్గొన్నారు. పఠాన్ చెరువు అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భూభారతి– నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూభారతి చట్టంతో అధికారుల వికేంద్రీకరణ జరిగిందని, పారదర్శకత జవాబుదారితనమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. భూసమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం – 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరాలన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చరాని ,భూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం భూ భారతి చట్టంతోపాటు, నియమ నిబంధనలు ఒకేసారి తయారు చేసిందని, రికార్డుల నిర్వహణ, సవరణ, రిజిస్ట్రేషన్ ,మ్యుటేషన్, సాదా బైనామ ,పౌతి,వంటి అంశాలను కలెక్టర్ వివరించారు . ధరణిలోని సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన భూ భారతి చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు. ప్రజలందరికీ ఉచిత న్యాయ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంతకు ముందు ఉన్న చట్టం లో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఆర్డీవో రవీందర్ రెడ్డి, పటాన్చెరు, అమీన్పూర్, రామచంద్రపురం మండలాల తాసిల్దారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, రైతులు రైతు సంఘ నాయకులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# ఈద్ మిలాప్ - వక్ఫ్ సవరణ చట్టం 2025 పై ఐక్య బహిరంగ సభ




మధిర ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) మధిర షాది ఖానా నందు శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ కేంద్ర కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్, ఉపాధ్యక్షులు జనాబ్ షేక్ హుస్సేన్ సాహెబ్, ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ హుస్సేన్ సాహెబ్, మహమ్మద్ గౌసిద్దీన్ మాట్లాడుతూ ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో, రాష్ట్రంలోని ముస్లిం సమాజ ఐక్యతను బలోపేతం చేయడం, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం ప్రజా చైతన్యాన్ని పెంపొందించడం, మరియు మత సామరస్యాన్ని మరింత పరిరక్షించడం లక్ష్యంగా, ప్రత్యేకమైన ఈద్ మిలాప్ – వక్ఫ్ పరి రక్షణ ఐక్య బహిరంగ సభ నిర్వహించబడుతోంది. ఈ బహిరంగ సభ మధిర లోని వ్యవసాయ మార్కెట్ యాడ్ నందు ఈనెల 30న ఉదయం 9 గంటలకు నిర్వహించబడుతుంది. సభకు హాజరయ్యే వారు ఇబ్బంది పడకుండా ప్రత్యేక ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు మల్లు భట్టి విక్రమార్క, ఉపముఖ్య మంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మాత్యులు, కూనంనేని సాంబశివరావు, శాసనసభ్యులు కొత్తగూడెం నియోజకవర్గం, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కె. తారక రామారావు, పువ్వాడ అజయ్ కుమార్ మాజీ మంత్రివర్యులు, డాక్టర్ రామ్ పునియాని , భారతీయ రచయిత సామాజిక కార్యకర్త మరియు ప్రముఖ వక్త, హజ్రత్ మౌలానా ఉమారైన్ మెహఫూజ్ రెహమాన్ సాహెబ్, సెక్రటరీ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డు, మరియు మౌలానా డాక్టర్ హఫీజుర్ రెహమాన్ సాహెబ్, వ్యవస్థాపకులు సూఫీ శాంతి స్థాపన, ఢిల్లీ వారు హాజరవుతున్నారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయుటకు ముస్లిం సోదరులు, లౌకికవాదులు, అభ్యుదయవాదులు, సామాజిక కార్యకర్తలు, అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాము. ఈ కార్యక్రమంలోముస్లిం అయితే సంఘం మండల అధ్యక్షుడు షేక్ గాలిబ్ , జనరల్ సెక్రెటరీ జనరల్ సెక్రెటరీ సైదులు, కోశాధికారి షేక్ జాకీర్ హుస్సేన్, సభ్యులు హైదర్ పాల్గొన్నారు.

# పహల్గామ్ ఘటనపై వీరశైవ లింగాయత్ సమాజం బీరంగూడ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ %-% పాకిస్తాన్ చర్యల ఖండన



సంగారెడ్డి జిల్లా, బీరంగూడ జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ ప్రాంతంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల కు గౌరవంగా బీరంగూడ బసవేశ్వర సర్కిల్లో కాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వీరశైవ లింగాయత సమాజం బీరంగూడ శాఖ నిర్వహించగా, సమాజ సభ్యులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు కాండిళ్లు వెలిగించి మౌనం పాటించారు. ఉగ్రవాద దాడులను ఖండిస్తూ మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. ఈ దాడికి పాకిస్తానే కారణమని పేర్కొంటూ, వీరశైవ లింగాయత సమాజం పాకిస్తాన్ చర్యలను తీవ్రంగా ఖండించింది. ఇటువంటి హింసాత్మక చర్యలు మానుకోవాలని హెచ్చరించింది. అమాయకుల ప్రాణాలు బలిగొనేలా చేసే చర్యలు ప్రపంచ శాంతిని భంగం చేసేవని సమాజ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం సామరస్య, శాంతి, దేశభక్తి అనే సందేశాలతో ముగిసింది. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు బసవరాజు గారు, ప్రధాన కార్యదర్శి సంతోష్ గారు, నీలకంఠప్ప గారు, రాజేశ్వర్ గారు, నాగరాజు గారు మరియు అధిక సంఖ్యలో దేశభక్తులు పాల్గొన్నారు

# పింగిలి కళాశాలలో పహెల్గాం మృతులకు ఆశ్రు నివాళి!

**- ప్రొఫెసర్ బి చంద్రమౌళి**



హనుమకొండ, ఏప్రిల్ 26(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) హనుమకొండ లో పహెల్గామ్ లో ఉగ్రవాద దాడిలో మరణించిన భారత పర్యాటకులకు ఆశ్రునివావాళి అర్పించారు. కొవ్వొత్తులు వెలిగించి సంతాపం ప్రకటించారు. నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కళాశాల ఎన్ సి సి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ ఇటీవల కాశ్మీర్ లోని పాహెల్ గాం లో అమాయకులైన 28 మంది భారత పర్యాటకులను ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా హతమార్చడం హేయమైన చర్య అని ,అత్యంత పాశవిక మైందని దీనిని ముక్తకరంతో ఖండిస్తూ మృతులకు నివాళి అర్పిస్తున్నామనీ, మృతుల కుటుంబాలకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నామనీ అన్నారు. ఈ సంఘటనను ఖండిస్తూ కళాశాల అధ్యాపకులు రేణుక,రత్నమాల, ఎన్ సి సి క్యాడెట్లు దీక్షిత, వెంకటలక్ష్మి,కృష్ణవేణి ఈ పాశవికమైన చర్యను ఖండిస్తూ ,నిరసన వ్యక్తం చేస్తూమాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి.సుహాసిని,ఎన్ సి సి కేర్ టేకర్ డా. బి.సువర్ణ , ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ డా.సురేశ్ బాబు, అధ్యాపకులు సుజాత, మధు, ప్రవీన్ కుమార్,రాజేశ్వరి,సునీత,రాంరెడ్డి,రమేష్,బోధన, బోధనేతర సిబ్బంది,ఎన్ సి సి కాడెట్లు,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

# మర్డర్ కేసును చేదించిన పోలీసులు




(గద్వాల ఏప్రిల్ 26 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మధ్యలబండ గ్రామానికి చెందిన కురువ నర్సింలు అనే వ్యక్తిని తన సొంత భార్య అయినటువంటి శ్రీదేవి అలియాస్ పద్మ తన తల్లిగారి ఊరు అయినటువంటి కేటిదొడ్డి మండలం గంగణపల్లి గ్రామానికి చెందిన కుర్వ అంజలప్ప అనే వ్యక్తి తో అక్రమ సంబంధం పెట్టుకొని ఉండగా తన భర్త అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని, తన భర్తను చంపాలన్న ఉద్దేశ్యయముతో భర్తను చంపాలని ప్రియుడి పై ఒత్తిడి చెయ్యగా మరో ఇద్దరు నిందితులతో కలిసి డబ్బు ఆశ చూపి ప్రియురాలు భర్తను చంపించడం జరిగిందని విచారణలో తెలిసిందని డిఎస్పీ మొగలయ్య ప్రెస్ మీట్లో చెప్పడం జరిగింది. వీరిని రిమాండుకు తరలించడం జరిగిందని అన్నారు. ఈ కేసు విషయమై కేటిదొడ్డి ఎస్ ఐ బి శ్రీనివాసులు, సి ఐ, టంగుటూరి శ్రీనివాసులు, . కానిస్టేబుళ్ళు ను అభినందించారు. వీరికి ఇంత త్వరగా మర్డర్ కేసును చెందించిన వారికి ఎస్పీ రివార్డు లు అందజేస్తారాని అన్నారు

# వేసవి క్రీడా శిక్షణ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



బెల్లంపల్లి, ఎప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) సింగరేణి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిభిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం గోలేటి శ్రీ భీమన్న మైదానంలో వేసవి క్రీడా శిక్షణ శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. 25 రోజుల పాటు శిక్షణ శిబిరం ఉంటుందన్నారు. ఫుట్ బాల్ , వాలీ బాల్ , అథ్లెటిక్స్ ను విద్యార్థులు ఉత్సాహంగా సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐటియూసి బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ఎస్ ఓ టు జిఎం కె రాజమల్లు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఇంచార్జి పిఓ జే శంకర్ , ,సీనియర్ పర్సనల్ అధికారి డి ప్రశాంత్ , స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టికర్తలు శ్రామికులే

-శ్రామికుల హక్కులకోసం
-పోరాడేది సిఐటియు ఒక్కటే
-సిఐటియు నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య




ఏప్రిల్ 26 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): సంపదసృష్టి కర్తలు శ్రామికులేనని,శ్రామికుల హక్కులకోసం నిబద్ధతతోటి పోరాటంచేస్తుంది సిఐటియు మాత్రమేనని సిఐటియు మాజినాయకులు అశ్వారావుపేట మాజి సర్పంచ్ కొక్కెరపాటి పుల్లయ్య,సిఐటియుజిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి అన్నారు.సిఐటియు జిల్లా క్లాసులు దమ్మపేటలో శనివారం ప్రారంభమయ్యాయి.క్లాసులను ప్రారంభించిన నాయకులు మాట్లాడారు.సంపదసృష్టికర్తలైన శ్రామి కు లను విస్మరించి కేంద్రప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తుందని అన్నారు.

దేశఅభివృద్ధికి కీలకమైన వ్యవసాయ,పారిశ్రామిక ,సేవారంగాలను పూర్తిగా ధ్వంసం చేస్తుందని విమర్శించారు.దేశసంపదను కొద్దిమంది సంపన్నులకు దోచిపెడుతున్న ప్రభుత్వ విధానాలపై రైతులు,కార్మికులు వ్యవసాయ కార్మికులు ఐక్యంగాపోరాటంచేయాలని పిలుపునిచ్చారు.స్కీమ్ వర్కర్లకు కనీసవేతాలను అమలుచేయాలని డిమాండ్ చేశారు.తక్కువ వేతనాలు ఇచ్చి తీవ్రమైన శ్రమ దోపిడిని ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయని విమర్శించారు.కార్మిక చట్టాలను నీరుగార్చి దోపిడిని తీవ్రతరంచేసే విధానాలవల్ల దేశప్రగతి బలహీన పడుతుందనిఅన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజలు,కార్మికుల సమస్యలను మరుగున పెడుతుందని అన్నారు.ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ ద్వార దేశ ఆర్థిక వ్యవస్థను కేంద్ర బిజెపి ప్రభుత్వం బలహీనపరుస్తుందని అన్నారు.ప్రైవేటికరణవిధానాలు రిజర్వేషన్లకు గొడ్డలిపెట్టు లాంటిదని అన్నారు.సామాజికన్యాయం అమలుజరగాలి అన్నా,అసమానతలు తొలగిపోవాలన్నా ప్రభుత్వరంగం బలంగా వుండాలన్నారు.భారతరాజ్యాంగాన్ని నీరుగార్చి ప్రజాస్వామ్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు.క్లాసుల ప్రారంభంకార్యక్రమానికి సిఐటియు అశ్వారావు పేట నియెజకవర్గం కన్వీనర్ పిట్టల అర్జున్ అధ్యక్షత వహించారు.రెండు రోజులక్లాసులకు సిఐటియు జిల్లా కోశాధికారి జి.పద్మ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీను,దమ్మపేట కన్వనర్లు చెన్నకేశవులు, నిమ్మల మధు, నరసింహారావు సూరమ్మ, కృష్ణవేణి, భారతి యామిని తదితరులు పాల్గొన్నారు.

# శనేశ్వర స్వామికి శాస్త్రోక్తంగా తిల,తైలా అభిషేక పూజలు....

**పరమశివునికి రుద్రాభిషేకలు,అర్చనపూజలు**
**వైభవంగా అమావాస్య ముందు శని త్రయోదశి ప్రత్యేక పూజలు**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి) జిల్లాలోని బిజినెపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీ విశ్వవాసు సంవత్సరం చైత్రమాసం శని త్రయోదశి శనివారం నాడు శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి,నవమి,త్రయోదశి చతుర్దశి,అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించి అభిషేకించిన విశేష పుణ్యఫలతం దక్కుతుందని అన్నారు.ఈ మాసం శనేశ్వర స్వామిని పూజించిన ఆరాధించిన విశేష పలితం ఉంటున్నది అన్నారు.మీన రాశి నుండి మేష రాశి వరకు గల వారికి జన్మరీత్యా గోచార రీత్యా ఉన్న సంచారంలో శని గ్రహదోష పరిహార నిమిత్తం శనీశ్వర స్వామికి శక్తి కొలది తిలతైల అభిషేక పూజలు,అష్టోత్తర పూజలు,స్వామివారిని దర్శించుకోవడం, ఆరాధించడం,నామం జపించడం విశేష ఫలితం ఉంటుందని అన్నారు. అనంతరం గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక రుద్రాభిషేకపూజలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారుభక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.గణపతి,నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనిత్రయోదశి ఉన్నందున వడ్డేమాన్ ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు భక్తులకు ఏర్పాటు చేశారు. స్వామివారిని దర్శించిన భక్తులందరికీ అల్పాహారంతోపాటు అన్నప్రసాద వితరణ చేశారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకర్,పుల్లయ్య,వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హజ్ యాత్రలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించాలి

-వచ్చేఏడాది నాటికి హజ్ హౌస్ నిర్మిస్తాం
-సెక్యులర్ భావం కలిగిన పార్టీ కాంగ్రెస్
ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోదర్ రెడ్డి





నాగర్ కర్నూల్ ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి) పవిత్ర హజ్ యాత్రకు జిల్లా నుంచి వెళ్తున్న భక్తులు దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాతో ప్రార్థించాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోదర్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్ అధ్యక్షతన హజ్ యాత్రకు వెళ్లే భక్తులకు టీకాలు, శిక్షణ శిబిరాన్ని శనివారం స్థానిక రూబీ గార్డెన్ లో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర హజ్ యాత్రకు క్షేమంగా వెళ్లి రావాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెక్యులర్ ప్రభుత్వం అన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసే భావం కలిగిందన్నారు. పవిత్ర హజ్ యాత్రలో నిష్టతో పాల్గొనాలని ఆయన కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో హజ్ యాత్రికుల సౌకర్యార్థం వచ్చే ఏడాది నాటికి హజ్ సొసైటీ భవనాన్ని నిర్మిస్తామని అన్నారు. ఇప్పటికే ప్రపోజల్స్ పంపడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్ రెడ్డి హాజరు కావలసి ఉండగా హైదరాబాద్ లో రాహుల్ గాంధీ పర్యటన ఉండడంతో రాలేదని అన్నారు. ఎమ్మెల్యే సారధ్యంలో హజ్ హౌస్ నిర్మాణాన్ని చేపడతామని ఆయన అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే వారు కచ్చితంగా టీకాలు వేసుకోవాలి అన్నారు. టీకాలు తీసుకోవడం వల్ల జరిగే లాభాలు ఆవశ్యకత ఆరోగ్య సమస్యల సమస్యలపై వివరించారు. ఆధ్యాత్మిక గురువులు హజ్ యాత్ర కు శిక్షణను అందించారు.హజ్ యాత్ర లో చేపట్టాల్సిన నియమ న స్టలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ వెంకట దాస్, ముస్లిం మత పెద్దలు, హజ్ సొసైటీ సభ్యులు, ముస్లిం సంఘాల బాధ్యులు మహ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ సాదిఖ్ పాషా, షేఖ్ యాకూబ్ బావాజీర్, జామా మస్జిద్ ఇమామ్ అబ్దుల్ హక్, పీ,అబ్దుల్లా ఖాన్, హాఫీజ్ మహబూబ్ అలీ, షంషీర్ ఖాన్, ఫయాజ్ ఖాన్, మహమ్మద్ మసూద్, మహమ్మద్ యూసుఫ్ గిలిమీ,మౌలాపీరా,సలీం, మహమ్మద్ ఎజాస్, షేక్ నూరుల్ హక్,మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రూబీ గార్డెన్ అధినేత మహమ్మద్ ముస్తాక్ అహ్మద్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవినాయక్, డాక్టర్ వాణి, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ అక్బర్ నూరాని, డాక్టర్ నవీన్, డాక్టర్ నీరజ్ కుమార్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ మహమ్మద్ ఫసి,హజ్ ఇన్స్పెక్టర్ మహబూబ్ పాషా, మాజీ ఎంపీపీ కోటయ్య యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు లతోపాటు ముస్లిం సంఘాల బాధ్యులు హజ్ యాత్రికులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన ఎస్పీ



నారాయణపేట టౌన్ ఏప్రిల్26 (వుదయం ప్రతినిధి) నారాయణపేటకు నూతన జిల్లా జడ్జ్ గా వచ్చిన బోయ శ్రీనివాసులుని ఎస్పీ యోగేష్ గౌతమ్, డీఎస్పీ ఎన్ లింగయ్య లు శనివారం కోర్టు కార్యాలయం లో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు కేలండర్ నెంబర్, కేసు ట్రయల్స్ లోక్ అదాలత్ నిర్వహణ, కేసులలో నేరస్తులకు శిక్షల అమలు తదితర అంశాల గురించి చర్చించారు. కోర్టు అధికారులు పోలీసులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసుల పరిష్కారం చూపాలని జడ్జ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం.



ఖానాపూర్, ఏప్రిల్ 26(వుదయం విలేఖరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలం, గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశాలు పెంపొందించే లక్ష్యంతో ఎస్బిఐ బ్యాంకు సౌజన్యంతో గ్రామ స్వరాజ్య సంస్థ అధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎంఎస్ అకౌంటెంట్ సంధ్య ప్రారంభించారు.శుక్రవారం రోజున జన్నారం పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో జిల్లా కో ఆర్డినేటర్ సంధ్యారాణి ఆదేశాలతో ఈ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారని శిక్షకురాలు రామోజీ దేవి శ్రీ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో నెలకు ఒక గ్రామాన్ని ఎంచుకుని ముప్పై మంది మహిళలను ఒక బ్యాచ్ గా ఏర్పాటుచేసి నెల రోజులు పాటు మహిళా సంఘాల ద్వారా ఉచిత ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో, ఏ.పి.ఎం. బుచ్చన్న. ఎం. ఎస్. సి. సి సునీత. జన్నారం డివిజన్ కు చెందిన మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ, పట్టుదల, క్రమశిక్షణ విజయానికి నాంది: ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.




పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 26 (వుదయం) ప్రతినిధి కాల్వ శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేద వ్యాస హై స్కూల్ 15వ వార్షికోత్సవం "వేద వ్యాసంబరం" కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రమ, పట్టుదల, క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగిస్తే ఖచ్చితంగా విజయాన్ని సాధిస్తారని తెలిపారు. శ్రీరాంపూర్ మండలం నుండి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల యాజమాన్యానికి 15 ఏళ్లుగా సహకరిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. నిజాయితీగా శ్రమించే వారికి సరైన తోడ్పాటు అందిస్తే వారు చరిత్ర సృష్టించగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి, ప్రపంచస్థాయి విద్యను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. దీనికై తల్లిదండ్రుల సహకారం అత్యవసరమని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావును శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షక కిట్ దోహదం..

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



నకిరేకల్ ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి ):గౌడ కార్మికులు ప్రమాదాల భారీన పడకుండా కాటమయ్య రక్షక కవచం కిట్ ఉపయోగపడుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, శనివారం నాడు నకిరేకల్ పట్టణంలోని శకుంతల పంక్షన్ హల్ లో నిర్వహించిన నియోజకవర్గ పరిధిలోని 500 గౌడ సోదరులకు కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో పాక్స్ చైర్మన్ వెంకటేశ్వరరావు, ఎక్సయిజ్ సి ఐ మల్లయ్య, కౌన్సిలర్లు , నాయకులు గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైబిఆర్ జన్మదిన వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి,, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**



వెల్దండ ఏప్రిల్ 26 (వు దయం ప్రతినిధి) కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు చరవాణి ద్వారా భూపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మండల కేంద్రంలో వైబిఆర్ యువసేన, కాంగ్రెస్ పార్టీ, ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘాల ఆధ్వర్యంలో భూపతిరెడ్డి నివాసంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ సంజీవ యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో భూపతి రెడ్డికి శాలువాలు, గజమాల వేసి కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ సర్పంచ్ ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు వేడుకల్లో వై వి ఆర్ యువసేన అధ్యక్షులు ఏ న్నం శ్రీనివాస్ రెడ్డి, . శశి పాల్ రెడ్డి, అలీ రషీద్,, చంద్రశేఖర్, నారాయణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మిర్యాల రాజయ్య, పూరి శివ, కుమారస్వామి, ఆలంపల్లి కృష్ణ, బాలస్వామి, రాఘవేందర్, సంతు, అనిల్, కిరణ్ తోపాటు పలువురు పాల్గొన్నారు

# ప్రతి రైతు భూభారతి చట్టం పై అవగాహన పెంచుకోవాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్**



నారాయణపేట టౌన్ ఏప్రిల్26 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని ప్రతీ రైతు భూ భారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని, అప్పుడే భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు వారి భూములపై అన్ని రకాల హక్కులు కల్పించబడతాయని ఆమె చెప్పారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా శనివారం జిల్లాలోని కొత్తపల్లి,గుండుమాల్ మండల కేంద్రాలలో రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి జనవరిలో రూపొందించగా, ఈ నెల 14 న సీఎం రేవంత్ రెడ్డి చట్టాన్ని అమలులోకి తెచ్చారని, కేవలం మూడు నెలల లోపే రూల్స్ ను కూడా తీసుకువచ్చారని ఆమె తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు జిల్లా లోని ప్రతి మండల కేంద్రంలో కొత్త చట్టం పై రైతులకు అవగాహన కల్పించేందుకు గత పది రోజులుగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో సదస్సులను ఏర్పాటుచేసి కొత్త చట్టం గురించి రైతులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారికి భూధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరణిలో అధికారులకు అధికారాలను తొలగించడం వల్ల భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రైతులు, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూ భారతిలో అలాంటి అవసరం లేదని తెలిపారు. కింది స్థాయి అధికారుల వద్ద పొరపాట్లు జరిగితే లేదా పని కాకపోయినా పై స్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం కొత్త చట్టం లో ఉందన్నారు. ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతి చట్టంలో ఉన్నాయన్నారు .చట్టంలో మోకపై ఉన్న రైతులకు హక్కు ఉండాలన్నదే భూ భారతి చట్టం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఆయా సదస్సులలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, కోస్గి సింగిల్ వెంట్ అధ్యక్షులు భీమ్ రెడ్డి, కొత్తపల్లి, గుండుమల్ తహసిల్దారులు జయరాములు, భాస్కర స్వామి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఏవో రేష్మా రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేయడానికే కేసీఆర్ ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు.

-పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఏం చేశారు.
-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పత్రికా,మీడియా మిత్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఏం చేసారో చెప్పి రేపు ఎలుకతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ సభను జరుపుకోవాలని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ నిర్వహించేది రజతోత్సవ సభ కాదు అనైతిక సభ అని, కే సి ఆర్ చరిత్ర అబద్ధాల చరిత్ర అని అన్నారు. సోనియమ్మ కాళ్లు మొక్కి,తెలంగాణ కాంగ్రెస్ వల్లే వచ్చిందని నాడు ప్రజలకు చెప్పింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మిగులు బడ్జెట్ తో ఉన్న ధనిక రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.తప్పుడు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజమని అన్నారు.ఏ కాస్త రాజకీయ నైతికత ఉంటే టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను రాజీనామా చేయించి, ఎన్నికలకు రావాలని కెసిఆర్ కు సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్ర కల సహకారం చేసింది కాంగ్రెస్ పార్టీ, తల్లి సోనియమ్మా అని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు ఆత్మహత్యల కు నెంబర్ వన్ గా ఉందని నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ.. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500రూ బోనస్, సకాలంలో వడ్ల కొనుగోలు చేస్తున్నామని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వయాంలో వర్షాలు వచ్చినా.. వరదలు వచ్చినా కనీసం ప్రజలను పరామర్శించలేదు అని ఫామ్ హౌస్ దాటలేదని, అధికారంలో ఉన్ననాడు సచివాలయానికి రాలేదు ప్రతిపక్ష నేతగా ఏడాది నుంచి అసెంబ్లీకి రాలేదు,ప్రజల్లోకి రాలేదు.. కేసీఆర్ జీవితమంతా ఫామ్ హౌసే అని,నేడు ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వస్తున్నారని అన్నారు. కెసిఆర్ ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడం, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, జీవితాలతో కెసిఆర్ ఆడుకుంటున్నాడని అన్నారు. ప్రతిపక్ష పార్టీ రాజకీయాలు నిజాయితీతో చేస్తూ,ప్రభుత్వం తప్పులు చేస్తే సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రభుత్వాలపై విమర్శలు చేయడం సరికాదన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అంచలవారిగా ప్రాధన్యత క్రమంలో అమలు చేస్తామని, గురుకుల పాఠశాల విద్యార్థులకు 40 డైట్ చార్జెస్, ఇందిరమ్మ ఇల్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డ్స్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, సన్నబియ్యం పంపిణీ తదితర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.

# మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు.!

-చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరీక్ష పండ్ల అశోక్



మహబూబాబాద్, ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి ) 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే వారి తల్లిదండ్రులు సెక్షన్ 199 %ా% మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారము శిక్షార్హులని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరీక్ష పండ్ల అశోక్ పేర్కొన్నారు. శనివారం నాడు కురవి నుండి ఖమ్మం వెళ్లే దారిలో గురుకులం వద్ద పోలీసుల ఆధ్వర్యంలో 18 సంవత్సరాలలోపు పిల్లల బైకు వాహన చెకింగ్ కార్యక్రమంలో డాక్టర్ అశోక్ ,పోలీసులతో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాల లోపు విద్యార్థులు బైక్ నడపడాన్నీ గమనించి వారికి, మరియు తల్లిదండ్రులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి ఇంకొకసారి ఈ తప్పులు జరగకుండా వారిచే క్షమాపణ లెటరు తీసుకున్నారు. కౌమార దశలో ఉన్న విద్యార్థులు వెనుక అమ్మాయిలు కూర్చోవడంతో వారి వయసులో ఉండే అత్యంత ఉత్సాహంతో వాహనాలను నడుపుతూ తాత్కాలిక ఆనందాన్ని పొందుతు ప్రమాదాలకు గురవుతున్నారని, తద్వారా నిజమైన ఆరోగ్య సమస్యలు ఉన్న పేషంట్స్ వారికి సరైన సమయంలో సేవలు జరగడం లేదని పేర్కొన్నారూ. వీరికి వాహనాలు ఇవ్వడం వంద శాతం తల్లిదండ్రుల తప్పేనని, కావున తల్లిదండ్రులకు మాత్రమే శిక్షపడేలా చట్టాలు రూపొందించారని తెలిపారు. కావున ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో 18 సంవత్సరాల లోపు ఉన్న మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురివి పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ. వెంకన్న ,హెడ్ కానిస్టేబుల్ ఉపేందర్, కానిస్టేబుల్ లు వీరన్న, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# పనకబండ లో దొంగ స్వాములను పట్టుకుని దేహశుద్ధి చేసిన గ్రామస్తులు



యాదాద్రి భువనగిరి/ ఏప్రిల్ 26 వుదయం పతినిధి:- మోత్కూరు మండలంలోని పనకబండ గ్రామంలో దొంగ స్వాములు బోట్లు పెట్టి, గ్రామస్తుల నుండి వేల రూపాయలు గుంజిన ఘటన వెలుగు చూసింది. శనివారం ఈ బాగోతం బయటపడగా, గ్రామస్తులు అంతా ఏకమై, దొంగ స్వాములను పట్టుకుని దేహశుద్ధి చేసి, గ్రామ పంచాయతీ భవనంలో బంధించారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. గ్రామస్తులు, బాధితులు పైళ్ల సతీష్, మహాలక్ష్మి దంపతులు తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం స్టేషన్ ఘనపూర్ గ్రామానికి చెందిన, కళ్లెం విజయ్ గ్రామంలో సంచరిస్తూ తను ఆంజనేయస్వామి భక్తులమని చెప్పి, ప్రతి ఇంటికీ వెళ్లి కానుకలు అడుగుతూ మాయ మాటలతో అందిన కాడికి డబ్బులు వసూలు చేశారు. ప్రత్యేకంగా పైళ్లా సతీష్ ఇంటికి వెళ్లి పిల్లలేని వారు ఉన్నారా? అని అడిగి, వారి పరిస్థితిని ఆసరాగా చేసుకొని, కన్నె స్వాములతో పూజలు చేస్తే, పిల్లలు పుడతారు అంటూ బోట్లు పెట్టి డబ్బులు వసూలు చేశారు. కేవలం 500 రూపాయలు ఇచ్చినట్లుగా నాకు గుర్తుందని, బొట్టు పెట్టగానే నేను మత్తు లోకి వెళ్లిపోయానని, తర్వాత ఏమి జరిగింది నాకు ఏమి గుర్తు లేదని బాధితుడు సతీష్ తెలిపారు. ప్రత్యేక పూజలు చేయాలని శుక్రవారం బాధితునికి చెప్పడు. ప్రత్యేక పూజలు చేయడానికి బాధితుడికి తోటి 11,000 రూపాయలకు ఫోన్ ద్వారా బేరం కుదుర్చుకొని, శనివారం ఉదయం మరోసారి, తన ఇద్దరి తమ్ముళ్ళు ఐన, కళ్లెం జీవన్ లాల్, కళ్లెం కృష్ణ లతో కలసి, స్వాముల వేషాలతో కళ్లెం విజయ్ గ్రామానికి చేరుకున్నాడు. కానీ, ఈసారి గ్రామస్తులు అప్రమత్తమై వారి అనుమానాస్పద ప్రవర్తనను గమనించి ప్రశ్నించగా, వారు పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. గ్రామస్తులు ఎవరి దగ్గర నుండి ఎన్ని వసూలు చేశారు అని, నిలదీయడంతో సతీష్ దగ్గర నుండి 700 రూపాయలు ఫోన్‌పే ద్వారా, 1500 స్వయంగా, వసూలు చేశామని, ఇదే విధంగా గ్రామంలో పలుచోట్ల కానుకల పేరుతో 500,1000 రూపాయలు చొప్పున వసూళ్లకు పాల్పడినట్లు స్వయంగా స్వాములు ఒప్పుకున్నారు. బండారం బయటపడటంతో గ్రామస్తులు దొంగ స్వాములను పట్టుకొని దేహశుద్ధి చేసి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో బంధించారు. గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, ముగ్గురు దొంగ స్వాములను తమ అదుపులోకి తీసుకున్నారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

# ఆర్మీ జవాన్ గా ఎంపికైన రవి యాదవ్ కు ఘన సన్మానం



నారాయణపేట టౌన్ ఏప్రిల్26 (వుదయం ప్రతినిధి) నారాయణ పేట జిల్లా దామరగిద్ద మండలం బాపన్ పల్లి కి చెందిన రవి యాదవ్ ఆర్మీ జవాన్ గా ఎంపిక అయినందుకు ఆ గ్రామ టిడిపి నాయకులు ప్రజలు శనివారం ఘనంగా సన్మానించారు. శిక్షణ పొందడానికి బెంగళూరు వెళుతున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ తరపున ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పార్లమెంటు హడక్ కమిటీ సభ్యులు రాములు యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించి ఆర్మీ జవాన్ కు మిఠాయిలు పంచిపెట్టారు. ఈసందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ దేశ సేవకోసం తమ ప్రాణం సైతం లెక్క చేయకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఆర్మీ లో ఎంపికైనందుకు అభినందించారు. దేశ సేవ చేయడానికి పంపించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. దేశం రక్షించుకోవడానికి యువత ధైర్యంగా ముందుకు వచ్చి ఆర్మీ లో జాయిన్ అయి మనదేశంను మనం కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ హధక్ కమిటీ గోపాల్ యాదవ్, విరన్న ,తల్లి వెంకటమ్మ తండ్రి వేంకటప్ప, రఘు, వేంకటేశ్ ,వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మాజీ కౌన్సిలర్ పూర్ణాచారి..

**-పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా...**
**-తొమ్మిదవ వార్డ్ మాజీ కౌన్సిలర్.**



పరకాల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి ): పరకాల మున్సిపాలిటీ 9వ వార్డులో నిరు పేద కుటుంబానికి చెందిన గుమలాపురం సారయ్య అనారోగ్య సమస్యతో అకాల మరణం చెందాడు, అతడి కుటుంబానికి సహాయం చేయాలన్న సదుద్దేశంతో శనివారంరోజున స్థానిక 9 వ వార్డు మాజీ కౌన్సిలర్, బిజెపి ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి మృతుడి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పడకండి నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు మరియు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులు తొమ్మిదో వార్డ్ శ్రీనివాస్ కాలనీ వాసులు మాట్లాడుతూ.... బెజ్జంకి పూర్ణ చారి కాలనీవాసులకు కష్టసుఖాల్లో వెన్నంటే ఉంటూ కాలనీవాసుల సౌఖ్యం కోసం అనునిత్యం ఆరాటపడుతూ కాలనీవాసుల కష్టాల్లో నేనున్నానంటూ భరోసాను కల్పిస్తూ కాలనీలో మృతిచెందిన మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తూ పదవిలో ఉన్న లేకున్నా ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే ప్రజానాయకుడు మా పూర్ణాచారి అంటూ మృతుడి కుటుంబ సభ్యులు కాలనీవాసులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సారయ్య భార్య గుమలాపురం మరియమ్మ అతని కుమారులు వీరాస్వామి, రవితేజ, వారి కుటుంబ సభ్యులు, కదారి నాని, లక్ష్మి, ఈశ్వరమ్మ, రాజేశ్వరి, సీత మరియు వార్డు ప్రముఖులు, మార్తబిక్షపతి దార్నానారాయణదాసు దాసరి వెంకన్న, సంఘ నరేష్, బూర వెంకటేశ్వర్లు, వావిలాల రాజయ్య, సామల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ క్రియాశీలక సభ్యత్వం కార్డుల పంపిణీ



బెల్లంపల్లి, ఎప్రిల్26 (వుదయం ప్రతినిధి) నెన్నెల మండలంలో శనివారం తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత కార్డులను పార్లమెంట్ కో- కన్వీనర్ టి మణి రామ్ సింగ్ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కొరకు వంద రూపాయలతో సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ మెడికల్ సదుపాయం పిల్లలు చదువుకొనుటకు విద్యా అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు మహిళలకు 33% రిజర్వేషన్ సమైక్య ఆంధ్రాలో ఉన్నప్పుడు తెలంగాణలో హైటెక్ సిటీ స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్స్ పెట్టి ప్రపంచ దేశాలలో మన రాష్ట్రాల వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి సింగరేణిలో కూడా 35 నుంచి 40 వేల మందికి పరుగు పందేల ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీ రామారావు కె దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నెన్నెల మండల పార్టీ అధ్యక్షులు గణేష్ సింగ్, ఉపాధ్యక్షులు భూకాల శంకర్ ఎడ్ల కిష్టయ్య ముష్కె రవి పల్లె వెంకటి అంబర్ల రాములు వెంకటి పల్లె చిన్నయ్య మానేపల్లి వెంకటి ఎం లక్ష్మి సువర్ణ బాయ్ ఉషారాణి ఎం మల్లేష్ పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**-భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం ఎమ్మెల్యే రేవూరి.**
**-ధరణితో సాధ్యం కానీ భూ సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరించుకోవచ్చు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.**



పరకాల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి ):లిభూమి వివాదాలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా భూభారతి చట్టాన్ని రైతులకు చుట్టంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం దామెర మండల కేంద్రంలో ఏఎన్ఆర్ గార్డెన్స్ నందు ప్రజాపాలన ప్రగతి బాట భూభారతి చట్టం, భూ పోర్టల్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య , అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టం-విది విధానాలు వివరించారు.రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యేలా అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....లి భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు.గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాదిమంది ప్రజలు మేరకు రైతులు విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేసారని,తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. మార్పులు చేర్పులు గతంలో అవకాశం లేదని ప్రస్తుతం చట్టంలో రెవెన్యూ అధికారులు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలు పరిష్కారం లభిస్తుందన్నారు. పొరపాట్లకు తావు లేకుండా భూ భారతి చట్టం తీసుకువచ్చాం అన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయుడం జరిగిందన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన.

**అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మీతంగా తనిఖీ.**
**జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి.**



ఖానాపురం ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనలో జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి పాల్గొని పలు ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలను ప్రారంభించాలని లబ్ధిదారులకు కలెక్టరు తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అంగన్వాడి టీచర్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల చివరి వరకు ఇండ్ల పరిశీలన కార్యక్రమం పూర్తి అవుతుందని తెలుపుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 49 ఇండ్ల బేస్మెంట్ లెవల్ పూర్తయ్యాయని ఇట్టి లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి లక్ష రూపాయల వరకు లబ్ధిదారుల ఖాతాలో జమైనట్లు కలెక్టర్ తెలుపుతూ, ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఎంత తొందరగా ఇంటి నిర్మాణాలు ప్రారంభిస్తే అంత మంచిదని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడి గణపతి, డిబ్ల్యుఓ రాజమణి, తహసిల్దార్ కిరణ్ కుమార్, ఇన్చార్జి ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజా, రికార్డ్ అసి స్టెంట్లు ఐలేష్, గోవర్ధన్, రవి, స్వామి, సుధాకర్ జిపి అటెండర్ షఫీర్, లబ్ధిదారులు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడలో రైతుల ధర్నా




మరికల్ ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి)ధన్వాడ మండల కేంద్రంలోని శనివారం సింగల్ విండో కార్యాలయం దగ్గర గన్ని సంచుల కోసం రైతులు ఆందోళన చేశారు పంట పండించి చాలా రోజులైనా వరి ధాన్యం ఎండకు ఎండి చాలా రోజులైనా సంచులు లేక రైతులుఇబ్బందులు పడుతున్నారని ఆందోళన చేశారు అకాల వర్షాల వల్ల ఎండిన వరి ధాన్యము వర్షం వస్తే తడిస్తానని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే గన్ని బ్యాగులు ఇవ్వాలని సొసైటీ వాళ్లకు రైతులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం




మధిర ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మైలవరపు పుల్లారావు (లేటు), లక్ష్మీ సుజాత గార్ల కుమారుడు జోషిత్ పుట్టిన రోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో మధిర పట్టణంలోని ఆర్కె ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో లోని అనాధలకు అభాగ్యులకు అన్నదన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జోషిత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమని అన్నారు. మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి సేవా కార్యక్రమాలు చేసేలా స్ఫూర్తి నివ్వడం గొప్ప విషయమని మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు ఉపయోగపడాలని కోరారు. ప్రతి ఒక్కరూ వారి పుట్టినరోజులు, పెళ్లిరోజులు కార్యక్రమాలకు అన్నదాన కార్యక్రమాలు చేస్తూ లేని వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, చల్లా సత్యనారాయణ, వందనపు శ్రీనివాసరావు, కుంచం కృష్ణారావు, వంగ వేటి రాజశేఖర్, ఎస్కే ఖాదర్ ఆర్టీసీ రిటైర్డ్, దాచేపల్లి రాము,చలువాది కృష్ణమూర్తి (ఆర్టీసీ రిటైర్డ్),ఓట్టే సైదులు, గాలి ప్రసాద్,జల్లా రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అభివృద్ధి కుటుంబ అభివృద్ధి వాసంశెట్టి సత్యం

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా**



ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తే కుటుంబమంతా ఆర్థిక అభివృద్ధి సాధించినట్లేనని వాసంశెట్టి సత్యం అన్నారు శనివారం కాజులూరు మండలంలో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాస్ తండ్రి శనివారం కాజులూరు మండలం గొల్లపాలెంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను మంత్రి సుభాష్ తండ్రి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించి మహిళలలో నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ వెల్ఫేర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. మహిళలకు 3 నెలలపాటు (90 రోజులు )కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులు బ్యాచుల వారీగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు, మళ్ళీ మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక శిక్షణ ఇచ్చే వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజు తప్పకుండా హాజరైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. శిక్షణ కేంద్రానికి హాజరయ్యే మహిళలకు ప్రతిరోజు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం జరుగుతుందని, కనీసం 75 శాతం హాజరు కలిగిన మహిళలకు శిక్షణ చివరి రోజున కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. అవసరమైతే జిల్లావ్యాప్తంగా ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి బట్టలు కుట్టడానికి ఆర్డర్లు శిక్షణ పొందిన మహిళలకు వచ్చేలా మంత్రి సుభాష్ చర్యలు తీసుకుంటారన్నారు. రానున్న రోజుల్లో బ్యూటీ పార్లర్, ఎంబ్రాయిడరీ కోర్సుల కూడా ఉచితంగా నేర్పిస్తామన్నారు. ప్రకృతి వ్యవసాయంలో కూడా మహిళలకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడానికి ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఏడాదికి సుమారు 1,75,000 మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మహిళలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంబాబు, గ్రామ సర్పంచ్ మౌనిక, కూటమి నాయకులు, అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. తొలుత జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# మరికల్లో వ్యవసాయ కార్మికుల సంఘం ర్యాలీ ఎరుపెక్కిన ఎర్ర జెండా



మరికల్ మండలంలో శనివారం ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి )వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎరుపెక్కిన ఎర్రజెండా ర్యాలీ ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు సరియన వేతనాలు చెల్లించాలని ఎంతో కష్టపడ్డా కార్మికులకు కనీస వేతనాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని కార్మికుల సంఘం సమస్యలు వెంటనే పరిష్కరించాలని మరియు ఉపాధి కూలీలు కనీసం వేతనం రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఉపాధి కూలీలు ఎండలో ఎండుతూ వాళ్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు 200 రోజులు కూలీలకు పని కల్పించాలని ఆయన ప్రభుత్వాలని డిమాండ్ చేశారు మూడు నెలలు దాటిన డబ్బులు రాక కూలీలకు ఇబ్బంది గురవుతున్నారని వెంటనే డబ్బులు కూలీలకు చెల్లించాలని ఆయన అన్నారు పేదలు సాగు చేసుకున్న భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని పట్టాలు లేక రైతుబంధు రైతు బీమా వాళ్లకు వర్తింప చేయడం లేదని ఆయన అన్నారు నారాయణపేట జిల్లాలో 185 ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు పేదలకు పట్టాలు ఇచ్చేవరకు పోరాటం సాగుతుందని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు వెంటనే దున్నే రైతులకు పట్టాలు ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి జి వెంకట్ సిపిఎం జిల్లా నాయకులు వెంకట్రాంరెడ్ ఐ టి యు జిల్లా నాయకులు గోపాల్ తో పాటు వివిధ సిపిఐ సిపిఎం పార్టీల నుండి మరియు రైతులు మహిళలుకార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# 13రి వ మేడే వార్షికోత్సవాలను జయప్రదం చేయండిలి

**-గ్రామ గ్రామాన కార్మికులు కర్షకులు మేడే జెండాలను ఎగురవేయండి.**
**-గుగ్గిళ్ళ వెంకన్న,ఐ ఎఫ్ టి యు అనుబంధ ఆదర్శ గ్రామపంచాయతీ వర్కర్స్, ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు**




కొత్తగూడ ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి ):139 వ మేడే వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు అనుబంధ ఆదర్శ గ్రామపంచాయతీ వర్కర్స్, ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ల వెంకన్న పిలుపు నీచ్చారు. శనివారం స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు మండల ముఖ్య కార్యకర్తలు సమావేశం కల్తీ రమణయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ వెంకన్న ఐఎఫ్టియు అనుబంధ తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ ఉద్యోగ, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధాని గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత కార్మిక వర్గాన్ని కట్టుబా నిసలుగా మార్చే లక్ష్యంతో నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చార ని,ప్రభుత్వరంగ పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు తెగనమ్మి వేస్తున్నారని, అదానీ, అంబానీలకు అమ్మకానికి పెట్టారని,దేశ ప్రజల సొత్తు అయిన వనరులను సంపదలను 5 ఏండ్లు అధికారంలో ఉండే బిజెపి ఆర్ఎస్ఎస్ లు దేశ ప్రయోజనాలకు కాకుండా ఒకరిద్దరు మోడీషా బినామీదా రులకు కట్టబెట్టేందుకు పూనుకుంటున్నారని కార్మిక వ్యతిరేక,ప్రజావ్యతిరేక,దేశ ద్రోహకర విధానాలను చేపట్టిన బిజెపి ఆర్ఎస్ఎస్ లకు వ్యతిరేకంగా పోరాడాలని కార్మిక వర్గానికి 139 మేడే సందర్భంగా ఇఫ్ట్ జాతీయ కమిటీ పిలుపు ఇచ్చిందని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను 26వేల రూపాయలు పెంచాలని, ఆటో, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,.ప్రపంచ కార్మిక పోరాట దినోత్సవను విజయవంతం చేయాలని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మేడే అమరులను స్మరించుకొని వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని కార్మిక హక్కుల రక్షణ కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు, ఇరుప శ్రీనివాస్,ఐలబోయిన నరేష్, రమణయ్య, సతీష్,సమ్మక్క, వెంకటమ్మ, రమ, తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ గ్రామంలో దొంగతనం.

ధర్మసాగర్ వుదయం ప్రతినిధి 2025 శనివారం 26 హనుమకొండ జిల్లా, తేదీ 23 /4 /2025 రోజున రాంపూర్ గజ్జలబండ ప్రాంతంలో నివసిస్తున్న బానోత్ శంకర్ అనే వ్యక్తి ఇంట్లో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు



చొరబడి బీరువా పగలగొట్టి అందులో ఉన్నటువంటి నాలుగు బంగారు కమ్మలు (ముప్పావుతులం), వెండి వస్తువులు దొంగిలించినారని దరఖాస్తు ఇవ్వగా, ఇట్టి దరఖాస్తు పై కేసు నమోదు చేసిన ధర్మసాగర్ పోలీసు వారు విచారణ ప్రారంభం చేసి, రెండు రోజుల్లోనే అట్టి దొంగతనంకి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను గుర్తించి, అట్టి వారిని పట్టుకుని విచారించగా వారు విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి, తమ ద్విచక్ర వాహనానికి టి ఆర్ నెంబర్ పెట్టుకొని, ఒంటరిగా ఉన్న ఇండ్ల లోకి చొరబడి దొంగతనాలు చేస్తున్నామని చెప్పినారు. ఇట్టి వ్యక్తులపై గతంలో కేయూసీ, సుబేదారి, మడికొండ పోలీస్ స్టేషన్లో పలు దొంగతనాల కేసులు కలవు. నిందితుల యొక్క పేర్లు 1.ధరావత్ గణేష్, తండ్రి వీరన్న ఎస్టి లంబాడి వృత్తి లారీ డ్రైవర్ మరియు మేస్త్రి పని నివాసం యాదవ నగర్ హనుమకొండ. 2. బానోతు విజయ్ తండ్రి రాములు, టి లంబాడ వృత్తి కారు డ్రైవర్ మరియు మేస్త్రి పని, నివాసం ఇందిరమ్మ క్వార్టర్స్ కడిపికొండ హనుమకొండ.



# బిజినెస్




## యూజర్లకు గూగుల్ కీలక హెచ్చరిక..!




ఇటీవల కాలంలో జీమెయిల్ వినియోగించిన వారంటూ ఎవరూ ఉండటం లేదు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఇలా అన్ని రంగాల్లో ఉన్న వారూ జీమెయిల్ వాడటం అనివార్యం అవుతోంది. అయితే అలాంటి యూజర్లందరికీ ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ కీలకమైన హెచ్చరికను చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 1.8 బిలియన్ల మంది జీమెయిల్ వినియోగదారులందరూ చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. జీమెయిల్ ఖాతాలపై సైబర్ దాడులు జరిగే అవకాశాలున్నాయని వివరించింది.


జీమెయిల్ లోని కొన్ని సాంకేతిక లోపాలను క్యాష్ చేసుకున్న సైబర్ నెరగాళ్లు దాడులకు పాల్పడినట్లు తాము గుర్తించినట్లు పేర్కొంది. గూగుల్ ఫోన్ కాల్స్, ఫాలో అప్ ఈ-మెయిల్స్ మీరు గుర్తించలేని విధంగా వారు ఏఐ సాయంతో పంపిస్తున్నారని, వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిషింగ్ లింక్ లపై క్లిక్ చేయొద్దని హెచ్చరించింది. జీమెయిల్ పై సైబర్ దాడిని గుర్తించిన గూగుల్ వెంటనే సెక్యూరిటీ అప్ డేట్ ను రిలీజ్ చేసింది. వెంటనే జీమెయిల్ యూజర్లు తమ పాస్ వర్డ్ లను వాడటం మానేయాలని సూచించింది. పాస్ వర్డ్ ఛేంజ్ చేసుకోవాలని సూచించింది. కొన్ని ఆన్ లైన్ రిపోర్టుల ప్రకారం సైబర్ నేరగాళ్లు జీమెయిల్ అకౌంట్లను హ్యాక్ చేసి, పాస్ వర్డ్ లను, పాస్ వర్డ్ రికవరీ ఆప్షన్లను మార్చేస్తున్నారు. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ డేంజరస్ లింక్ లపై క్లిక్ చేయొద్దని గూగుల్ హెచ్చరించింది. అయితే ఒకవేళ మీ పాస్ వర్డ్ మారిపోయినా.. రికవరీ ఫోన్ నంబర్ లేదా.. రికవరీ ఈ-మెయిల్ ద్వారా దానిని సెట్ అప్ చేయొచ్చని సూచించింది. ఈ సైబర్ దాడి ముందుగా ఈ డెవలపర్ పై జరిగింది. తన అకౌంట్ కు లీగల్ నోటీసు జారీ అయ్యిందని పేర్కొంటూ గూగుల్ నుంచి ఈ మెయిల్ వచ్చిందని, ఆ మెయల్ కింద నో రిప్లై అని కూడా రావడంతో అచ్చం ఈమెయిల్ అధికారిక మెయిల్ అనే ఆ డెవలపర్ అనుకున్నారు. అందుకే డీకేఐఎం(డోమైన్ కీస్ ఐడెంటిఫైడ్ మెయిల్) సిగ్నేచర్ కూడా ఉండటంతో ఆ వ్యక్తి అది జీమెయిల్ రెగ్యూలర్ సెక్యూరిటీ హెచ్చరిక అని నమ్మారు. నిజానికి హ్యాకర్లు గూగుల్ వ్యవస్థలోని ఓ టెక్నికల్ లోపాన్ని ఆసరాగా చేసుకొని అథంటికేషన్ కలిగిన మెయిల్ గా దానిని పంపారు. దీని ఉద్దేశం ఏమిటంటే యూజర్ల నుంచి లాగిన్ వివరాలను దొంగిలించడం.. ఆ తర్వాత వ్యక్తిగత డేటాను హ్యాక్ చేయడం.

## మారుతి సుజుకి బంపర్ డివిడెండ్




దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి తన వాటాదారులకు బంపర్ బొనాంజ డివిడెండ్ ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)గాను తుది డివిడెండ్ కింద ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.135 డివిడెండ్‌ను అందించడానికి ఆ కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారు. ఇందుకోసం రూ.4,244.4 కోట్ల మొత్తాన్ని కేటాయించనున్నట్లు తెలిపింది. ఇది ఆ కంపెనీ చరిత్రలోనే అతిపెద్ద డివిడెండ్ కావడం విశేషం. ఇంతక్రితం 2023-24లో ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.125 చొప్పున మొత్తంగా రూ.3,930 కోట్ల డివిడెండ్‌ను అందించింది. 2024-25 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో మారుతి సుజుకి నికర లాభాలు 4.3 శాతం తగ్గి రూ.3,711 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.3,879 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.38,235 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో 6.4 శాతం పెరిగి రూ.40,674 కోట్లకు చేరింది. 2024-25లో మొత్తంగా 4.6 శాతం వృద్ధితో 22,34,266 యూనిట్లను విక్రయించింది. ఇందులో దేశీయ అమ్మకాలు 2.7 శాతం పెరగ్గా.. ఎగుమతుల్లో 17.5 శాతం వృద్ధి చోటుచేసుకుంది. భారత్‌లో మొత్తంగా 19,01,681 యూనిట్లను విక్రయించింది. శుక్రవారం బిఎస్ఇలో మారుతి సుజుకి షేర్ 1.81 శాతం లేదా రూ.214 తగ్గి రూ.11,685.90 వద్ద ముగిసింది

## స్టీల్ రీబార్‌కు ప్రత్యామ్నాయంగా జిఎఫ్ఆర్‌పి రీబార్




మౌలిక సదుపాయాల రంగంలోని ప్రముఖ ఎలెక్ట్రిక్ బస్సుల తయారీ సంస్థ ఒలెక్ట్రా కీలకమైన సాంకేతిక పురోగతిని సాధించినట్లు ప్రకటించింది. కాంక్రీట్‌లో వినియోగించే స్టీల్ రీబార్‌కు ప్రత్యామ్నాయంగా అత్యాధునిక గ్లాస్ ఫైబర్ రీఇన్‌ఫోర్స్డ్ పాలిమర్ రీబార్ (జిఎఫ్ఆర్‌పి)ని అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. హైదరాబాద్‌లో జరుగుతున్న మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) వార్షిక బడ్జెట్ సమావేశాల్లో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణారెడ్డి శుక్రవారం జిఎఫ్ఆర్‌పి రీబార్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా సిఎండి కెవి ప్రదీప్, మెఘా గ్రూప్ డైరెక్టర్లు సిహెచ్ సుబ్బయ్య, బి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు సాంప్రదాయ ఉక్కుతో పోల్చితే ఒలెక్ట్రా ఎఫ్ఆర్‌పి రీబార్ గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుందని కెవి ప్రదీప్ తెలిపారు.

ఇది సాంప్రదాయ ఉక్కు కన్నా దాదాపు రెట్టింపు బలం కలిగి ఉంటుందన్నారు. ఉక్కు కన్నా నాలుగు రెట్లు తేలికగా ఉంటుందన్నారు. ఈ విప్లవాత్మక ఉత్పత్తిని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నిర్మాణ రంగంలో ఒలెక్ట్రా అధికారిక ప్రవేశాన్ని ఇది సూచిస్తుందన్నారు. దీనిని ఇండిస్టియల్ ఫ్లోరింగ్, పేవ్‌మెంట్లు , వంతెన డెక్‌లు, ప్రీకాస్ట్ నిర్మాణాల్లో వినియోగించవచ్చన్నారు.



## రోడ్లపై పాదచారులు, వాహనదారులకు ఇక ఆ సమస్య ఉండదు..!

రోడ్లపై వెళ్లాలంటే చెవులు పగిలిపోయే పరిస్థితి. ముఖ్యంగా నగరాల్లో ట్రాఫిక్ సమయాల్లో హారన్ల హోరు విసిగిస్తుంటుంది. రణగొణ ధ్వనులతో విపరీతమైన శబ్ద కాలుష్యంతో తలనొప్పి. అయితే ఈ పరిస్థితిలో మార్పు తీసుకొచ్చేందుకు కేంద్రం కొత్త సంస్కరణల దిశగా అడుగులు వేస్తోంది. ఇకపై వాహనాలకు హారన్ల సౌండ్ మారిపోనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. విచిత్రమైన, విసుగు తెప్పించే శబ్దాలు చేసే హారన్లను పూర్తిగా నిషేధించనున్నట్లు పేర్కొన్నారు. వాటి స్థానంలో మన భారతీయ సంప్రదాయ సంగీతాన్ని జోడించనున్నట్లు ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన సూచన ప్రాయంగా తెలిపారు. ప్రస్తుతం ఉన్న వాహనాలు హారన్లు చెవులకు చిల్లులు పడే విధంగా శబ్దాలు చేస్తున్నాయి. వాటి వల్ల ఇతరులకు ఇబ్బందికరంగా మారడంతో పాటు శబ్దకాలుష్యం కూడా ఏర్పడుతోంది. అందుకే ఆ హారన్ సౌండ్ల స్థానంలో మన సంగీత పరికరాలైన తబలా, వయొలిన్, ఫ్లూట్, హార్మోనియం వంటి వాయిద్యాల శబ్దాలను పరిశీలిస్తున్నట్లు గడ్కరీ చెప్పారు. తొలి దశలో కార్లలో ఈ కొత్త ప్రతిపాదనను అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈమేరకు త్వరలోనే కార్ల తయారీదారులతో ప్రత్యేక సమావేశమై చర్చించనున్నట్లు వివరించారు. మన దేశంలో ఆటోమొబైల్ మార్కెట్ రోజుకీ రోజుకీ విస్తరిస్తోంది. 2014లో రూ. 14లక్షల కోట్లు ఉన్నమార్కెట్ వాల్యూ.. ఇప్పుడు రూ. 22లక్షల కోట్లకు చేరుకుంది. దీని సాయంతో జపాన్ ని కూడామనం బీట్ చేసి ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆటోమొబైల్ మార్కెట్ గా అవతరించాలమని కేంద్ర మంత్రి గడ్కరీ ప్రకటించారు. తొలి రెండు స్థానాల్లో అమెరికా, చైనా ఉన్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, కార్ల వినియోగం గణనీయంగా పెరగడంతో పాటు వాటి ఎగుమతులు కూడా అధికమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఆటోమొబైల్ పరిశ్రమ వృద్ధి చెందుతున్న పరిస్థితుల్లో శబ్దకాలుష్యం కూడా గణనీయంగా పెరిగిపోతోంది. ముఖ్యంగా మెట్రో నగరాల్లో పరిస్థితి చేయిదాటిపోతోంది. దీని కారణంగా జనాలకు పలు రోగాలు కూడా చుట్టుముడుతున్నాయి. కర్ణభేరి దెబ్బతిని వినికిడి శక్తి లోపిస్తోంది, మానసిక ఆందోళన, ఒత్తిళ్లు, గుండె సంబంధిత సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయి.

## బిఒఎం లాభాల్లో 23 శాతం వృద్ధి

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 23 శాతం వృద్ధితో రూ.1493 కోట్ల నికర లాభాలు సాధించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా కీలక ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలు నమోదు చేసినట్లు పేర్కొంది. పూణె కేంద్రంగా పని చేస్తోన్న ఈ బ్యాంక్ ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.1,218 కోట్ల లాభాలు ప్రకటించింది. గడిచిన క్యూ4లో బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.7,711 కోట్లకు పెరిగినట్లు రెగ్యూలేటరీ సంస్థలకు బిఒఎం సమాచారం ఇచ్చింది. 2023-24 ఇదే క్యూ4లో 6,488 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఇదే సమయం నాటికి 1.88 శాతంగా ఉన్న బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు.. గడిచిన మార్చి ముగింపు నాటికి 1.74 శాతానికి పరిమితమయ్యాయి. నికర ఎన్‌పిఎలు ఏకంగా 0.25 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గిపోయాయి. వచ్చే ఐదేళ్లలో కొత్తగా 1,000 శాఖలను తెరువాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ప్రతీ ఏడాది సగటున 200-220 శాఖలను ఏర్పాటు చేయాలని నిర్దేశించుకుంది.

## రిలయన్స్ ఆదాయం రూ.10 లక్షల కోట్లు

దేశీయ ప్రైవేట్ రంగ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ఆర్థిక ఫలితాలు మార్కెట్ అంచనాలను మించాయి. మార్చితో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం (క్యూ4)లో ఆర్ఐఎల్ ఏకీకృత నికర లాభం రూ.19,407 కోట్లకు (ఒక్కో షేరుకు రూ.14.34) చేరింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఇదే కాలానికి నమోదైన రూ.18,951 కోట్ల (ఒక్కో షేరుకు రూ.14) లాభంతో పోలిస్తే 2.4 శాతం పెరిగింది. 2024-25లోనే డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ఆర్జించిన రూ.18,540 కోట్ల లాభంతో పోల్చినా మెరుగైన వృద్ధిని నమోదు చేసింది. ఆయిల్ అండ్ కెమికల్స్ (ఓ2సీ) వ్యాపార పనితీరు బలహీనంగానే ఉన్నప్పటికీ రిలయన్స్ జియో, రిటైల్ వ్యాపారాల్లో జోరు లాభం వృద్ధికి దోహదపడింది. కాగా, క్యూ4లో ఆర్ఐఎల్ ఆదాయం వార్షిక ప్రాతిపదికన దాదాపు 10 శాతం వృద్ధి చెంది రూ.2,64,573 కోట్లకు పెరిగింది. ఎబిటా 3.6 శాతం పెరుగుదలతో రూ.48,737 కోట్లుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరాని (2024-25)కి ఆర్ఐఎల్ లాభం 2.9 శాతం పెరిగి రూ.81,309 కోట్లుగా నమోదైంది. స్థూల ఆదాయం వార్షిక ప్రాతిపదికన 7.1 శాతం వృద్ధి చెంది రూ.10.71 లక్షల కోట్లకు పెరిగింది. 2024-25లో రూ.10 లక్షలకు పైగా నెట్‌వర్త్ సాధించిన తొలి కంపెనీ రిలయన్సే. గత ఆర్థిక సంవత్సరానికి గాను కంపెనీ తన వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.5.5 డివిడెండ్‌ను ప్రకటించింది. అలాగే, నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల (ఎన్‌సీడీ) జారీ ద్వారా రూ.25,000 కోట్ల సమీకరణ ప్రణాళికకు బోర్డు ఆమోదం తెలిపిందని కంపెనీ వెల్లడించింది.



# జాతీయం – అంతర్జాతీయం

## సింధూ జలాలు అడ్డుకోవడం యుద్ధప్రకటనే



పహల్గామ్ దారుణ దాడి తర్వాత భారత ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యల నేపథ్యంలో మరో గత్యంతరం లేని పరిస్థితుల్లో తాము ప్రతిస్పందించాలని పాకిస్తాన్ నిర్ణయించింది. దీంతో పాక్ భద్రతా వ్యవహారాల అత్యున్నత కమిటీ గురువారం సమావేశమై గంటల తరబడి చర్చించి భారతదేశంతో ప్రస్తుతం ఉన్న సిమ్లా ఒప్పందంతో సహా అన్న ఒప్పందాలనూ ప్రస్తుతానికి రద్దుచేసుకోవాలని నిర్ణయించింది. భారతదేశం పాకిస్తానీ పౌరులకు అన్ని వీసాలను రద్దు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఇస్లామాబాద్ కూడా సార్క్ వీసా మినహాయింపు పథకం కింద భారతీయులకు జారీ చేసిన పర్మిట్లను నిలిపివేయాలని నిర్ణయించింది. హైకమిషన్ లోని భారత దౌత్య సిబ్బంది సంఖ్యను 30కి కుదించాలని నిర్ణయించింది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలన్న భారత నిర్ణయాన్ని మాత్రం పాకిస్తాన్ జీర్ణించుకోలేకపోయింది. దీనిని చావుదెబ్బగా భావించిన ఇస్లామాబాద్ మరో గత్యంతరం లోని పరిస్థితుల్లో ఈ ఒప్పందం ప్రకారం పాక్ కు నీటి ప్రవాహాన్ని నిలిపివేయడం నదీజలాల హక్కుల అతిక్రమణగా పేర్కొంది. దీనిని యుద్ధ చర్య గా పరిగణిస్తున్నట్లు పేర్కొంది. దీనిపై నేషనల్ పవర్ స్పెక్ట్రం స్పందిస్తుందని మాత్రం పేర్కొంది. పాక్ లో ప్రవహించే సింధు, జీలం, చీనాబ్.. జలాలు పారకపోతే.. సగం దేశం ఎడారిగా తయారవుతుంది. కోట్లాది మంది పై దీని ప్రభావం పడుతుంది. ఇప్పటికే పాకిస్తాన్ లో తీవ్రమైన నిటి కొరత ఉంది. భారత్ అశనిపాతం వంటి నిర్ణయంతో పాకిస్తాన్ కు చావుదెబ్బ తప్పదు. కానీ, పాకిస్తాన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించింది. సిమ్లాతో సహా అన్ని ద్వైపాక్షిక ఒప్పందాల నిలిపివేత పాకిస్తాన్ హక్కుగా పేర్కొంది. కానీ, భారతదేశం తన నిర్ణయాలని విరమించుకునే వరకూ తామూ సిమ్లా ఒప్పందంతో సహా అన్ని ఒప్పందాలను రద్దు చేసుకునే హక్కును వినియోగించుకొంటున్నట్లు పాక్ ఒక ప్రకటనలో తెలిపింది.

## కుప్పకూలిన పోలీస్ విమానం..


థాయ్‌లాండ్‌లోని ప్రముఖ బీచ్ నగరంలో పోలీసుల విమానం కూలిపోయింది. ఈ ఘటనలో విమానంలో ఉన్న ఐదుగురు మరణించినట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. పారాచ్యూట్ శిక్షణనిచ్చేందుకు విమానం టెస్ట్ ఫ్లైట్ నిర్వహిస్తుండగా ఉదయం 8.00 గంటల సమయంలో కూలిపోయిందని రాయల్ థాయ్ పోలీస్ ప్రతినిధి అర్చాయన్ క్రైథాంగ్ వెల్లడించారు. హువాహిన్ విమానాశ్రయ సమీపంలో విమానం కూలిపోయినట్లు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో ఆరుగురు ఉన్నారని, ఘటనా స్థలంలో ఐదుగురు మరణించారని థాయ్ పోలీస్ ప్రతినిధి అర్చాయన్ ప్రకటించారు . మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అన్నారు. ప్రమాదానికి గల కారణం తెలియరాలేదని అన్నారు. విమానం బ్లాక్ బాక్స్ సమాచారం సహా మిగిలిన ఆధారాలు సేకరిస్తున్నారని ఆయన తెలిపారు. వికింగ్ డిహెచ్‌సి –6 ట్విన్ ఒటర్ విమానం సముద్రంలో కూలిపోయిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. సముద్రం ఒడ్డు



నుండి సుమారు 100 మీ దూరంలో విమానం కూలిపోగా, రెండు ముక్కలుగా విరిగిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి.

## కారుబాంబు పేలుడుకు బలైన రష్యా జనరల్

మాస్కో సమీపాన శుక్రవారం కారు బాంబు పేలుడులో అగ్రస్థాయి రష్యా జనరల్ ప్రాణాలు కోల్పోయారు. ఇది ఉగ్రవాద దాడిగా రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ వెల్లడించింది. రష్యా రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన మెయిన్ ఆపరేషన్స్ డైరెక్టరేట్ ఆఫ్ జనరల్ స్టాఫ్ డిప్యూటీ డెరెక్టర్ లెఫ్టినెంట్ జనరల్ 59 ఏళ్ల యారోస్లోవ్ మొస్కాలిక్ హతులయ్యారని దర్యాప్తు కమిటీ వెల్లడించిందని వెస్టీ ఎఫ్‌ఎం రేడియో వివరించింది. కారు పక్కనే ఉంచిన ఓ గ్యాస్ సిలిండర్‌లో బాంబును పెట్టి దానిని రిమోట్ సాయంతో పేల్చివేసినట్టు గుర్తించారు. ఈ దాడికి కారకులెవరో ఇంకా తెలియరాలేదు. సంఘటన స్థలంలో పడి ఉన్న పేలుడు పరికరం తునకలను పరీక్షకు పంపినట్టు దర్యాప్తు కమిటీ అధికార ప్రతినిధి స్వెత్లానా పెటెర్న్‌కో చెప్పారు. మొస్కాలిక్ రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధిగా అనేక చర్చల్లో పాల్గొనేవారు. రష్యా సైన్యం నిర్వహించే ప్రధాన ఆపరేషన్ల విషయంలో డైరెక్టరేట్ చీఫ్‌కు యారొస్లోవ్ సహాయ కారిగా ఉంటారు. ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధంలోకూడా ఆయనది చాలా కీలక పాత్ర. శుక్రవారం నాడు క్రెమ్లిన్‌తో అమెరికా రాయబారి స్టీవ్ విట్‌కోఫ్ చర్చలు జరగనున్న సమయంలో ఈ సంఘటన జరగడం చర్చనీయాంశం అయింది. ఉక్రెయిన్ క్యాంపైన్‌తో సంబంధం ఉన్న అనేక రష్యా మిలిటరీ అధికారులు తమ ఇళ్ల వద్దే హత్యకు గురవుతున్నారని ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ ఎస్‌బియు ఏజెంట్లు ఆరోపించారు. ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే అంశంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ మాస్కోకు వెళ్లారు. ఈ



విషయాన్ని ఇంటర్ ఫాక్స్ న్యూస్ ఏజెన్సీ ధ్రువీకరించింది. ఈ పర్యటనలో భాగంగా ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే దీనిని ఇప్పటివరకు క్రెమ్లిన్ వర్గాలు ధ్రువీకరించలేదు. యుద్ధానికి పరిష్కారం కోసం ఇప్పటికే విట్కాఫ్ మూడుసార్లు మాస్కోను సందర్శించారు. ఫిబ్రవరి 11, మార్చి 13, ఏప్రిల్ 11న ఆయన పుతిన్‌తో మాట్లాడారు. ఈ చర్చల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో పురోగతి కనిపిస్తోందని ట్రంప్ పేర్కొనడం గమనార్హం.

## ‘ఆ’ పిటిషన్లను తోసిపుచ్చండి

### వక్ఫ్ సవరణ చట్టాన్ని సుప్రీంలో సమర్థించుకున్న కేంద్రం



న్యూఢిల్లీ : వక్ఫ్ (సవరణ) చట్టం, 2025 చెల్లుబాటును సవాలు చేస్తున్న పిటిషన్లను తోసిపుచ్చాలని కేంద్రప్రభుత్వం శుక్రవారం సుప్రీం కోర్టును కోరింది. రాజ్యాంగబద్ధంగా చెల్లుబాటు అవుతుందని భావిస్తున్నందున ఈ చట్టంపై స్టే విధించలేరని పేర్కొంది. 1,332 పేజీల ప్రాథమిక కౌంటర్ అఫిడవిట్‌ను అందచేసిన ప్రభుత్వం వివాదాస్పదమైన ఈ చట్టాన్ని పూర్తిగా సమర్ధించుకుంది. 2013 తర్వాత, దిగ్భ్రాంతి కలిగించే రీతిలో ఏకంగా 20లక్షల హెక్టార్ల (కచ్చితంగా 20,92,072.536 ఎకరాలు) కు పైగా భూములు వక్ఫ్ భూమిగా చేర్చబడ్డాయని పేర్కొంది. మొఘల్ శకానికన్నా ముందు, స్వాతంత్ర్యం ముందు నాటి కాలం, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత్‌లో మొత్తంగా 18,29,163.896 ఎకరాల భూములు వక్ఫ్ భూములుగా మారాయని అఫిడవిట్ పేర్కొంది. గతంలోని నిబంధనలను దుర్వినియోగం చేసి ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించు కున్నారని పేర్కొంది. మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ షేర్షా సి. షేక్ మొహియుద్దీన్ ఈ అఫిడవిట్ దాఖలు చేశారు. ”చట్టబద్ధమైన నిబంధనలను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రాజ్యాంగ న్యాయస్థానాలు నిలిపివేయ బోవని, ఆ అంశాన్ని తుదికంటా నిర్ణయిస్తాయని చట్టంలో ఒక స్పష్టమైన వైఖరి వుంది. పార్లమెంట్ చేసిన చట్టాలకు రాజ్యాంగబద్ధత వుంటుందనే భావన వుంది.” అని అఫిడవిట్ పేర్కొంది. మతపరమైన స్వేచ్ఛ వంటి ప్రాథమిక హక్కులను లాక్కునేలా సవరణలు చేశారనే తప్పుడు ప్రాతిపదికలపై ఈ పిటిషన్లు దాఖలయ్యాయని ఆ అఫిడవిట్‌లో కేంద్రం పేర్కొంది. కావాలంటే శాసన సామర్థ్యం, ప్రాథమిక హక్కుల ఉల్లంఘన వంటి అంశాల ప్రాతిపదికన రాజ్యాంగంలోని 32వ అధికరణ కింద న్యాయస్థానాలు ఒక చట్టాన్ని సమీక్షించవచ్చని తెలిపింది. ప్రధాన రాజకీయ పార్టీల సభ్యులతో ఏర్పాటు చేసిన పార్లమెంటరీ ప్యానెల్‌తో కూలంకషంగా, విశ్లేషణాత్మకంగా, సమగ్రంగా అధ్యయనం జరిపిన తర్వాతనే ప్రభుత్వం ఈ సవరణలు చేసిందని ఆ అఫిడవిట్ పేర్కొంది. మతపరమైన స్వయంప్రతిపత్తిని ఉల్లంఘించకుండా, విశ్వసనీయులు, సమాజం పెట్టిన నమ్మకాన్ని పరిరక్షించుకునే పద్ధతిలో వక్ఫ్ వంటి మతపరమైన సంస్థలను నిర్వహించేందుకు హామీ కల్పిస్తూ పార్లమెంట్ తన పరిధిలో చర్యలు తీసుకుందని పేర్కొంది.

## అమెరికా కోసమే దశాబ్దాలుగా ఈ దరిద్రపు పని

లండన్ : పాశ్చాత్య దేశాల కోసం తమ దేశం ఉగ్రవాదుల సంస్థలకు దన్నుగా నిలుస్తున్నదని. శిక్షణ ఇస్తున్నదని, నిధులు సమకూరుస్తున్నదని పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ అంగీకరించారు. ఈ తప్పిదం పాకిస్తాన్‌కు చేటు తెచ్చిందని ఆయన చెప్పారు. పహల్‌గామ్‌ల ఉగ్ర దాడి నేపథ్యంలో పాకిస్తాన్ స్పందన, ఉగ్రవాదంపై వైఖరి గురించి స్కై న్యూస్‌కు ఇంటర్వ్యూలో పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ఆసిఫ్‌ను న్యూస్ ప్రెజెంటర్ యాల్దా హకీమ్ ప్రశ్నించారు. ఇటీవల పహల్‌గామ్‌లో ఉగ్ర దాడిలో 26 మంది వ్యక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ‘సార్, ఈ ఉగ్ర సంస్థలను సమర్థిస్తున్న, శిక్షణ, నిధులు ఇస్తున్న సుదీర్ఘ చరిత్ర పాకిస్తాన్‌కు ఉందని అంగీకరిస్తారా’ అని హకీమ్ అడిగారు. ‘నిజమే. మూడు దశాబ్దాలుగా యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్‌తో సహా పాశ్చాత్య దేశాల కోసం మేము ఈ దరిద్రపు పని సాగిస్తున్నాం’ అని ఆసిఫ్ సమాధానం ఇచ్చారు. ‘అది పొరపాటే. దాని వల్ల మేము నష్టపోయాం. అందుకు మీరు నాతో ఇలా అంటున్నారు. మేము సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా, ఇంకా 9/11 తరువాత యుద్ధంలో మేము చేరి ఉండకపోతే, పాకిస్తాన్‌దీ తిరుగులేని ట్రాక్ రికార్డు’ అని ఆయన అన్నారు. ‘ఈ ప్రాంతంలో ఏమి సంభవించినా పాకిస్తాన్‌ను నిందించడం అగ్ర రాజ్యాలకు ఎంతో సౌకర్యంగా ఉంటున్నది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా 19810 దశకంలో వారి పక్షాల పోరాడినప్పుడు, ఈనాటి ఈ ఉగ్రవాదులు వాషింగ్టన్‌లో విందు చేశారు. ఆతరువాత 9/11 దాడులు జరిగాయి. మళ్లీ అదే పరిస్థితి వచ్చింది. అప్పట్లో మా ప్రభుత్వం పొరపాటు చేసిందని నా భావన’ అని ఆయన తెలిపారు. ఆ సమయంలో పాకిస్తాన్‌ను ‘పావుగా ఉపయోగించుకున్నారు’ అని ఆసిఫ్



అన్నారు. పహల్‌గామ్‌లో మంగళవారం నాటి ఉగ్ర వాడికి, దాడికి తన బాధ్యత ఒప్పుకున్న నిషిద్ధ లష్కరె తయ్యిబా (ఎల్ఇటి) అనుబంధ సంస్థ ‘ది రెసిస్టెన్స్ ఫ్రంట్’ (టిఆర్ఎఫ్)కు పాకిస్తాన్‌ను నిందిస్తుండడం గురించి మంత్రిని ప్రశ్నించారు. ‘పాకిస్తాన్‌లో లష్కరె తయ్యిబా ఇక ఎంత మాత్రం ఉనికిలో లేదు. అది అంతరించింది. మాతృ సంస్థ ఉనికిలో లేనప్పుడు అనుబంధ సంస్థ ఇక్కడ ఎలా ఊపిరి పోసుకుంటుంది’ అని ఆసిఫ్ అన్నారు. పహల్‌గామ్ ఉగ్ర దాడి ఫలితంగా పరిస్థితులు విషమిస్తాయని పాకిస్తాన్ భయపడుతోందా అని ప్రశ్నించినప్పుడు సముచిత రీతలో స్పందించేందుకు తమ దేశం సిద్ధంగా ఉందని మంత్రి ఆసిఫ్ సమాధానం ఇచ్చారు.

## కశ్మీర్‌కు వెళ్లవద్దు బాధితులు కావద్దు

వాషింగ్టన్ : జమ్మూ కశ్మీర్‌లో హింసాత్మక అశాంతి, అరాచకం నెలకొనే ముప్పు ఉందని అమెరికా హెచ్చరించింది. పహల్గామ్‌లో ఉగ్రదాడుల తరువాత అమెరికా ఇంటలిజెన్స్ వర్గాలు రంగంలోకి దిగాయి. కశ్మీర్‌లో క్షేత్రస్థాయి పరిస్థితులను ఆకళింపు చేసుకున్న తరువాత ఈ హెచ్చరికలు వెలువడ్డాయి. అమెరికన్లు ఎవరూ ఇప్పుడు జమ్మూ కశ్మీర్‌లో పర్యటించరాదు. ప్రత్యేకించి పర్యాటక, చారిత్రక ప్రదేశాలకు వెళ్లరాదని సూచనలు వెలువరించారు. భారత్ పాకిస్థాన్ సరిహద్దులకు పది కిలోమీటర్ల పరిధిలోకి వెళ్లరాదు. పౌరులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులకు దిగే వీలుంది. ప్రత్యేకించి సరిహద్దుల వెంబడి చొరబాట్లకు టెర్రరిస్టులు ప్రయత్నిస్తున్నారు. కశ్మీర్ లోయలోని పలు పర్యాటక కేంద్రాలు , శ్రీనగర్, గుల్మార్గ్ , పహల్గామ్ వంటి ప్రాంతాలలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉందని, అక్కడికి వెళ్లితే ముప్పు తప్పదని పౌరులకు విజ్ఞప్తి చేశారు. అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఈ అడ్వయిజరీ వెలువడింది.

## బిడ్డను చంపి తల్లిపై సామూహిక అత్యాచారం

చండీగఢ్: బిడ్డను చంపి తల్లిపై సామూహిక అత్యాచారం చేసిన ఘటన హర్యానాలోని జీంద్‌లో జరిగింది. గత మంగళవారం రాత్రి భర్త లేని సమయం చూసి గుడిసెలోకి నలుగురు దుండగులు చొరబడ్డారు. ముగ్గురు పిల్లలతో కలిసి నిద్రపోతున్న తల్లి పై దాడి చేశారు. ఆమెతోపాటు అయిదేళ్ల చిన్నారిని పక్కనే ఉన్న చెత్తకుప్ప వద్దకు ఎత్తుకెళ్లారు. అక్కడ చిన్నారి గొంతునులిమి హత్య చేసి చెత్త కుప్పలో పడేశారు. బాధితురాలిపై నలుగురూ అత్యాచారానికి పాల్పడ్డారు. తర్వాత అపస్మారక స్థితిలో ఉన్న మహిళను అక్కడే వదిలేసి పారిపోయారు. చిన్నారి మఅతదేహం రాత్రంతా చెత్తకుప్పలోనే ఉంది. గురువారం స్పృహలోకి వచ్చిన మహిళ జరిగిన దారుణాన్ని పోలీసులకు వెల్లడించింది. నిందితుల్లో అమిత్ అనే వ్యక్తితోపాటు ముగ్గురు మైనర్లు ఉన్నట్లు ఎస్.ఐ. యశ్‌వీర్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

## పోలీసుల అదుపులో 450మంది పైగా అక్రమ వలసదారులు



అహ్మదాబాద్: అహ్మదాబాద్‌లో 450 మందికి పైగా అక్రమ వలసదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం తెల్లవారుజామున నగరంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన కూంబింగ్ ఆపరేషన్ తర్వాత అదుపులోకి తీసుకున్నట్లు పోలీస్ క్రైమ్ బ్రాంచ్ డిప్యూటీ కమిషనర్ అజిత్ రాజియాన్ తెలిపారు. వీరిలో ఎక్కువ మంది బంగ్లాదేశ్ నుండి వచ్చినవారు ఉన్నట్లు తెలిపారు. “450 మందికి పైగా అక్రమ వలసదారులు, ఎక్కువగా బంగ్లాదేశ్ నుండి వచ్చిన వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాము. చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా దొరికితే, వారిని బహిష్కరిస్తాము” అని ఆయన అన్నారు. ఈ ఆపరేషన్‌ను అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్, ఆర్థిక నేరాల విభాగం మరియు జోన్ 6, పోలీసు ప్రధాన కార్యాలయానికి చెందిన పోలీసు సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారని రాజియాన్ చెప్పారు. విచారణ నిమిత్తం వీరిని కంకారియా ఫుట్‌బాల్ మైదానంలో ఉంచినట్లు ఆయన చెప్పారు.

## యుజిసితో కేంద్రం రాజకీయం

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు దేశంలోని విద్యా వ్యవస్థతో రాజకీయాలు చేస్తున్నది. ఉన్నత విద్యను నియంత్రించే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ద్వారా తన ఎజెండాను అమలు చేస్తున్నది. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్య అనే అంశంపై రాష్ట్రాల స్వయంప్రతిపత్తికి విఘాతం కలిగిస్తూ.. సమాఖ్య విధానాన్ని తొక్కి పెడుతున్నది. విద్య కాషాయీకరణే లక్ష్యంగా పావులు కదుపుతున్నది. రాజకీయ అనుబంధ వ్యక్తులు విశ్వవిద్యాల యాలను నియంత్రించేలా కేంద్రం నిర్ణయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో యుజిసి ముసాయిదా నిబంధనలు, 2025పై తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. కేంద్రంలోని మోడీ సర్కారు తీరుపై విద్యావేత్తలు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యాస్వేచ్ఛ విషయంలో విశ్వవిద్యాలయాలు, వాటి సంబంధిత విభాగాలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ”సంస్కరణ అనే ముసుగుతో కేంద్రం మాత్రం అతిగా జోక్యం చేసుకుంటున్నది. ఉన్నత విద్యా వ్యవస్థను క్రమపద్ధతిలో కూల్చివేస్తున్నది. స్వయంప్రతిపత్తి ప్రశ్నార్థకం కావటంతో విశ్వవిద్యాలయాలు తిరోగమన బాట పడుతున్నాయి. ఉన్నత విద్యపై కేంద్రీకృత నియంత్రణ కోసం మోడీ సర్కారు ప్రయత్నిస్తున్నది. సమాఖ్య నిర్మాణాన్ని గౌరవించటానికి ఏ మాత్రమూ ఇష్టపడటం లేదు. సంస్కరణల పేరుతో సమాఖ్యవాదాన్ని పలుచన చేస్తున్నది” అని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా ఐక్యతను రక్షించడానికి కృషి

న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన క్రూరమైన ఉగ్రదాడిని సిఐటియు తీవ్రంగా ఖండించింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ దారుణమైన దాడి ఉగ్రవాదం నుంచి వచ్చే నిరంతర ముప్పును, శాంతి–సామరస్యంపై దాని వినాశకరమైన ప్రభావాన్ని స్పష్టంగా గుర్తు చేస్తోందని ఈ ప్రకటనలో సిఐటియు గుర్తు చేసింది. పర్యాటకులపై దాడి కారణంగా పర్యాటకం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన అనేక మంది శ్రామిక ప్రజల జీవనోపాధి నాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ దు:ఖ సమయంలో జమ్మూకాశ్మీర్ ప్రజలకు సిఐటియు సంఘీభావం ప్రకటించింది. భయంకరమైన, అనాగరిక నేరానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కేంద్రాన్ని సిఐటియు డిమాండ్ చేసింది. దాడి నేపథ్యంలో ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో ఉన్న జమ్మూకాశ్మీర్‌కు చెందిన విద్యార్థులు, వ్యాపారులు, కార్మికులపై విభజన శక్తులు బెదిరింపులు, వేధింపులకు పాల్పడుతున్నట్లు వస్తున్న వార్తలపై సిఐటియు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఉగ్రవాదుల హింసను కాశ్మీర్ సమాజం ఏకగ్రీవంగా ఖండించినా వారిని లక్ష్యంగా చేసుకుని దుర్మార్గపు ప్రచారం జరుగుతుందని సిఐటియు తెలిపింది. జమ్మూకాశ్మీర్ ప్రజలపై బెదిరింపులు, హింసాత్మక చర్యలు ఆమోద యోగ్యం కావని, విభజన శక్తులు చేసే ఇటువంటి దుష్ట కార్యకలాపాలు ఉగ్రవాదుల ఎజెండాకు మాత్రమే సహాయపడతాయని సిఐటియు హెచ్చరించింది. ఇటువంటి సమయంలో ప్రజల ఐక్యతను రక్షించడానికి, ఉగ్రవాదుల విధ్వంసక కార్యకలాపాలను ఎదుర్కొనడానికి కృషి చేయాలని సిఐటియు తన కార్యకర్తలు, సభ్యులు, కార్మికులు, సామాన్య ప్రజలకు పిలుపునిచ్చింది. అన్ని ప్రగతిశీల, ప్రజాస్వామ్య సంఘాలు అప్రమత్తంగా, ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చింది.

# చక్కని ఆరోగ్యం

## ఇది తాగితే మధుమేహం పరార్..!



నేటి ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా కొంతమందిలో చిన్న వయస్సులోనే మధుమేహం సమస్య వస్తోంది. మధుమేహంతో బాధపడేవారు తప్పకుండా పలు రకాల జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ప్రతి రోజు రక్తంలోని చక్కెర పరిమాణాలను నియంత్రించుకోవాల్సి ఉంటుంది. అయితే, వైద్య నిపుణుల సూచన మేరకు మధుమేహం ఉన్నవారు ప్రతి రోజు యాపిల్ సైడర్ వెనిగర్ తాగడం చాలా మంచిదని అంటున్నారు. యాపిల్ సైడర్ వెనిగర్‌లో లభించే వివిధ రకాల పోషకాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తాయి. ప్రతి రోజు రాత్రి పడుకునే ముందు యాపిల్ సైడర్ వెనిగర్ తాగితే, రక్తంలోని చక్కెర పరిమాణాలు నియంత్రణలో ఉంటాయి. అలాగే ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచానికి కీలక పాత్ర పోషిస్తుంది. ఈ యాపిల్ సైడర్ వెనిగర్ గోరువెచ్చని నీటిని తాగితే, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్ మొత్తం కొలెస్ట్రాల్, LDL అంటే చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుంది.

కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయన్ని నిరూపణ కాలేదు. కొన్ని అధ్యయనాలు గ్యాస్ట్రిక్‌ని తగ్గించడం, కొవ్వుని తగ్గించడం, గ్లూకోజ్ పెరిగిన కారణంగా అనేక లాభాలను తీసుకొస్తాయని చెబుతుంది. ఈ కారకాలు పరోక్షంగా బరువు తగ్గడాన్ని ప్రభావితం చేస్తాయి. ఆపిల్ సైడర్ వెనిగర్ ఆపిల్ జ్యూస్ ఈస్ట్‌తో కలిపి పులియబెట్టి తయారు చేస్తారు. బరువు తగ్గడం నుంచి చర్మం, జుట్టు సంరక్షణ దాకా ఆపిల్ సైడర్ వెనిగర్ ఎన్నో రకాల ప్రయోజనాలున్నాయి. విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. పచ్చళ్లు, మెరినేడ్స్ లాంటి వాటిల్లో కూడా విరివిగా వాడతారు. యాపిల్ సైడర్ వెనిగర్ వల్ల కొన్ని ప్రయోజనాలున్నప్పటికీ.. దీనివల్ల కొందరిలో సైడ్ ఎఫెక్ట్స్ కూడా కలుగుతాయి. తరచూ యాపిల్ సైడర్ వెనిగర్ ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో పొటాషియం స్థాయులు తగ్గుతాయి. అలనట, మూత్రపిండాల సమస్యలు, అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయట. యాపిల్ సైడర్ వెనిగర్ ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఇది కడుపులో యాసిడ్ స్థాయులను పెంచుతుంది. నోటిలో హానికరమైన బ్యాక్టీరియాను పెరిగేలా చేస్తాయి. ఇది క్రమంగా దంత క్షయానికి దారితీస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్ చర్మాన్ని మరింత సున్నితంగా చేస్తుంది. దీనివల్ల చర్మం సెన్సిటివ్‌గా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.

## రాత్రిళ్లు అరటి పండ్లు తింటే నిజంగానే నిద్ర ముంచుకొస్తుందా?



సీజన్‌తో సంబంధం లేదు. ఎక్కడైనా ఎప్పుడైనా పండుతుంది. పసివాళ్ల నుంచి పండు ముదుసలి వరకూ సులభంగా తినగలిగే పోషకఫలం... శుభకార్యాల్లోనూ పూజల్లోనూ నైవేద్యంగా ప్రసాదంగా పంచే పవిత్ర ఫలం... అరటిపండు. ఇందులోని పోషకాలు ఆరోగ్యానికి బలేగా సహాయపడతాయి. అయితే మీకు తెలుసా.. రాత్రిళ్లు అరటి పండ్లు తింటే హాయిగా నిద్రపడుతుందట. అరటిపండ్లు తినడం వల్ల బాగా నిద్రపడుతుందని చాలా మంది భావిస్తారు. ఈ పద్ధతి నిజమని భావించి దీనిని అనుసరించే వారు కూడా చాలా మందే ఏన్నారు. ఈ పండులో పొటాషియం , మెగ్నీషియం, ట్రిప్టోఫాన్ వంటి పోషకాలు ఉన్నందున ఇది మంచి నిద్రను కలిగించడానికి సహాయపడుతుందని నమ్ముతారు. ఎందుకంటే ఈ పోషకాలు శరీరానికి విశ్రాంతినిచ్చి నిద్ర స్థాయిలను పెంచుతాయి. కానీ ఇది నిజమేనా? అరటిపండ్లు తినడం వల్ల నిజంగా బాగా నిద్రపడుతుందా? అనే సందేహం మాత్రం చాలా మందికి ఉంది. దీనిపై నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ నిర్వహించిన అధ్యయనంలో కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. ఈ పండులో ఉండే ట్రిప్టోఫాన్ శరీరంలో సెరోటోనిన్‌ను మెలటోనిన్‌గా మార్చి, మంచి నిద్రను పొందడంలో సహాయపడుతుందని.. అలాగే, పొటాషియం, మెగ్నీషియం కండరాలను సడలించి ఒత్తిడిని తగ్గిస్తాయని పలువురి నమ్మకం. ఈ కారణాల వల్ల రాత్రిపూట అరటిపండ్లు తినడం వల్ల నిజంగానే బాగా నిద్ర వస్తుందని నిపుణులు అంటున్నారు. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, అరటిపండ్లు తినడం వల్ల బాగా నిద్ర పట్టవచ్చు. కానీ ఇది అందరికీ వర్తించదు. అందరికీ ఒకే విధంగా ఇది పనిచేయదు. వారి ఆహారం, నిద్ర వాతావరణం, వ్యక్తిగత జీవనశైలి వారి నిద్ర నాణ్యతను బాగా ప్రభావితం చేస్తాయి. కొంతమందికి అరటిపండ్లను తక్కువ మొత్తంలో తినడం వల్ల కొంత ప్రయోజనం లభిస్తుంది. నిద్ర మాత్రలు వేసుకునే వారికి కూడా ఇది మంచిది. ప్రతిరోజూ మాత్రలు వేసుకుని నిద్రపోవడం మంచిది కాదు. కాబట్టి ఈ విధంగా అరటిపండ్లు తినడం వల్ల నిద్ర సహజంగా వస్తుందని పేర్కొంది. అరటిపండ్లు ఆరోగ్యకరమైన ఆహారం అనడంలో ఎటువంటి సందేహం లేదు. రాత్రిపూట తినడం వల్ల ఎటువంటి హాని జరగదు. కానీ నిద్ర సమస్యలకు పరిష్కారంగా దాన్ని పూర్తిగా నమ్మకూడదు. అంతేకాకుండా ఇది అందరికీ అనుకూలంగా ఉండదు. సమతుల్య ఆహారం, క్రమమైన షెడ్యూల్, ఒత్తిడి లేని మనస్సు అన్నీ మంచి రాత్రి నిద్రకు చాలా ముఖ్యమైనవి. మీరు దీనిని ప్రయత్నించే ముందు వైద్యుడిని సంప్రదించడం మర్చిపోకూడదు.

## పుష్టిగా అన్నమే తింటున్నారా..?



కానీ, ఇది సరైన అలవాటు కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అన్నం ఎక్కువగా తినడం వల్ల అనేక సమస్యలొస్తాయని చెబుతున్నారు. అన్నంలో కార్బోహైడ్రేట్లు అధిక పరిమాణంలో లభిస్తాయి.. కాబట్టి రోజు అతిగా తినడం చాల డేంజర్ అంటున్నారు నిపుణులు. అన్నం అతిగా తినడం వల్ల అనేక రకాల దుష్ప్రభావాలు కలుగుతాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుండి మన తెలుగు రాష్ట్రాల్లో రైతులు ఎక్కువగా ధాన్యాన్ని పండిస్తారు. అలాగే, మనం ఎక్కువగా అన్నం తినడానికి ప్రాధాన్యత చూపిస్తాము. కానీ, ఇది సరైన అలవాటు కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అన్నం ఎక్కువగా తినడం వల్ల అనేక సమస్యలొస్తాయని చెబుతున్నారు. అన్నంలో కార్బోహైడ్రేట్లు అధిక పరిమాణంలో లభిస్తాయి.. కాబట్టి రోజు అతిగా తినడం చాల డేంజర్ అంటున్నారు నిపుణులు. అన్నం అతిగా తినడం వల్ల అనేక రకాల దుష్ప్రభావాలు కలుగుతాయి. చాలా మందిలో అన్నం అతిగా తినడం వల్ల శరీరక సమస్యలు వచ్చే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. అన్నం ఎక్కువగా తింటే జీర్ణ సమస్యలు కూడా వస్తాయి. దీని కారణంగా కడుపు నొప్పి వంటి సమస్యలు కూడా వస్తాయి. అన్నం తింటే శరీర బరువు పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అన్నంలో కొవ్వు పరిమాణాలు తక్కువ మోతాదులో లభిస్తాయి. ఇది గుండె సంబంధిత సమస్యలకు దారి తీస్తాయని నిపుణులు అంటున్నారు. అన్నం ఎక్కువగా తినటం వల్ల చిన్న చిన్న పనులకే తరచుగా అలసిపోతుంటాం.రైస్‌లో నియాసిన్, థయామిన్, ఐరన్‌తో పాటు మెగ్నీషియం కూడా అధికంగా లభిస్తాయి. వీటి వల్ల కూడా కొందరిలో అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. రైస్‌లో ఎక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాలను పెంచుతుంది. అన్నంలోని కార్బోహైడ్రేట్లు మెదడుపై ప్రభావం చూపి.. అనేక రకాల అనారోగ్య సమస్యకు దారి తీస్తుందని చెబుతున్నారు. అలాగే, అన్నంలో చక్కెర పరిమాణాలు కూడా అధికంగా ఉంటాయి. ఇది దీర్ఘకాలిక వ్యాధులకు దారి తీస్తుంది.



## ఓట్స్ ఇలా తింటే బోలెడు పోషకాలు...!

ఈ రెండింటితో తయారు చేసిన ఈ హెల్తీ ఫుడ్ మీ శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఓట్స్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పండ్లలోని ఫైబర్ కూడా మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఈ ఆహారంలో తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగి ఉంటాయి, ఇది బరువు నిర్వహణకు సహాయపడుతుంది. ఓట్స్ ఫ్రూట్ సలాడ్ అనేది ఒక ఆరోగ్యకరమైన ఆహారం. దీనిని తయారు చేయడం చాలా సులభం. కావలసిన పదార్థాలు ఓట్స్: 1 కప్పు, పెరుగు: 2 కప్పులు తీసుకోవాలి. మీరు కావాలంటే రుచికి తగినంత చక్కెర లేదంటే తేనెను కూడా కలుపుకోవచ్చు. పండ్లు: 1–2 కప్పులు తీసుకోవాలి. ఇందులోకి కావాల్సినన్ని డ్రై ఫ్రూట్స్ కూడా వేసుకోవచ్చు. ఇందులోనే చిటికెడు యాలకుల పొడిని యాడ్ చేసుకోవాలి. ఇక తయారీ విధానంలోకి వెళితే.. ఓట్స్‌ను ఒక గిన్నెలో వేసి, పాలు లేదా పెరుగు పోయాలి. తేనె లేదా చక్కెర, యాలకుల పొడిని కలపాలి. బాగా కలిపి, 10–15 నిమిషాలు నానబెట్టాలి. పండ్లను చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. నానబెట్టిన ఓట్స్‌లో కట్ చేసిన పండ్లు, డ్రై ఫ్రూట్స్ వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఈ బౌల్‌ని చల్లగా లేదా గది ఉష్ణోగ్రత వద్ద సర్వ్ చేసుకుని ఆరంగించేస్తే సరి.. ఓట్స్‌లో ఫైబర్, ప్రోటీన్ అనేక ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా నిండి ఉంటాయి. ఈ రెండింటితో తయారు చేసిన ఈ హెల్తీ ఫుడ్ మీ శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఓట్స్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పండ్లలోని ఫైబర్ కూడా మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఈ ఆహారంలో తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగి ఉంటాయి, ఇది బరువు నిర్వహణకు సహాయపడుతుంది. పండ్లలోని విటమిన్ సి ఇతర యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఓట్స్‌లో బీటా–గ్లూకాన్ అనే ఫైబర్ ఉంటుంది, ఇది రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఓట్స్, పండ్లు రెండూ సహజ శక్తిని అందిస్తాయి, ఇది రోజంతా మిమ్మల్ని శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. పండ్లలోని విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

## వైట్ చాక్లెట్ నిజమైన చాక్లెట్టా?



సాధారణంగా ఏ చాక్లెట్ అయినా గోధుమ రంగులో లేదంటే ముదురు కాఫీ రంగులో ఉంటుంది. కానీ కొన్ని చాక్లెట్లు తెల్లగా పాల మాదిరి ఉంటాయి. అయితే అయితే ఇది నిజమైన చాక్లెటా? కాదా? అనే అనుమానం చాలా మందికి వస్తుంది. పైగా వైట్ చాక్లెట్ అంత రుచికరంగా కూడా ఉండదు. చాక్లెట్లు.. సహజంగా గోధుమ రంగులో ఉంటుంది. కానీ కొన్ని చాక్లెట్లు తెల్లగా కూడా ఉంటాయి. అయితే చాలా మందికి ఇది నిజమైన చాక్లెటా? కాదా? అనే అనుమానం రావడం సహజం. వైట్ చాక్లెట్ అంత రుచికరంగా ఉండదు. వైట్ చాక్లెట్ క్రీమీగా, నోటిలో కరిగిపోయేలా ఉంటుంది. కోకో వాసన, రుచితో ఉంటుంది. ఇది మృదువైన ఆకృతి, తేలికపాటి రుచితో తింటుంటే అద్భుతంగా ఉంటుంది. కానీ తెల్ల చాక్లెట్ నిజమైన చాక్లెట్ అవునా కాదా అనే ప్రశ్నకు నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం. తెల్ల చాక్లెట్‌లో కోకో ఎక్కడ ఉంటుంది? అనే సందేహం రావచ్చు. ఇది డార్క్ చాక్లెట్ కంటే భిన్నంగా ఉంటుంది. డార్క్ చాక్లెట్ లాగా కాకుండా, వైట్ చాక్లెట్‌లో దాని రంగు, రుచిని ఇచ్చే కోకో ఘనపదార్థాలు ఇందులో ఉండవు. బదులుగా ఇది కోకో వెన్న నుంచి తయారవుతుంది. అంతేకాకుండా కోకో గింజల నుంచి సేకరించిన కొవ్వుతో నిండి ఉంటుంది. అందుకే ఇది విలక్షణమైన చాక్లెట్ రుచిని కలిగి ఉంటుంది. వైట్ చాక్లెట్ విలాసవంతమైన క్రీమీ ఆకృతికి కూడా ఇదే కారణం. వైట్ చాక్లెట్ నిస్సందేహంగా నిజమైన చాక్లెట్ గానే పరిగణింపబడుతుంది. 2004లో US FDA (ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) వైట్ చాక్లెట్‌ను నిజమైన చాక్లెట్‌గా ప్రకటించింది. ఇందులో కనీసం 20% కోకో వెన్న ఉంటుంది. కనీసం 14% పాల ఘనపదార్థాలను కలిగి ఉంటుంది. ఇందులో 3.5% పాల కొవ్వు ఉంటుంది. 55% కంటే ఎక్కువ పోషక కార్బోహైడ్రేట్ స్వీటెనర్లు ఇందులో ఉండకూడదు. పామాయిల్ లేదా కొబ్బరి నూనె వంటి కూరగాయల కొవ్వులు కూడా ఇందులో ఉండవు. నిజానికి వైట్ చాక్లెట్‌లలో రకరకాలు ఉన్నాయి.

## బాదంపప్పు మోతాదు మించితే...

బాదం వంటి డ్రైఫ్రూట్స్ తినడం ఆరోగ్యానికి ఎంతో మంచిది. అయితే వీటిని అతిగా తీసుకుంటేనే అసలు సమస్య. ముఖ్యంగా పిల్లలకు దీని మోత్షాదు ఎంతివ్వాలో పేరెంట్స్ కు తెలిసుండాలని నిపుణులు చెప్తున్నారు. లేదంటే మనకు తెలియకుండానే పిల్లలు అనారోగ్యం పాలవడానికి మనమే కారణమవుతుంటామని అంటున్నారు. బాదంపప్పు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పోషకాలతో నిండిన ఆహారం. ఇవి ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలకు మంచి సోర్స్. రోజూ బాదంపప్పు తినడం ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడుతుంది, చాలా మంది రాత్రంతా నీటిలో నానబెట్టిన బాదంపప్పును ఉదయం తినడం ఆరోగ్యమని నమ్ముతారు. అయితే, బాదంపప్పు ఆరోగ్యకరమైనవి అయినప్పటికీ, వాటిని అతిగా తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. బాదంపప్పు అతిగా తినడం వల్ల కలిగే 8 దుష్ప్రభావాలను గురించి తెలుసుకోండి. 1. బరువు పెరగడం: బాదంపప్పు కేలరీలు ఆరోగ్యకరమైన కొవ్వులలో అధికంగా ఉంటాయి. ఒక ఔన్సు (సుమారు 23 బాదంపప్పు)లో 163 కేలరీలు మరియు 14 గ్రాముల కొవ్వు ఉంటాయి. రోజూ అధిక మొత్తంలో బాదంపప్పు తినడం, ముఖ్యంగా వ్యాయామం చేయని వారిలో, బరువు పెరగడానికి దారితీస్తుంది. పిల్లల విషయంలో, అతిగా కేలరీలు తీసుకోవడం ఊబకాయం లేదా ఇతర ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. తల్లిదండ్రులు పిల్లల ఆహారంలో బాదంపప్పు మొత్తాన్ని నియంత్రించడం ముఖ్యం. 2. జీర్ణ సమస్యలు: బాదంపప్పులో అధిక ఫైబర్ ఉంటుంది, ఇది సాధారణంగా జీర్ణక్రియకు మంచిది. అయితే, అతిగా తినడం వల్ల మలబద్ధకం, కడుపు ఉబ్బరం, గ్యాస్, లేదా విరేచనాలు వంటి సమస్యలు తలెత్తవచ్చు. పిల్లల జీర్ణ వ్యవస్థ సున్నితంగా ఉంటుంది, కాబట్టి అధిక ఫైబర్ వారికి అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఈ సమస్యలను నివారించడానికి తగినంత నీరు తాగడం బాదంపప్పు మొత్తాన్ని పరిమితం చేయడం అవసరం. 3. విటమిన్ ఇ అతిమోతాదు: బాదంపప్పు విటమిన్ ఇ కి అద్భుతమైన మూలం, ఒక ఔన్సులో 7.4 మి.గ్రా. విటమిన్ ఇ ఉంటుంది, ఇది రోజువారీ అవసరంలో సగం. అయితే, అతిగా తినడం, ముఖ్యంగా విటమిన్ ఇ సప్లిమెంట్లు తీసుకునే వారిలో, విటమిన్ ఇ అతిమోతాదుకు దారితీస్తుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని అడ్డుకోవచ్చు, రక్తస్రావం (హెమరేజ్) ప్రమాదాన్ని పెంచుతుంది. పిల్లలకు ఈ ప్రమాదం తక్కువ అయినప్పటికీ, ఇతర విటమిన్ ఇ సమృద్ధ ఆహారాలతో (గుడ్లు, ధాన్యాలు, ఆకుకూరలు) కలిపి అతిగా తినడం నివారించాలి. 4. మాంగనీస్ అతిమోతాదు: 100 గ్రాముల బాదంపప్పులో 2.3 మి.గ్రా. మాంగనీస్ ఉంటుంది, ఇది రోజువారీ అవసరం (1.3–2.3 మి.గ్రా.) గరిష్ఠ పరిమితి. అతిగా తినడం, ముఖ్యంగా మాంగనీస్ సమృద్ధ ఆహారాలు (ధాన్యాలు, ఆకుకూరలు, టీ) తీసుకునే వారిలో, మందులతో సంకర్షణకు దారితీస్తుంది. ఇది యాంటీసైకోటిక్ డ్రగ్స్, యాంటాసిడ్స్, రక్తపోటు మందులు, లేదా యాంటీబయాటిక్స్‌తో సమస్యలను కలిగిస్తుంది. పిల్లలకు ఈ సమస్య అరుదైనప్పటికీ, తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి. 5. కిడ్నీ స్టోన్స్ ప్రమాదం: బాదంపప్పులో ఆక్సలేట్స్ అధికంగా ఉంటాయి, ఇవి కిడ్నీలలో కాల్షియంతో కలిసి కిడ్నీ స్టోన్స్ ఏర్పడటానికి దారితీస్తాయి. 100 గ్రాముల బాదంపప్పులో 470 మి.గ్రా. ఆక్సలేట్స్ ఉంటాయి, ఇవి శరీరంలో సులభంగా శోషించబడతాయి. కిడ్నీ స్టోన్స్ చరిత్ర ఉన్న పిల్లలు లేదా ఇతర ఆక్సలేట్ సమృద్ధ ఆహారాలు తీసుకునే వారు బాదంపప్పు తీసుకోవడంలో జాగ్రత్త వహించాలి. 6. అలెర్జీలు: కొంతమంది పిల్లలకు బాదంపప్పు లేదా ఇతర గింజలకు అలెర్జీ ఉండవచ్చు. అతిగా తినడం వల్ల నోటి చుట్టూ దురద, గొంతు గరగర, నాలుక లేదా పెదవుల వాపు, లేదా తీవ్రమైన సందర్భాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది (అనాఫిలాక్సిస్) వంటి అలెర్జీ లక్షణాలు కనిపించవచ్చు. తల్లిదండ్రులు పిల్లలకు బాదంపప్పు కొత్తగా ఇస్తున్నప్పుడు చిన్న మొత్తంతో ప్రారంభించి, ఏవైనా అలెర్జీ లక్షణాలను గమనించాలి. 7. ఫైటిక్ యాసిడ్ వల్ల పోషకాల శోషణ తగ్గడం: బాదంపప్పులో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది, ఇది కాల్షియం, ఐరన్, మరియు జింక్ వంటి ఖనిజాల శోషణను అడ్డుకుంటుంది. అతిగా తినడం వల్ల ఈ పోషకాల లోపం ఏర్పడవచ్చు, ఇది పిల్లల పెరుగుదల మరియు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. రాత్రంతా బాదంపప్పును నానబెట్టడం ఫైటిక్ యాసిడ్ స్థాయిలను తగ్గిస్తుంది, కాబట్టి ఈ పద్ధతిని అనుసరించడం మంచిది. 8. సైడ్ ఎఫెక్ట్స్: బిట్టర్ బాదంపప్పు లో అమిగ్డాలిన్ అనే విషపూరిత రసాయనం ఉంటుంది, ఇది శరీరంలో హైడ్రోసియానిక్ యాసిడ్ గా మారి తీవ్రమైన శ్వాస సమస్యలు లేదా మరణానికి కూడా దారితీస్తుంది. సాధారణంగా తినే స్వీట్ బాదంపప్పు సురక్షితమైనవి, కానీ తల్లిదండ్రులు పిల్లలకు బాదంపప్పు ఇచ్చేటప్పుడు వాటి రకాన్ని జాగ్రత్తగా తనిఖీ చేయాలి.


# సినిమా



## స్విమ్మింగ్ పూల్‌లో చిల్ అవుతూ అందాలతో కిర్రెక్కిస్తున్న సుప్రీతా నాయుడు

## అల్లు అర్జున్- అట్లీ మూవీలో హీరోయిన్ ఫిక్స్.. భలే ఛాన్స్ కొట్టేసిందిగా..!

అల్లు అర్జున్ సినిమాలంటే జనాలలో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బన్నీ నటించిన పుష్ప2 చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ హిట్ కొట్టింది. ఈ చిత్రం ఏకంగా రూ.1800కోట్లు వసూలు చేసింది. దాదాపు -బాహుబలి 2- రికార్డులను బ్రేక్ చేసింది. క్రియేటివ్ జీనియస్ సుకుమార్‌తో కలిసి సంచలనాలకి తెర లేపిన బన్నీ ఇప్పుడు మరో భారీ సినిమాతో రాబోతున్నారు. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సైన్స్ ఫిక్షన్‌గా, ఇండియాలో ఇప్పటి వరకు రాని జోనర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. మూవీకి సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇటీవల ముంబై బాంద్రాలోని మోహబూబా స్టూడియోస్ లో అల్లు అర్జున్ లుక్ టెస్ట్, కాన్సెప్ట్ ఫొటో షూట్ జరిగినట్లు సమాచారం. బన్నీ పాత్ర కోసం డైరెక్టర్ అట్లీ డిఫరెంట్ లుక్స్ ట్రై చేస్తున్నట్టు తెలుస్తుంది. రగ్గడ్ నుంచి స్టైలిష్ వరకు ఇలా చాలా ట్రై చేసిన అట్లీ చిత్రంలో అల్లు అర్జున్ ని ఓ భిన్నమైన ఇమేజ్ తో పరిచయం చేయాలని అనుకుంటున్నారట అట్లీ. అంతా అనుకున్నట్లు జరిగితే జూన్ చివరి వరకు చిత్రీకరణ ప్రారంభం కానుందని తెలుస్తుంది. సినిమా తారాగణానికి సంబంధించిన విషయాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్ తో ఈ మూవీని నిర్మిస్తోంది. ఇందులో కథానాయికగా మృణాల్ ఠాకూర్‌ని పరిశీలిస్తున్నట్టు తెలుస్తుంది. ఇటీవల కథని మృణాల్‌కి చెప్పగా, ఆమె ఓకే చెప్పినట్టు సమాచారం. మృణాల్ బన్నీ పక్కన బాగుంటుందని, వారి జోడి చూడముచ్చటగా ఉంటుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ చిత్రంలో మృణాల్‌తో పాటు దీపికా పదుకొణే, జాన్వీ కపూర్ కూడా నటించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. వీటిపై అయితే క్లారిటీ రావలసి ఉంది. టైమ్ ట్రావెల్, సూపర్ హీరోలను తలపించేలా ఈ మూవీ ఉంటుందని తెలుస్తుంది. ఏది ఏమైన ఈ సినిమాతో బన్నీ హాలీవుడ్ రేంజ్‌కి కూడా చేరుకుంటాడని సమాచారం.



## నాని కోసం పాడిన అనిరుధ్.. ఫ్రీగానే!

నాని హీరోగా చేసిన లేటెస్ట్ మూవీ హిట్ 3 మే 1న పాన్ ఇండియా వైడ్ థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ముంబయి, కేరళ అంటూ నాని తెగ తిరిగేస్తున్నాడు. మరోవైపు ఇన్వెస్టిగేషన్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీసిన ఈ సినిమా నుంచి ఇప్పుడో పాట రిలీజ్ చేశారు. దీన్ని అనిరుధ్ పాడటం విశేషం. హిట్ 3 మూవీ నుంచి ఇదివరకే ప్రేమ వెల్లువ, అభీ బార్ అర్జున్ సర్కార్ అనే పాటలు రిలీజయ్యాయి. ఇప్పుడు 'తను..' అంటే సాగే గీతాన్ని రిలీజ్ చేశారు. ఇందులో పోలీస్ స్టేషన్ లో ఉన్న నాని.. హీరోయిన్ కోసం పాడే సాంగ్ ఇదని అనిపిస్తుంది. దీన్ని మిక్కీ జే మేయర్ కంపోజ్ చేయగా.. ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ పాడాడు. స్వతహాగా సినిమాలకు కంపోజ్ చేసే అనిరుధ్.. కోట్లకు కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటాడు. కానీ పాడటానికి మాత్రం రూపాయి కూడా తీసుకోడు. గతంలో అతడే ఈ విషయం చెప్పాడు. ఇప్పుడు కూడా నాని కోసమే అనిరుధ్ ఈ పాట పాడినట్లు అనిపిస్తుంది. గతంలో నాని 'జెర్సీ', 'గ్యాంగ్ లీడర్' చిత్రాలకు అనిరుధ్ మ్యూజిక్ డైరెక్టర్ గా పనిచేశాడు. నెక్స్ట్ రాబోయే 'ప్యారడైజ్' కూడా ఇతడే సంగీతమందించబోతున్నాడు. అలా వీళ్లిద్దరి మధ్య ఉన్న బాండింగ్ దృష్ట్యా హిట్ 3లో అనిరుధ్ పాట పాడినట్లున్నాడు.



# యుద్ధం వస్తే.. ఎవరి బలం ఎంత.. సైన్యం ఎంత

న్యూఢిల్లీ : భారత్ పాక్ మధ్య ఇప్పుడు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొనగా.. తాజాగా పహల్గామ్ ఉగ్రదాడతో అవి తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే పాకిస్తాన్‌పై అనేక ఆంక్షలు విధించిన భారత్.. కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశమై 5 కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో సింధూ జలాల పంపిణీ ఆపడం, పాక్ వాసులకు వీసాల రద్దు, అట్టారీ సరిహద్దు మూసివేత, భారత్‌లోని పాక్ అధికారుల తొలగింపు, ఇస్లామాబాద్‌లోని భారత అధికారులను వెనక్కి రప్పించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలకు ప్రతీకారంగా భారత్‌పై పాక్ కూడా అలాంటి నిర్ణయాలే తీసుకుంది. సిమ్లా ఒప్పందం రద్దు, భారత్‌తో వాణిజ్య సంబంధాలు తెంచుకోవడం, పాక్ ఎయిర్‌స్పేస్‌ను భారత్ ఉపయోగించుకోకుండా అడ్డుకోవడం, భారతీయులకు సార్క్ వీసాలు రద్దు, ఇస్లామాబాద్‌లోని భారత దౌత్య అధికారుల తగ్గింపు సహా పలు నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలోనే రెండు దేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొంది. భారత్‌తో పోల్చుకుంటే పాకిస్తాన్ జనాభా పరంగా, సైనిక పరంగా, ఆయుధాల పరంగా, ఆర్థిక పరంగా, రాజకీయ పరంగా, అంతర్జాతీయ సహకారం పరంగా అన్ని రంగాల్లో వెనకబడే ఉంది. ఇప్పటికే అడుక్కుతినే స్థాయిలో ఉన్న పాకిస్తాన్.. భారత్‌తో యుద్ధం వస్తే ఇంకా పాతాళానికి పడిపోతుందనే విషయం తెలిసినా.. ఆ దేశం కవ్వింపు చర్యలకు దిగుతూనే ఉంది. విదేశీ మారక నిల్వలు పూర్తిగా అడుగంటిపోయి.. రోజు గడవాలంటే విదేశాలు, విదేశీ సంస్థలు, అంతర్జాతీయ సంస్థల వద్ద చేతులు చాచి అడుక్కుంటోంది. పాక్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర పతనావస్థలో ఉంది. మరోవైపు.. అంతర్గతంగా పాక్‌లో అనేక రాజకీయ, వేర్పాటువాద సవాళ్లు ఉన్నాయి. ప్రభుత్వం, సైన్యం మధ్య కూడా సఖ్యత లేదు. ఒకవైపు ప్రత్యేక దేశం కోసం ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్న బలూచిస్తాన్.. ఇటీవలి కాలంలో పాక్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ఇలాంటి సమయంలో భారత్‌తో యుద్ధం అంటే పాకిస్తాన్ ఇంకా నష్టపోవాల్సిన పరిస్థితే ఉంటుంది. మరోవైపు.. సైనిక పరంగా,




ఆయుధాల పరంగా, రక్షణ శాఖ బడ్జెట్ పరంగా చూస్తే.. భారత్‌తో అసలు పాకిస్తాన్ పోటీపడే స్థితిలో కూడా లేదు. భారత్ వద్ద 14 లక్షల మంది సైనికులు ఉండగా.. పాకిస్తాన్ వద్ద కేవలం 6.5 లక్షల మంది సైన్యం మాత్రమే ఉంది. ఇక రిజర్వ్ ఫోర్స్‌లు భారత్ వద్ద 11 లక్షలు ఉండగా.. పాకిస్తాన్‌కు కేవలం 5 లక్షలు మాత్రమే ఉంది. 2024లో భారత రక్షణ బడ్జెట్ 81 బిలియన్ డాలర్లు కాగా.. పాకిస్తాన్ రక్షణ బడ్జెట్ 11 బిలియన్ డాలర్లు మాత్రమే కేటాయించారు. ఫైటర్ జెట్‌లు (సుఖోయ్-30 ఎంకేఐ, రఫేల్) భారత్ వద్ద 600 కంటే ఎక్కువ ఉండగా.. పాకిస్తాన్ వద్ద 350 (జేఎఫ్-17, ఎఫ్-16, మిరాజ్) ఉన్నాయి. యుద్ధ ట్యాంకులు భారత్ వద్ద 4,500కు పైగా ఉండగా.. పాక్ వద్ద కేవలం 2,400 మాత్రమే ఉన్నాయి. నౌకా శక్తిలో భారత్ వద్ద 1 ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్, డిస్ట్రాయర్స్, సబ్‌మెరైన్లు ఉన్నాయి. కానీ పాకిస్తాన్ వద్ద నౌకా శక్తి పరిమిత సంఖ్యలోనే ఉంది. ఇక న్యూక్లియర్ ఆయుధాలు భారత్ వద్ద 160 నుంచి 170 ఉన్నట్లు అంచనా ఉండగా.. అదే పాకిస్తాన్ వద్ద 160 నుంచి 165 అణ్వాయుధాలు ఉన్నట్లు అంచనా ఉంది. ఈ ఒక్క అణ్వాయుధాల విషయంలో మాత్రం భారత్‌ను ఢీకొట్టే సత్తా పాకిస్తాన్‌కు కనిపిస్తోంది. మిస్సైల్ శక్తిలో భారత్ వద్ద అగ్ని, బ్రహ్మోస్ వంటి అగ్రశ్రేణి బాలిస్టిక్ క్షిపణులు, క్రూయిజ్ మిస్సైళ్లు ఉన్నాయి. అదే పాక్ వద్ద షాహీన్, గౌరీ, బాబుర్ మిస్సైళ్లు ఉన్నాయి. పహల్గామ్ ఉగ్రదాడిని భారత్ చాలా తీవ్రంగా పరిగణిస్తోంది. అంతేకాకుండా ఈ దాడి చేసిన ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తీసుకువచ్చి మట్టిలో కలిపేస్తామని.. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర హెచ్చరికలు చేశారు. కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇలాగే తీవ్రంగా స్పందించారు. నేరుగా యుద్ధమార్గాన్నే ఎంచుకోకుండా భారత్ పలు దౌత్య, ఆర్థిక పరంగా చర్యలు తీసుకుంటోంది. యుద్ధం విషయంలో భారత్ పెట్టుకున్న రూల్ మాత్రం ఎన్నటికీ మారదు. మొదట ప్రత్యర్థి దాడి చేస్తేనే.. దానికి ప్రతిస్పందించడం తప్ప.. భారత్ ఎన్నడూ మొదట యుద్ధానికి కాలు దువ్వదు. ప్రస్తుతం ఇరు దేశాల సరిహద్దుల వద్ద పర్యవేక్షణ పెరిగినా, సైన్యం, ఆయుధాలను మోహరించినా.. యుద్ధం జరగడం అనేది చివరి పరిష్కారంగా మాత్రమే రెండు దేశాలు భావిస్తున్నాయి. ఎందుకంటే ఒకసారి యుద్ధం గనక ప్రారంభమైతే.. రెండు దేశాలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. సైనిక పరంగా పాక్ కంటే అత్యంత బలంగా ఉన్న భారత్.. పాక్ కవ్విస్తే తప్ప యుద్ధభూమిలో అడుగుపెట్టదు. అయితే పాక్ వద్ద అణ్వాయుధాలు భారీగా ఉండటం.. తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకసారి అణ్వాయుధాలు ప్రయోగిస్తే.. దాని వల్ల కలిగే నష్టం ఊహించడం కూడా చాలా కష్టంగా ఉంటుంది.

# తాష్కెంట్ ఒప్పందానికీ చెల్లుచీటీ!

## వైదొలిగే యోచనలో పాక్.

## అంతర్జాతీయంగా 'కశ్మీర్ రచ్చ' కోసమే.

భారత్, పాకిస్థాన్ మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. కశ్మీర్లోని పహల్గాంలో ఉగ్రవాదుల దుశ్చర్యను నిరసిస్తూ సింధు నదీ జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేయడం, అందుకు బదులుగా 1972 నాటి సిమ్లా అగ్రిమెంటు అమలును పాక్ సస్పెండ్ చేయడం తెలిసిందే. తాష్కెంట్ ఒప్పందం నుంచి కూడా వైదొలగాలని పాక్ తాజాగా యోచిస్తోంది. 1965లో ఇండియాతో తలెత్తిన యుద్ధానికి ముగింపు పలికేందుకు పాక్ 1966లో తాష్కెంట్ (ఉజ్బెకిస్థాన్) శాంతి ఒప్పందానికి తలూపింది. నాటి సోవియట్ యూనియన్ మధ్యవర్తిత్వంతో 1966 జనవరి 10న తాష్కెంట్ వేదికగా భారత్, పాక్ మధ్య ఈ చారిత్రక శాంతి ఒప్పందం కుదిరింది. నాటి భారత ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి, పాక్ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ ఖాన్ ఈ డిక్లరేషన్ మీద సంతకాలు చేశారు. నాటి సోవియట్ రాజకీయవేత్త అలెక్సీ కోసిజిన్ ఈ కార్యక్రమానికి సోవియట్ ప్రతినిధిగా హాజరయ్యారు. భారత్, పాక్ ఇరు దేశాలూ తమ సైనిక బలగాలను ఉపసంహరించుకుని వాటిని యుద్ధానికి ముందు నాటి స్థానాలకు మళ్లించడం, ఒక దేశ అంతర్గత వ్యవహారాల్లో రెండో దేశం జోక్యం చేసుకోకుండా నివారించడంతోపాటు దౌత్య, ఆర్థిక సంబంధాలను పునరుద్ధరించడం వంటివి ఈ డిక్లరేషన్ ప్రధానాంశాలు. అయితే కశ్మీర్ వివాద పరిష్కారంలో తాష్కెంట్ ఒప్పందం విఫలమైంది. 1971లో భారత్, పాక్ నడుమ మరో యుద్ధం సంభవించడం, బంగ్లాదేశ్ అవతరణ పరిణామాలతో



1972లో సిమ్లా ఒప్పందం కుదిరింది. అలా కశ్మీర్లో నియంత్రణ రేఖ ఏర్పాటైంది. అప్పట్నుంచి భారత్, పాక్ ద్వైపాక్షిక సంబంధాల్లో సిమ్లా అగ్రిమెంటుకు ప్రాధాన్యం పెరగడంతో తాష్కెంట్ ఒప్పందం కొన్ని దశాబ్దాలుగా మరుగునపడింది. సిమ్లా అగ్రిమెంటుకే విలువ ఇవ్వకుండా పక్కకు తప్పుకున్న పాక్ తాజాగా ఆరు దశాబ్దాల నాటి తాష్కెంట్ ఒప్పందం నుంచి వైదొలగాలని యోచించడం పెద్ద విశేషమేమీ కాదు. కాకపోతే పాక్ వైఖరిని గమనించడానికి ఇదొక ఉదాహరణ. చారిత్రకంగా ప్రాధాన్యమున్న శాంతిపరమైన బాధ్యతలను నెరవేర్చకుండా తప్పుకోవడం, కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయంగా రచ్చ చేయాలని చూడటం వంటివి పాక్ వ్యూహాలుగా కనిపిస్తున్నాయి. ఇకపై కశ్మీర్ వివాదం ద్వైపాక్షికం కాదని వాదిస్తూనే, ఆ సమస్య పరిష్కారం కోసం తృతీయ పక్షం లేదా అంతర్జాతీయ జోక్యానికి పిలుపు ఇవ్వాలని పాక్ భావిస్తోంది. ఇందులో భాగమే తాష్కెంట్ ఒప్పందానికి పాక్ చెల్లుచీటీ!

# కోడలికి రెండో పెళ్లి చేసి, కన్నీటితో సాగనంపిన 'మామగారు'

కన్నవారిని, ఉన్న ఊరిని వదిలి, కోటి ఆశలతో అత్తింటికి చేరే కోడళ్లను కన్న కూతురిలా చూసుకునే కుటుంబాలు చాలా ఉన్నాయి. కానీ కొడుకు మరణం తరువాత కోడల్ని అక్కున చేర్చుకుని ఆదరించడమే కాకుండా, ఆమెకు మరో జీవితాన్ని ప్రసాదించిన కుటుంబాలు చాలా అరుదుగా ఉంటాయి. అలాంటి ఒక హృద్యమైన కథనం నెట్టింట వైరల్‌గా మారింది. అనేక ప్రశంసలు దక్కించుకుంది. గుజరాత్‌లోని అంబాజీ నివాసి ప్రవీణ్ సింగ్ రాణా. ముదిమి వయసులో ఆదు కుంటాడనుకున్న పెద్ద కుమారుడు సిద్ధరాజ్ సింగ్ అర్ధాంతరంగా కన్నుమూశాడు. దీంతో తనతో పాటు కోడలు, నెలల వయస్సున్న చిన్న బిడ్డ అనాథలైపోయారు. కానీ ఇక్కడే ప్రవీణ్ సింగ్ తన పెద్దరికాన్ని చాటుకున్నాడు. కోడలికి తండ్రి స్థానంలో నిలబడ్డాడు. చక్కగా పెళ్లి చేసి అత్తారింటికి సాగనంపాడు. కోడలి, మనవరాల్ని కన్నీటితో సాగనంపడం విశేషంగా నిలిచింది.

### కొడుకు మరణం

2024లో దీపావళి పండుగ సందర్భంగా ఆకస్మిక గుండెపోటు రావడంతో కన్నుమూశాడు. ఈ సంఘటనతో సిద్ధరాజ్ భార్య కృష్ణ, చిన్నారి దీక్షితతో సహా కుటుంబం మొత్తం దిగ్భ్రాంతికి లోనైంది. ఇక జీవితాంతం భర్తలేకుండా గడపాల్సి ఉంటుందని, తండ్రి లేకుండా తన కుమార్తెను ఎలా పెంచాలంటూ కృష్ణ అంతులేని శోకంలో మునిగిపోయింది.



చుట్టుపక్కల సమాజం కూడా అలానే అనుకుంది. కానీ ప్రవీణ్ మనసు వేరేలా ఆలోచించింది. తన కుమార్తెలా చూసుకున్నాడు. సమాజం అభిప్రాయాలను, భయాలను పట్టించుకోకుండా, తన కొడుకు ప్రాణ స్నేహితుడు సంజయ్‌తో తన కోడలి కృష్ణకు వైభవంగా పెళ్లి జరిపించాడు. కోడలితో పాటు, మనవరాలు దీక్షిత తరలిపోతోంటే, తన తల్లితో వెళ్లిపోయినప్పుడు తాత భావోద్వేగంగా కన్నీళ్లు పెట్టుకున్నాడు. దీంతో నెటిజన్లు ప్రవీణ్, కుటుంబంపై ప్రశంసలు కురిపించారు. ఇలాంటి ప్రేమ, ఆప్యాయతలు కదా నేటి సమాజానికి కావాల్సింది అంటూ వ్యాఖ్యానించారు. కృష్ణను రెండో పెళ్లి చేసుకున్న సంజయ్ ప్రవీణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. సిద్ధరాజ్ తన చిన్ననాటి స్నేహితుడనీ, కృష్ణను కొంతకాలంగా తనకు తెలుసునని చెప్పారు. కృష్ణ, దీక్షితను కంటికి రెప్పలా చూసుకుంటానని సిద్ధరాజ్ కుటుంబానికి సంజయ్ హామీ ఇచ్చాడు. తన స్నేహితుడి కుమార్తె , కోడలికి కొత్త జీవితాన్ని ఇవ్వాలనుకున్నాను. దీని గురించి ప్రవీణ్ సింగ్‌తో మాట్లాడాను. ఆయన మా పెళ్లికి అంగీకరించారు అని చెప్పుకొచ్చాడు. అటు కృష్ణ కూడా అత్త మామలకు కన్నీటితో కృతజ్ఞతలు తెలిపింది.

## పాక్ పౌరులను తక్షణమే వెనక్కి పంపించండి



న్యూఢిల్లీ : పాకిస్థాన్ పౌరుల విషయంలో కేంద్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు శుక్రవారం ఫోన్ చేశారు. పాక్ పౌరుల్ని గుర్తించి తక్షణమే వెనక్కి పంపాలని ఆదేశించినట్లు సమాచారం. పహల్గం ఉగ్రదాడి తర్వాత పాకిస్థానీయుల వీసాలు కేంద్రం రద్దు చేసిన సంగతి తెలిసిందే. వారం లోపు దేశం విడిచిపోవాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా రాష్ట్రాలను కేంద్ర హోం శాఖ మరోమారు అప్రమత్తం చేసింది. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో ఉన్న పాకిస్థానీయులపై పోలీసులు నజర్ వేశారు. పాక్ పౌరులకు సంబంధించిన వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్‌లో 208 మంది పాకిస్తానీయులు నమోదు అయినట్లు తెలుస్తోంది. వీరిలో లాంగ్ టర్మ్ వీసా ఉన్నవాళ్లు 156 మంది.. షార్ట్ టర్మ్ వీసా కలిగిన వారు 13 మంది ఉన్నట్లు తేలింది. వీళ్లను రెండు రోజుల్లో వెళ్లిపోవాలని పోలీసులు సూచించినట్లు సమాచారం.

### నల్లరిబ్బన్‌లతో నమాజ్‌కు..

పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ.. మృతుల కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ మక్కా మసీదులో నల్ల రిబ్బన్లతో ముస్లింలు నమాజ్‌కు హాజరయ్యారు. మరోవైపు.. శాస్త్రిపురంలోని ఒక మసీదులో ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ నమాజ్ కోసం వచ్చిన వాళ్లకు నల్లటి రిబ్బన్ పంపిణీ చేశారు.

## కశ్మీర్ కొండల్లో ఉగ్రవాదులు

శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలోని బైసరన్ వ్యాలీలో జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది. లష్కర్?ఎ?తొయిబాతో సంబంధం ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) బాధ్యత వహించిన ఈ దాడిలో 26 మంది, అందులో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు మరణించారు. ఉగ్రవాదులు కార్బైన్‌లు, అఓ?47 రైఫిళ్లతో పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటన తర్వాత, కేంద్ర ప్రభుత్వం భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛను మంజూరు చేసింది, ఉగ్రవాదులను అంతమొందించేందుకు తీవ్ర శోధన కార్యకలాపాలను ప్రారంభించింది. పహల్గాం దాడి తర్వాత, భారత సైన్యం, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ సంయుక్తంగా పూంఛ్, బారాముల్లా, పహల్గాం అడవుల్లో ఉగ్రవాదుల కోసం భారీ శోధనను ప్రారంభించాయి. హెలికాప్టర్‌లు, డ్రోన్‌లతో ప్రతి అంగుళాన్ని జల్లెడ పడుతున్నాయి. ఈ ఆపరేషన్‌లో అత్యాధునిక సాంకేతికత ఉపయోగించబడుతోంది, ఇందులో డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన నేత్రా డ్రోన్‌లు 240 డిగ్రీల కవరేజ్‌తో రియల్?టైమ్ డేటాను అందిస్తాయి. ఇజ్రాయెల్ నుంచి దిగుమతి చేసుకున్న ఇఒ/చి?2090 రాడార్ సిస్టమ్స్ 450 కిలోమీటర్ల పరిధిలో లక్ష్యాలను గుర్తిస్తాయి. ఇస్రో ఉపగ్రహాల నుంచి పొందిన రియల్?టైమ్ ఇమేజరీ ఉగ్రవాదుల స్థానాలను ఖచ్చితంగా గుర్తించడంలో సహాయపడుతోంది.

## ఇరు దేశాలు సంయమనం పాటించాలి



పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ని భారత్ సహా యావత్ ప్రపంచం తీవ్రంగా ఖండిస్తోంది. ఐక్యరాజ్యసమితి కూడా ఈ దాడిని హేయమైనదిగా అభివర్ణించింది. జమ్ముకశ్మీర్‌లో ఆందోళనకర పరిస్థితిని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ నిశితంగా పరిశీలిస్తున్నారని ఐరాస అధికార ప్రతినిధి స్టీఫెన్ డుజారిక్ తెలిపారు. ఉగ్రదాడిని ఐరాస తీవ్రంగా ఖండిస్తోందన్న ఆయన ప్రస్తుతం ఇరుదేశాలు సంయమనం పాటించాలని సూచించారు. 'జమ్ముకశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఐరాస తీవ్రంగా ఖండిస్తోంది. పౌరులపై దాడి ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. గుటెర్రస్ ఈ ఆందోళనకర పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారు. భారత్-పాకిస్థాన్ దేశాలు సంయమనం పాటించాలని కోరుతున్నాం. ఇరుదేశాల మధ్య ఏదైనా సమస్య ఉంటే శాంతియుత చర్చలతో వాటిని పరిష్కరించుకుంటారని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. ఉగ్రదాడికి ప్రతిగా సింధూ నదీ జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేయడంపై మీడియా ప్రశ్నించగా.. ఈ ఉద్రిక్తతల వేళ ఇరుదేశాలు సంయమనం పాటించి, పరిస్థితులు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాయని ఆశిస్తున్నామని చెప్పారు. గత మంగళవారం మధ్యాహ్నం పహల్గాంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యాటకులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మరికొందరు ప్రాణాలతో తప్పించుకున్నారు.

## ఉగ్రదాడిపై ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైనా మద్దతిస్తాం : రాహుల్‌గాంధీ



భారతీయులంతా ఐక్యంగా ఉండటం చాలా అవసరమని, తద్వారా ఉగ్ర చర్యలను, వారి లక్ష్యాలను దీటుగా ఎదుర్కోవచ్చని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని, ఈ దాడికి ప్రతిగా ప్రభుత్వం ఏ చర్యలు తీసుకున్నా తాము మద్దతిస్తామని ఆయన స్పష్టంచేశారు. ఇవాళ శ్రీనగర్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ.. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌తో, సీఎంతో భేటీ అయ్యారు. అనంతరం ఉగ్రదాడి బాధితులను కలిసి మాట్లాడారు. సమాజాన్ని ముక్కలు చేయడం, సోదరుల మధ్య తగాదాలు సృష్టించడమే ఉగ్రవాదుల పని అని రాహుల్‌గాంధీ అన్నారు. భారతీయులంతా ఐక్యంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం ఎంతో ముఖ్యమని చెప్పారు. కశ్మీర్‌తోపాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారిపై కొందరు దాడులు చేయడం అత్యంత బాధాకరమని, మనందరం ఐక్యంగా ఉండి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. తాను లెఫ్టినెంట్ గవర్నర్‌తో, ముఖ్యమంత్రితో భేటీ అయ్యానని, దాడి గురించి వారు వివరించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారిద్దరికీ తాను హామీ ఇచ్చానని తెలిపారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.